ఇందులో:

* సోవియట్ యూనియన్ కు అనుకూలమా? ప్రతికూలమా?
* ఫ్రెంచి ప్రజా సాహిత్యం
* ప్రకృతి శక్తులపై సోవియట్ సాధించిన మహత్తర విజయం
* బ్రిటిష్ సోషలిజంలోని బండారం
* ప్రజాతంత్ర పోలండ్ పురోగమనం

జనత

నవంబరు విప్లవం

"...ప్రపంచచరిత్రలో మన నవంబరు విప్లవం ఒక నూతన శకాన్ని ప్రారంభించింది. సోవియట్ ప్రభుత్వాన్ని స్థాపించే మహా భాగ్యం ప్రథమంగా మనకు లభించినందుకు నిజంగా మనం గర్విస్తున్నాం. అలా గర్వించడానికి మనకు హక్కు ఉంది. సోవియట్ ప్రభుత్వ నిర్మాణంద్వారా ప్రపంచ చరిత్రలో ఒక నూతనశకాన్ని — ప్రతి పెట్టుబడిదారీ దేశంలోనూ అణచివేయబడుతోన్నవర్గం, నూతన జీవితాన్ని సృష్టించడానికీ, పెట్టుబడిదారీవర్గాన్ని ఓడించడానికీ, శ్రామికవర్గ నియంతృత్వాన్ని నెలకొల్పడానికీ, పెట్టుబడి నుంచీ, సామ్రాజ్యవాద యుద్ధాలనుంచీ మానవజాతిని విముక్తి చేయడానికీ సర్వత్ర పురోగమిస్తోన్నవర్గం, శ్రామికవర్గం యొక్క ప్రభుత్వశకం — ప్రారంభమయింది."

★ లెనిన్

ప్రపంచ సామ్రాజ్యవాదరంగంలో ఒక పెద్ద గండి కొట్టడంలోనూ, ప్రపంచ ప్రధానపెట్టుబడిదారీ దేశాల్లో ఒకటి అయిన రష్యాలో సామ్రాజ్యవాద పెట్టుబడిదారీవర్గాన్ని కూలద్రోసి సోషలిస్టు శ్రామికప్రభుత్వాన్ని నెలకొల్పడంలోనూ నవంబరు విప్లవం ప్రాముఖ్యత వహిస్తోంది.

"పీడించబడిన, అణచబడిన, దోపిడిచేయబడిన వర్గం — కూలివర్గం మానవజాతిచరిత్రలో ప్రప్రథమంగా పరిపాలకవర్గంయొక్క స్థానాన్ని ఆక్రమించుకుంది. వివిధదేశాల శ్రామికప్రజ లందరకూ అనుసరణీయమైన మార్గం చూపెట్టింది."

స్టాలిన్

జనత కార్యాలయం
గుంటూరు : : బ్రాంచి: విజయవాడ
ఎనిమిదణాలు

IPL-A134M107

జనత

మార్క్సిస్టు సిద్ధాంత పక్షపత్రిక

సంపుటి 1 * 15-1-1949 * సంచిక 7

సంపాదకీయం

నవయుగ నిర్మాత ★ లెనిన్ ★

యావత్ప్రపంచ కార్మికవర్గానికి మిత్రుడూ, మహోపాధ్యాయుడూ, మొదటి సోషలిస్టు ప్రభుత్వ సంస్థాపకుడూ అయిన లెనిన్ గతించి ఈనెల 21 వ తేదీకి సరిగా పాతిక సంవత్సరాలు పూర్తి అవుతాయి.



నిర్భయత్వం, దృఢత్వం, వజ్రసంకల్పం, విజయోత్సాహం, శత్రుద్వేషం, మహత్తర నిర్మాణశక్తి, ప్రజపై అచంచల విశ్వాసం, పర్వతాలను సైతం ఊపివేసే ప్లవోద్వేగం, ఆయనలో మూర్తీభవించాయి.

ప్రజలే తమ జీవితాన్ని దిద్దితీర్చుకోడానికి, తమ విష్యత్తును తామే నిర్ణయించుకోడానికి, నూతన సోషస్టు సమాజాన్ని నిర్మించుకోడానికి, ప్రజలనే అధికార

లుగా తయారు చేసేందుకు లెనిన్ తన యావజ్జీవితం ధారపోశాడు. అసంఖ్యాక ప్రజానీకంలో ఒక నూతన జాగృతిని-ఒక నూతన చైతన్యాన్ని-కలిగించాడు. ఆయన చేసిన ప్రయత్నం ఫలించింది. ఆరోవంతు భూభాగంలో సోషలిస్టు ప్రభుత్వం ఏర్పడింది. అనేక అగ్నిపరీక్షలకు తట్టుకొని సోషలిజా న్నుంచి నేడు కమ్యూనిజానికి పురోగమిస్తోంది. సమస్త పీడిత ప్రజానీకానికి ఆశాజ్యోతిగా వెలుగొందుతోంది. ప్రకృతి శక్తులపై సోవియట్ యూనియన్ ఎంతటి మహత్తర విజయాలు సాధిస్తూ ఉందో ఉదాహరణకు ఈ సంచికలోనే మరోచోట ప్రచురించిన "30 కోట్ల ఎకరాల ఎడారి, పంట భూమిగా మారుతోంది" అనే వ్యాసం చూస్తే స్పష్టంగా బోధపడుతుంది.

"వ్యక్తిగత జీవితంలోనూ, సాంఘిక జీవితంలోనూ నిజమైన సత్వర సర్వతోముఖాభివృద్ధి సోషలిస్టుదశలోనే ప్రారంభమవుతుంది. ఆదశలోనే మొదట ప్రజల్లో అధికభాగం - తర్వాత ప్రజలందరూ అలాంటి అభివృద్ధి కోసం పాటుపడతారు."

అని నవంబరు విప్లవానికి పూర్వం లెనిన్ చెప్పిన పరమసత్యం నేటి సోవియట్ యూనియన్‌లో ప్రత్యక్షంగా రుజువు అవుతోంది.

లెనినిస్టు సిద్ధాంతాల ననుసరించడంవల్లనే - అమలు పరచడం వల్లనే - పెట్టుబడిదారీ విధానాన్ని సమూలంగా తుడిచిపెట్టి సోవియట్ ప్రజలు దోపిడి, దారిద్ర్యం లేని సోషలిస్టు సమాజాన్ని - భూలోక స్వర్గాన్ని - నిర్మించుకోగలిగారు. ఆయన చూపిన బాటనే నడిచి పోలండు వంటి నూతన ప్రజాస్వామిక దేశాలు సోషలిజంవైపు పురోగమిస్తున్నాయి (ఈ సంచికలోనే ఉన్న పోలండుపై వ్యాసం చదవండి) ఆయన స్థాపించిన సోవియట్ యూనియన్ వివిధజాతుల సమానత్వానికీ, సర్వస్వాతంత్ర్యానికీ నేడొక పెట్టనికోటగా ఉంది.

ఇప్పటికి వందసంవత్సరాల పూర్వం మార్క్సు - ఎంగిల్సులు కలిసి రచించిన 'కమ్యూనిస్టు ప్రణాళిక' ఒక నూతన, మహోన్నత, శాస్త్రీయ సిద్ధాంతాన్ని - మార్క్సిజాన్ని - సృష్టించింది. మానవజాతి చరిత్రలో, సామాజికశాస్త్రంలో మార్క్సిజం ఒక నూతనశకాన్ని ప్రారంభించింది. ఒక నూతన దృష్టిని ప్రసాదించింది. పెట్టుబడిదారీ విధానం పతనం కాక

తప్పదనీ, పెట్టుబడిదారీ విధానానికి సమాధినిర్మాతగా శ్రామికవర్గం తన చారిత్రాత్మకపాత్రను నిర్వహించవలసి ఉంటుందనీ మార్క్సిజం శాస్త్రీయంగా రుజువు చేసింది.

మహాప్రతిభావంతుడైన లెనిన్ మార్క్సిజాన్ని ఇంకా ఉన్నత స్థాయికి కొనిపోయ్యాడు. నూతన విజ్ఞానంతో, నూతన అనుభవంతో మార్క్సిజాన్ని ఇంకా ఎక్కువ శక్తిసంపన్నం చేశాడు — బలపరిచాడు. కాబట్టే 'మార్క్సిజం' నేడు 'మార్క్సిజం — లెనినిజం' గా మారిపోయింది.

ఒక్కొక్క సంవత్సరం గడచినకొలదీ మార్క్సిస్టు — లెనినిస్టు సిద్ధాంతాల ననుసరించేవారి సంఖ్యకూడా విపరీతంగా పెరిగిపోతూఉంది. లెనిన్ దివ్యవాక్కులు నేడు కోటానుకోట్ల ప్రజల హృదయాల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. పెట్టుబడిదారీ విధానంక్రింద అణగిపోతూవున్న పీడిత ప్రజానీకానికి నూతన జీవం పోస్తున్నాయి. నూతనోత్తేజం కలిగిస్తున్నాయి. ఒకజాతిని మరో జాతీ, ఒక వ్యక్తిని మరో వ్యక్తీ దోపిడిచేయని నూతన సమాజవ్యవస్థను నిర్మించడానికి ప్రోత్సాహ మిస్తున్నాయి. వెలుగు చూపుతున్నాయి. లెనిన్ మహాపురుషుడు. నవయుగ నిర్మాత. కాబట్టే ఆయన గతించి ఇప్పటికి పాతికసంవత్సరా లయినా, ఒక్కొక సంవత్సరం గడచిన కొలదీ ఆయన వర్ధంతి ఇంకా ఎక్కువ బ్రహ్మాండంగా దేశదేశాల్లో, పల్లెపల్లెల్లో, వాడవాడల్లో జరుగుతోంది. ఆరోజున కోటానుకోట్ల ప్రజలు తమ మహానాయకుడూ, మార్గదర్శకుడూ అయిన లెనిన్‌పట్ల తమ కృతజ్ఞతను ప్రకటిస్తారు. ఆయన చూపిన బాటన నడవడానికి ప్రతిజ్ఞ చేస్తారు. ఆంధ్రప్రజల సర్వతోముఖాభ్యుదయానికి అత్యావసరమైన 'విశాలాంధ్రలో ప్రజారాజ్యాన్ని' నిర్మించడానికి జరిగే మహా పోరాటంలో లెనిన్ మహాశయుడు చూపెట్టిన ఏకైక దివ్యమార్గాన్నే అనుసరించి పురోగమిస్తామని వివిధ దేశాల సోదర ప్రజలతోపాటు ఆంధ్ర కార్మికులూ, కర్షకులూ, మధ్యతరగతి ప్రజలూ, అభ్యుదయ కాముకులైన మేధావంతులూ ఆరోజున ప్రతిజ్ఞ తీసుకుంటారు.

జదనోవ్ భాష్యాలు

మార్క్సిస్టు తత్వశాస్త్రం

శ్రామికవర్గంయొక్క శాస్త్రీయమైన ప్రపంచదృక్పథంగా మార్క్సిజం వచ్చాక, తత్వశాస్త్రచరిత్రలోని పూర్వయుగం– అంటే తత్వశాస్త్రం కొద్దిమంది వ్యక్తుల ప్రత్యేకవృత్తిగానూ, కొద్దిమంది వేదాంతులతోనూ వారి అనుయాయులతోనూ కూడిన తాత్విక కేంద్రాల సొత్తుగానూ, జీవితానికీ ప్రజలకూ సంబంధంలేకుండా, ప్రజానీకానికి విజాతీయమైందిగానూ ఉన్నయుగం– గతించింది.

మార్క్సిజం పూర్వపు తత్వశాస్త్రం లాంటిది కాదు. అంతేకాక, కొద్దిమంది విజ్ఞానవంతుల చేతుల్లో వుండే ఆ పురాతన తత్వశాస్త్రాన్ని అంతరింపజేసిందికూడా. పెట్టుబడిదారీవిధానంనుంచి విముక్తి చెందటానికి శ్రామికవర్గం చేతిలోని శాస్త్రీయమైన సాధనంగా మార్క్సిజం తత్వశాస్త్రచరిత్రలోనే పూర్తిగా నూతనయుగాన్ని ప్రారంభించింది.

వెనుకటి తత్వశాస్త్రాల్లాగా మార్క్సిస్టు తత్వశాస్త్రం తక్కిన అన్నిశాస్త్రాలనూ అణగద్రొక్కేది కాదు. పైగా శాస్త్రపరిశోధనకు మార్క్సిజం ఒక సాధనం; శాస్త్ర విజ్ఞానం పెంపొందినకొద్దీ, ఆ యా విజ్ఞాన విశేషాలతో అన్ని ప్రకృతి శాస్త్రాలనూ సాంఘిక శాస్త్రాలనూ సమన్వయించుకునే ఒక పంథా. ఈ దృష్టిలో మార్క్సిస్టు తత్వశాస్త్రం సర్వసమగ్రమైందీ, పురాతన తత్వశాస్త్రాలకు పూర్తిగా విరుద్ధమైందిని. ఏంగెల్సు వర్ణించినట్టు – పాతదాన్ని 'కాదు' అన్న మాత్రానే విరుద్ధమైంది కాదు. ఆ వైరుధ్యం పురోగమనంతో కూడింది; మానవజాతి మానసిక వికాస చరిత్రలో ముందడుగువేసిన అభ్యుదయకరమైన ప్రతిఅంశాన్నీ ఒక కొత్తఉన్నతమైన సమన్వయంతో సవిమర్శకంగా సంస్కరించుకొని ఏకీకృతంచేసి తనలో ఇముడ్చుకో గలిగిందీ కావాలి.

(సోవియట్ తత్వశాస్త్రజ్ఞుల సభలో ఇచ్చిన ఉపన్యాసంనుంచి)

సాహిత్యంలో 'గోడమీద పిల్లివాటం'

బెలిన్‌స్కీ, బెర్నిషేవిస్కీ, డెబ్రొల్యుబోవ్‌ల ఉత్తమ సాంప్రదాయాలను ముందుకు తీసుకుపోతున్న మార్క్సిస్టు సాహిత్య విమర్శ దృక్పథం ఎల్లప్పుడూ ఒక సాంఘిక స్వభావంగల వాస్తవిక కళను సమర్థిస్తూ వచ్చింది. కళాసాహిత్యాలను గురించిన అశాస్త్రీయమైన ఆదర్శవాద దృక్పథాన్ని బట్టబయలు చెయ్యడంలోనూ, ప్రజాసేవ చెయ్యటానికి సాహిత్యం ఒక శక్తిమంతమైన సాధన

మని చెప్పిన మన రష్యన్ విప్లవ ప్రజాస్వామికవాదుల ప్రధానమైన దృక్పథాన్ని సమర్థించటంలోనూ ప్లెఖనోవ్ చాలా కృషి చేశాడు.

మన ప్రగతి శక్తులు సాహిత్యంపట్లా కళలపట్లా ఏ దృక్పథం తీసుకోవాలో మొట్టమొదట స్పష్టంగా చెప్పినవాడు లెనిన్. ఆయన 1905 లో వ్రాసిన 'పార్టీ నిర్మాణం – పార్టీ సాహిత్యం' అన్న వ్యాసం ఉదాహరిస్తాను. పార్టీ సంబంధంలేకుండా సాహిత్యం వుండజాలదనీ, సాధారణమైన శ్రామికజనమహోద్యమంలో సాహిత్యం ఒక భాగమైతీరాలనీ అందులో ఆయన స్పష్టపరిచాడు; మన సోవియట్ సాహిత్యం ఏ ఏ సూత్రాలపై అభివృద్ధి చెందిందో అవన్నీ ఆయన వ్యాసంలో కనిపిస్తాయి.

ఇవిగో లెనిన్ మాటలు :

“సాహిత్యం పార్టీకి అనుబంధించివుండాలి బూర్జువా ఆచారాలను ప్రతిఘటించడానికీ; వ్యాపారసరళిలో నడిచే బూర్జువా పత్రికలను ప్రతిఘటించటానికీ; బూర్జువా సాహిత్యంలోని రంగులు మార్చడాన్నీ, (అపకాశవాదాన్నీ) వ్యక్తిగతతత్వాన్నీ, 'పెద్దమనిషి తరహా' అరాజకాన్నీ, స్వార్థచింతనా ప్రతిఘటించటానికీ సోషలిస్టు శ్రామికవాది ముందు తన పార్టీ సాహిత్య ఆశయాన్ని స్పష్టం చేయాలి. దీన్నే అభివృద్ధిచేసి పూర్తిగా సమగ్రంగా సమన్వయం చేసుకొని ఆచరణలో పెట్టాలి.

“పార్టీ సాహిత్యంయొక్క ఆశయం ఏమిటి? సోషలిస్టు శ్రామికవాది దృష్టిలో హిత్యమనేది కొందరు వ్యక్తులుగానీ, న్ని ముఠాలుగానీ లాభాలు గుంజటాని ర్పడ్డ సాధనం కాదుగదా, అసలు సాహిత్య నేది సాధారణ శ్రామిక జన మహోద్య ంతో సంబంధంలేనిదీ, వ్యక్తిగతమైందీకూడా చు. తటస్థులమని చెప్పే రచయితలకూ, మానవాతీతుల మనుకునే రచయితలకూ వెంటనే స్వస్తి చెప్పాలి. సాధారణ శ్రామిక జన మహోద్యమంలో సాహిత్యం ఒక భాగం కావాలి.

“ఒక సంఘంలో జీవిస్తూ, ఆ సంఘానికి సంబంధం లేకుండా వుండటం అసంభవం. బూర్జువా రచయితగానీ, నటిగానీ వెల్లడించే 'స్వాతంత్ర్యం' ధనంకోసం, లంచంకోసం, జీవితభృతికోసం దాసోహ మనే తత్వానికి (మోసంతో) వేసిన మేలిముసుగే.”

మన సాహిత్యం రాజకీయాలతో సంబంధంలేకుండా ఉండజాలదనీ, 'కళ కళకోసం' మనే వాదాన్ని ప్రతిబింబించదనీ, పైగా మన సాంఘిక జీవితంలో సాహిత్యం ప్రజలకు నాయకత్వం వహించి ఒక ప్రముఖపాత్ర వహించాలనికూడా లెనినిజం చెబుతుంది. దీనినుంచే సాహిత్యం పార్టీ సంబంధాన్ని కలిగి ఉంటుందనే లెనినిస్టు సూత్రం ఉత్పన్నమవుతుంది. సాహితీ శాస్త్రానికి లెనిన్ చేసిన మహోపకారాల్లో ఇదొకటి.

(లెనిన్‌గ్రాడ్ రచయితల సభలో ఇచ్చిన ఉపన్యాసంనుంచి)

పార్టీ నిర్మాణ సూత్రాలు

నిరంతరం విప్లవాత్మకమైన శాస్త్రీయ కార్యక్రమాన్నీ, ఎత్తుగడలనూ, అవలంబించడమే కాక, తన నిర్మాణంతో సహా బోల్షివిక్ పార్టీ కార్మిక వర్గానికి ప్రథమశ్రేణిలో ఉండి తన అగ్రగామి సైనికపాత్రను నిర్వహిస్తుంది. మన పార్టీ ప్రత్యేకత ఏమంటే, మన విప్లవ కార్యక్రమంయొక్క ప్రతిదశలోనూ నిర్మాణం విషయంలో పార్టీ అత్యంతప్రాముఖ్యం ఇవ్వటమే. నిర్మాణంవిషయంలో పార్టీ ఎప్పుడూ అవకాశవాదానికి వ్యతిరేకంగా నిర్మాణ

పోరాటంగా వ్యవహరిస్తూ ఏ ఏ చారిత్రక పరిస్థితులలో పార్టీ తన కార్యక్రమం సాగిస్తున్నదో, ఎలాగైతే తన రాజకీయ కర్తవ్యాలను నెరవేర్చగలదో — అనే అంశాలనుబట్టి పార్టీ అంతరంగిక జీవితాన్ని నియమబద్ధంగా నడిపే సూత్రాలనూ, నిర్మాణపద్ధతులనూ ఎప్పటికప్పుడు కనిపెడుతున్నది. దృఢమైన, కేంద్రీకృతమైన నిర్మాణం లేకుండా విప్లవ కార్యక్రమం కొనసాగించడం సాధ్యం కాదు కనుక, నిరంతర విప్లవ కార్యక్రమాన్ని ఎత్తుగడలనూ ఆచరణలో పెట్టటానికి తగిన సాధనాలుగా బోల్షివిక్ నిర్మాణ సూత్రాలు ఏర్పడ్డాయి. పార్టీ నిర్మాణానికి సంబంధించిన లెనినిస్టు స్టాలినిస్టు నిర్మాణసూత్రాలు పార్టీ నిబంధనావళిలో స్పష్టంగా పేర్కొనబడ్డాయి. పార్టీ సంస్థలు ఏవిధంగా కార్యక్రమం సాగించాలో, పార్టీని ఏ ఏ క్రమపద్ధతుల్లో నిర్మించుకోవాలో, పార్టీ జీవితం ఏ ఏ నిబంధనలకు లోబడి ఉండాలో — ఇవి నిర్వచిస్తాయి.

సోషలిస్టువిప్లవానికి నాయకత్వం వహించి, నడిపి, కార్మికవర్గ నియంతృత్వం సాధించటం మన పార్టీయొక్క చారిత్రక కర్తవ్యం. ఈ కర్తవ్యమే మన పార్టీయొక్క నిర్మాణ స్వరూపాన్ని నిరూపించే సూత్రాలనుకూడా నిర్ధారణ చేసింది. పార్టీ సంస్థల కార్యకలాపాల్లో ఖచ్చితమైన కేంద్రీకరణ, చైతన్యంతో కూడిన క్రమశిక్షణా, లక్ష్యంలోనూ కార్యాచరణలోనూ ఐక్యతా; విచ్ఛిన్న చర్యలనూ ముఠాతత్వాన్ని నిషేధించటం, పార్టీలోకి కొత్త సభ్యుల్ని తీసుకొనేటప్పుడు తగు జాగ్రత్త వహించడం, మధ్యతరగతి అవకాశవాదులు పార్టీలోకి జొరబడకుండా కాపాడుకోడం, పార్టీ సభ్యుల కార్యాచరణను పెంపొందించటానికీ, పార్టీలో అంతరంగిక ప్రజాస్వామికాన్ని అభివృద్ధి చేయటానికీ నిరంతర శ్రద్ధ— ఇవే పార్టీనిర్మాణసూత్రాలు. పార్టీ నిబంధనావళిలో చేర్చబడి ఉన్న ఈ సూత్రాలే పార్టీకి బలమైన పునాదులు.

(సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 18 వ మహాసభలో పార్టీ నిబంధనావళికి సవరణలపై ఇచ్చిన రిపోర్టునుంచి)

విమర్శ - ఆత్మవిమర్శ

మన తత్వశాస్త్రవేత్తల విషయంలో బోల్షివిక్ విమర్శ - ఆత్మవిమర్శ ఒక ఆచరణకు సంబంధించిన విషయమే కాకుండా సైద్ధాంతికంగాకూడా చాలా ముఖ్యమైన సమస్య.

ప్రతికూలపక్షాలయొక్క సంఘర్షణయే — పాతకొత్తలమధ్య, పతనోత్థానాలమధ్య, క్షీణాభివృద్ధుల మధ్య జరిగే సంఘర్షణయే — పరిణామక్రమంయొక్క అంతరంగిక విషయమని గతితార్కిక భౌతికవాదం మనకు బోధిస్తూ ఉంది. సోషలిస్టుసమాజంలో పైన చెప్పిన ఈ సూత్రం ఏవిధంగా అమలు జరుపబడుతూ ఉందో, ఆచరణలో ఈ సూత్రయొక్క ప్రధాన లక్షణాలు ఏ విధంగా ఉంటాయో సోవియట్ తత్వశాస్త్రం విశదీకరించాలి. వర్గయుతమైన సమాజంలో ఈ సూత్రాన్ని అమలుజరిపే పద్ధతికీ, వర్గరహితమైన మన సోవియట్ సమాజంలో అమలు-

జరిపే పద్ధతికీ భేదం ఉంది. సోషలిస్టు సమాజంలో ఉండే పరస్పర వైరుధ్యాలను (అలాంటివైరుధ్యాలున్నాయి. కాబట్టి తత్వశాస్త్రం వాటిని నిర్లక్ష్యం చేయ వీలు లేదు.) పాతకొత్తలమధ్య, పతనోత్థానాలమధ్య, ఉండే వైరుధ్యాలను – మన పార్టీ ఎప్పుడో గ్రహించింది. సోషలిస్టు సమాజ నిర్మాణంలో సహాయభూతంగా ఉండేందుకు ఆ వైరుధ్యాలను సమగ్రంగా తెలుసుకోడానికీ, వాటి నధిగమించడానికీ, ఒక ప్రత్యేక పద్ధతి నవలంబించింది. ఆ పద్ధతినే మనం విమర్శ – ఆత్మవిమర్శ అని పేర్కొంటున్నాం.

మన సమాజంలో శాస్త్రపరిశోధనకు అవకాశాలు విశేషంగా ఉన్నప్పటికీ ఇంతవరకు మన తత్వశాస్త్రజ్ఞులెవరూ ఈ రంగంలో ఎక్కువగా కృషిచేయలేదు.

మన సోవియట్ సమాజంలో పరస్పర విరుద్ధవర్గాలు అంతరించిపోయ్యాయి. ఉన్నతదశనుంచి అత్యున్నతదశకు జరిగే నిరంతరాభివృద్ధిద్వారా పాతకొత్తలమధ్య జరిగే సంఘర్షణ పరస్పర విరుద్ధవర్గాలమధ్య జరిగే సంఘర్షణలాగా, పెట్టుబడిదారీవిధానంలో జరిగే సంఘర్షణలాగా – ఉండదు. ఆ సంఘర్షణ విమర్శ-ఆత్మవిమర్శ స్వరూపంలో ఉంటుంది. అది మన అభివృద్ధికి నిజమైన సంచాలకశక్తిగా పార్టీచేతిలో ఒక ప్రధానాయుధంగా పని చేస్తుంది. అవిచ్ఛిన్నగతికి ఇది ఒక నూతన రూపం; అభివృద్ధిక్రమానికి ఇది ఒక నూతన పద్ధతి. ఇది ఒక నూతన గతితార్కిక సూత్రం అనడం నిర్వివాదాంశం.

(సోవియట్ తత్వశాస్త్రజ్ఞుల సమావేశంలో ఇచ్చిన ప్రసంగంనుంచి)

“తప్పులు ఎందుకు ఎలా వచ్చాయో గుర్తించగలిగి ఉండాలి. అలా గుర్తించగలిగిననాడు వాటిని తొలగించుకోడానికి ఎంతోకాలం పట్టదు. విప్లవోద్యమాల్లో చేసినతప్పులు తెలుసుకోవడమే సగం తప్పులు దిద్దుకోవడం.”

— లెనిన్

సోవియట్ యూనియన్

ఇండియన్ యూనియన్

విశ్వకవి రవీంద్రనాథ టాగూర్

"తమ స్వంతజాతీయ లాభాలకోసం సామ్రాజ్యవాద దేశాలన్నీ తమ క్రింద లోబడివున్న జాతుల యోగక్షేమాలను బలిచేస్తున్నాయి. కాని సోవియట్ యూనియన్‌లో ఆ విశాల ప్రదేశం అంతటా విడి విడిగాఉన్న వివిధజాతుల యోగక్షేమాలను, ప్రయోజనాలను సమైక్యం చేయడానికి సుహృద్భావపూర్వకమైన ప్రయత్నం జరుగుతూ ఉండడం నేను స్వయంగా చూశాను. నిన్నమొన్నటిదాకా అనాగరిక, ఆటవిక జాతులుగాఉన్న ప్రజలు యథేచ్ఛగా నేటి నాగరికతా ఫలితాలను పొందడానికి అనుభవించడానికి ఆ ప్రజలకు ప్రోత్సాహం—నిజంగా శిక్షణ ఇవ్వబడుతోంది. వారిని విద్యావంతులుగా చేయడంకోసం వారి సత్వరాభివృద్ధికి ధనరాసులు అపరిమితంగా వినియోగించబడుతున్నాయి. కొద్దిసంవత్సరాలకు పూర్వమే పరస్పర విభిన్నములైన వివిధ అభివృద్ధిదశల్లో ఉన్న దాదాపు రెండువందల జాతులు నేటి సోవియట్ యూనియన్‌లో పరస్పరసహకారంతో, సుహృద్భావంతో శాంతియుతంగా పురోగమిస్తున్నాయి. ఇక మనదేశంలోనో పెద్ద తెలివితేట లున్నాయి అనుకొనేవారుకూడా అనాగరిక, అక్రమ పద్ధతులకు దిగజారిపోతున్నారు. ఇందుకు కారణం అసలు ఈరెండు దేశాల ప్రభుత్వ విధానాల్లోనే వ్యత్యాసం ఉందని చెప్పకతప్పదు. ఒకటి (సోవియట్ యూనియన్) పరస్పర సహకారంమీద ఆధారపడుతోంది. మరొకటి (ఇండియా) దోపిడి విధానంమీద ఆధారపడుతోంది. అందువల్లనే ఇంతటి పరస్పర విరుద్ధములైన పరిస్థితు లేర్పడడానికి అవకాశం కలిగింది."

నేడు ప్రపంచప్రజల నెదుర్కొంటున్న ఒకే ఒక ప్రశ్న

సోవియట్ యూనియన్‌కు అనుకూలమా? ప్రతికూలమా?

— ఓ. కూసినెన్

1917 ఆకురాలు కాలంలో రష్యాలో శ్రామికవర్గం విజయం పొందింది అనీ, చరిత్రలో మొట్టమొదటిసారిగా కార్మిక కర్షక ప్రభుత్వం ఏర్పడిందనీ, తెలియడంతోనే పెట్టుబడిదారీ ప్రపంచంలో ఉన్న కోట్లకొలది కార్మికులు మహానంద భరితులై పొయ్యారు. సోవియట్ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా సామ్రాజ్యవాద ప్రభుత్వాలు మిలిటరీని పంపి జోక్యం కలుగజేసుకున్నప్పుడు బ్రిటిష్, ఫ్రెంచ్, అమెరికా దేశాల్లో ఉన్న కార్మికవర్గం తమ తమ ప్రభుత్వాలు సాగించే దురాక్రమణకు వ్యతిరేకంగా బాల్యావస్థలో ఉన్న సోవియట్‌ను రక్షించేందుకు నడుం బిగించింది.

కార్మికుల పట్టుదలను చూచి అభివృద్ధి నిరోధక పెట్టుబడిదారీవర్గం భయపడింది. సోవియట్ ప్రభుత్వంపట్ల సానుభూతిని ప్రదర్శించడమంటే అదొక మహాపాపంగా పెట్టుబడిదారీ ప్రభుత్వాలు చిత్రించాయి. సోవియట్ యూనియనుకు మిత్రులుగా ఉండేవారిపై ప్రతిదేశంలోనూ దాడి ప్రారంభమయింది. పెట్టుబడిదారీ ప్రభుత్వాలు సాగించిన దాడులకు కమ్యూనిస్టు పార్టీలూ, యంగ్ కమ్యూనిస్టు లీగులూ, మహిళాసంఘాలూ, సోవియట్ పట్ల మైత్రిని ప్రదర్శించే తదితరసంఘాలూ మొదటి దెబ్బకు గురి అయ్యాయి.

సోవియట్ యూనియన్‌కు మిత్రులుగా వ్యవహరించేవారి నందరినీ సమూలంగా తుడిచి పెట్టివేయాలనే ప్రయత్నంలో ప్రథమ, ద్వితీయ ప్రపంచయుద్ధమధ్య కాలంలో అభివృద్ధినిరోధకతత్వంలో పేరెన్నికగన్న ప్రభుత్వాలన్నీ అమానుష హింసాకాండకు పూనుకున్నాయి. జర్మనీ, ఇటలీ, స్పెయిన్ దేశాల్లో ఉన్న ఫాసిస్టు భూతాలే కాకుండా పోలిష్ 'డిఫెంజివా' ఫిన్నిష్ సెక్యూరిటీ పోలీసులూ, రుమేనియా 'సిగురాంజా', వగైరా 'గస్టపో' ముఠాలన్నీ అభ్యుదయ కాముకులైన సౌభావు

లనూ, కార్మికోద్యమంలో చురుకుగా పనిచేసే యువకులనూ, వెంటబడి 'వేటాడ' సాగాయి. కార్మిక ప్రజాసామాన్యానికి నిజమైన ప్రాతినిధ్యం వహించే వేలకొలది యువకులను అరెస్టుచేసి అతిదారుణంగా హింసించడం జరిగింది. 20 వ శతాబ్దపు విచారణ కర్తలందరూ తమ ముద్దాయిలను విచారించడానికి ఒకేఒక గీటురాయిని ఉపయోగిస్తున్నారు.

"మీరు సోవియట్ యూనియన్‌కు అనుకూలురా? ప్రతికూలురా?"

ఈ ప్రశ్నకు జవాబు రాబట్టడానికి బూర్జువా విచారణకర్తలవలంబించే అతిదారుణ హింసాచర్యలకు మూగగా నిలబడే ఆ గోడలే ప్రత్యక్షసాక్షులు. ఖైదీల హృదయాల్లో ఉండే అపూర్వ ధైర్యానికి అది ఒక అగ్నిపరీక్ష. పై ప్రశ్నకు ఇచ్చే సమాధానంపైనే తమ జీవిత భవిష్యత్తు ఆధారపడిఉందని ఆ ఖైదీలకు తెలుసు. ఫాసిస్టుముఠాలు చేసే చిత్రవధనుంచి తప్పించుకొని తాము బ్రతికి బైటబడాలంటే వారు సోవియట్ యూనియన్‌ను ఖండించవలసి ఉంటుంది. తీవ్రంగా నిరసించవలసి ఉంటుంది. అంతకుమినహా మరో గత్యంతరం లేదు. కాని ఆ ఖైదీలుమాత్రం ఫాసిస్టులు చేసే చిత్రవధలను, దారుణ హింసాచర్యలను అన్నిటినీ సహిస్తూ సోవియట్ యూనియన్‌పట్ల పదేపదే తమ భక్తివిశ్వాసాలు చాటారు.

ఇంతవరకెన్నడూ ఏ బూర్జువా ప్రభుత్వమూ మరో దేశప్రజల ప్రేమాభిమానాలను ఇంతగా చూరగొనడం జరగలేదు. అందువల్ల ఆ యువకులు ప్రదర్శించిన అపూర్వధైర్యమూ నైతికబలమూ, ఆదర్శప్రవర్తన, శత్రువుల దృష్టికి మతిపిచ్చిలాంటి ఒక మూఢభక్తిగా కనిపించింది.

కాని తదితర ప్రభుత్వాలకూ, సోవియట్ ప్రభుత్వానికీ ఎక్కడా పోలిక లేదు. సమస్తమానవజాతిలో ఉన్న అభ్యుదయకాముకులందరూ వందల సంవత్సరాలనుంచి కలలు గంటోన్న - అభిలషిస్తోన్న ఒక మహత్తరచారిత్రిక లక్ష్యానికి సోవియట్ యూనియన్ ప్రాతినిధ్యం వహిస్తోంది. ఒక మహదాశయం ప్రత్యక్షంగా నేడు భౌతికరూపం దాల్చి మనకండ్ల ముందు కనిపిస్తోంది.

ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్టు ప్రభుత్వం సోవియట్ యూనియన్‌లో స్థాపించబడిందనీ యావత్ ప్రపంచ పురోగామిశక్తులన్నిటికీ సోవియట్ యూనియన్ నాయకత్వం వహిస్తోందనీ, పెట్టుబడిదారీ దోపిడిసమాజాన్ని నిర్మూలించి ఆస్థానంలో సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పడమే - ఒక నూతనయుగాన్ని ప్రారంభించడమే - సోవియట్ యొక్క మహదాశయమనీ రాజకీయ చైతన్యంగల వివిధదేశాల్లో ఉన్న కార్మిక ప్రజానీకమంతా గుర్తిస్తూఉంది.

దోపిడి బంధనాలనుంచి విముక్తి పొందడానికి పెట్టుబడిదారీదేశాల కార్మికప్రజలు సాగించే పోరాటానికి సోవియట్ యూనియన్ యొక్క అస్తిత్వమే ఒకనూతన ప్రోత్సాహాన్ని కలిగిస్తుంది. సామ్రాజ్యవాదాన్ని, అభివృద్ధి నిరోధక వర్గాన్ని ఓడించడంలో సోషలిస్టు విజయాన్ని సాధించిన మహత్తరదేశం సోవియట్ యూనియన్ తమకు అండగా ఉంటుందనే విషయం పురోగామి కార్మికులకూ, కమ్యూనిస్టులకూ, సోషలిస్టులకూ, సోషలిజం యొక్క విజయంలో అత్యధిక విశ్వాసాన్ని సమకూరుస్తుంది.

కాబట్టి సోషలిజం, కమ్యూనిజం పట్ల ఉండే భక్తివిశ్వాసాలే సోవియట్ యూనియన్‌పై కూడా భక్తి విశ్వాసాలను కలిగిస్తాయి. ఈ రెండూ విడదీయడానికి వీలులేని విషయాలు. నిజమైన కమ్యూనిస్టుగానీ, సోషలిస్టుగానీ ఎన్నడూ, ఏ పరిస్థితుల్లోనూ సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా తయారుకాడు. అలా తయారు కాకపోవడంలో ఎలాంటి ఆశ్చర్యమూ లేదు. సోవియట్ యూనియనే సోషలిజానికి మాతృభూమి అని అతనికి స్పష్టంగా తెలుసు. కాబట్టి అతను నిజంగా నిజాయితీ గలవాడే అయితే సోషలిస్టు మాతృభూమికి ఎలా అపచారం — ద్రోహం — చేస్తాడు?

సామ్రాజ్యవాదుల చెప్పుచేతల్లో మితవాద సోషలిస్టులు

సోవియట్ ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచీ వివిధదేశాల్లో ఉన్న బూర్జువాప్రభుత్వాలు తమతమదేశాల సోషల్ డెమాక్రటిక్ పార్టీలపై ఒత్తిడితెచ్చాయి. సోవియట్ ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలనీ, సోవియట్ ప్రభుత్వంపట్ల సానుభూతి నేమాత్రం ప్రదర్శించరాదనీ పట్టుబట్టాయి. ఇలాంటిసమయం కోసమే ఎంతోకాలంనుంచి వేచిఉన్న సోషల్ డెమాక్రటిక్ నాయకులకు దీనితో మంచి అవకాశం లభించింది. బూర్జువా ప్రభుత్వాలకు తాము వ్యతిరేకులం కాదనీ, పైగా ఆ ప్రభుత్వాలను - పెట్టుబడిదారీ విధానాన్ని - కొనసాగించడానికి తాము చక్కగా ఉపయోగపడతామనీ రుజువుచేసుకోడానికి ఎప్పటినుంచో ఉబలాటపడుతూన్న సోషల్ డెమాక్రాట్లు (సోషలిస్టులు) ఇదే తమ కార్యసిద్ధికి మంచి అవకాశమని సోవియట్‌కు వ్యతిరేకంగా, కమ్యూనిస్టు ఉద్యమానికి వ్యతిరేకంగా పోరాడడానికి తమ సంపూర్ణసంసిద్ధతను వెల్లడించారు. బూర్జువా ప్రభుత్వాల్లో పదవులూ, ఉద్యోగాలూ సంపాదించుకోడానికి తమపార్టీలను బూర్జువా వర్గానికి అండదండగా ఉండే పార్టీలుగా తయారుచేసి తాము నిజమైన బూర్జువా ఏజెంట్లుగా తయారయ్యారు.

కాని కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలపరచకుండా కార్మికులను దూరంగా అట్టిపెట్టడమనేది అనేక బూర్జువాదేశాల్లోని మితవాద సోషలిస్టుల శక్తికి మించినపని అని త్వరలోనే తేలిపోయింది. మొదట ఇటలీలోనూ, తర్వాత బల్గేరియా, పోలండు, జర్మనీ దేశాల్లోను ఇదేపరిస్థితి ఏర్పడింది. అందువల్ల ఇక పార్లమెంటరీ పద్ధతులద్వారా ప్రభుత్వవిధానాన్ని కొనసాగించడం ఆదేశ బూర్జువావర్గాలకు సాధ్యం కాకపోయింది. మితవాద సోషలిస్టుల సహాయంతో టెర్రరిస్టు, ఫాసిస్టు నియంతృత్వాన్ని ఆదేశాల్లో నెలకొల్పడం జరిగింది.

జర్మనీలో సోషలిజానికీ, సోవియట్ యూనియన్‌కూ బద్ధశత్రువులైన హిట్లరు ఫాసిస్టుముఠా చేతుల్లోకి ప్రభుత్వాధికారం రావడంతో వివిధదేశాల్లో ఉన్న అభివృద్ధినిరోధక పెట్టుబడిదారీవర్గాలన్నీ హిట్లరుముఠా సోవియట్ యూనియన్‌పై దాడిచేసి దాన్ని

నాశనం చేసివేస్తారని ఆశలు పెట్టుకోసాగాయి. జపాన్, ఇటలీ సామ్రాజ్యవాదులనుగురించి ఈవిషయంలో వేరే చెప్పనవసరం లేదు. బ్రిటిష్ - ఫ్రెంచ్ - అమెరికా సామ్రాజ్యవాదులుకూడా నాజీ యుద్ధ ప్రయత్నాలకు తమ సాధ్యమైనంత వరకు పూర్తిగా తోడ్పడ్డారు. సోవియట్ యూనియన్‌పై అందరూ కలిసి ఒకేసారి బ్రహ్మాండమైన యుద్ధం ఎలా సాగించాలా అనే విషయాన్నిగురించి పై దేశాలు 1939లో తిరిగి పునరాలోచించుకోవలసి వచ్చింది. వీళ్ళ కుట్రలను సోవియట్ విదేశాంగనీతి ఎప్పటికప్పుడు బట్టబయలు చేయసాగింది. చివరకు మ్యూనిచ్ కుట్రదారుల ముఠాలోనే సామ్రాజ్యవాద పరస్పరవైరుధ్యాలు తీవ్రమయ్యాయి. పెట్టుబడిదారీ విధానం సర్వవ్యాపిత సంక్షోభానికి గురి అయ్యే ఈదశలో - చారిత్రకాభివృద్ధికి సంబంధించిన పరిణామదశలో - సామ్రాజ్యవాదుల మధ్య ఇలాంటి పరస్పరవైరుధ్యాలు తప్పవని లెనిన్ స్టాలిన్‌ల శాస్త్రీయసిద్ధాంతాలు మొదటినుంచీ స్పష్టంగా తెలియజెప్పుతూనే ఉన్నాయి.

సామ్రాజ్యవాద దేశాలన్నీ కలిసి సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభించాలని అసలు ప్లాను వేసుకున్నాయి. కాని ఆచరణలోకి వచ్చేటప్పటికి ఆయుద్ధం ఫాసిస్టులమధ్య, సామ్రాజ్యవాదులమధ్యనే ప్రారంభమయింది. సోవియట్ యూనియన్‌పై జర్మనీ, అమెరికాపై జపాను దాడి ప్రారంభించడంతో దురాక్రమణదారులైన ఫాసిస్టులకు వ్యతిరేకంగా వివిధదేశాలన్నీ కలిసి మిత్రరాజ్యాలుగా పనిచేయడానికి వీలు కలిగింది. యుద్ధంలో ప్రశంసనీయమైన ప్రధాన పాత్రను నిర్వహించిన మహత్తర సోవియట్ సైన్యం ఫాసిస్టు జర్మనీముఠాను తుడిచిపెట్టివేయడం, చివరకు దురాక్రమణదారులైన ఫాసిస్టులు పూర్తిగా ఓడిపోవడమూ జరిగింది.

సోషలిజానికి శత్రువులైన సామ్రాజ్యవాదుల ఊహాలకూ, ప్లానులకూ అందకుండా చరిత్ర పురోగమించింది. సాంఘికంగా పురోగమించే శక్తులను నాశనం చేయడానికి నానాటికి పతనమైపోతూన్న అభివృద్ధినిరోధకులు సాగించే 'సర్వవ్యాపితదాడి' ఫలితంగా చారిత్రకాభివృద్ధి ఆగిపోదు. పైగా అది ఏదో ఒకరూపంలో ఆ పురోగమనాన్ని ఇంకా తీవ్రతరం చేస్తుంది అని చరిత్ర చాటి చెప్పుతోంది.

సోవియట్ యూనియన్ నాయకత్వాన అంతర్జాతీయ సోషలిస్టు, ప్రజాస్వామిక శిబిరం యుద్ధంవల్ల బలహీనపడకపోగా, పైగా అనేక రెట్లు బలపడింది కూడా. ఇక అంతర్జాతీయ సామ్రాజ్యవాద అభివృద్ధినిరోధక శిబిరమో తనకు పెట్టని కోటలుగా ఉంటాయని మొదటినుంచీ ఎంతగానో ఆశించిన ఫాసిస్టు జర్మనీ ఇటలీ, జపాన్ దేశాలను కోల్పోయింది. అంతేకాక మొదటి ప్రపంచయుద్ధానంతరం సామ్రాజ్యవాదవిధానంనుంచి రష్యా విముక్తి చెందినట్లే రెండో ప్రపంచయుద్ధానంతరం నూతన ప్రజాస్వామిక దేశాలుకూడా విముక్తి చెందాయి.

విదేశీ సామ్రాజ్యవాదులతో భాయీభాయీగా వ్యవహరించే స్వదేశీ అభివృద్ధినిరోధకవర్గాలను పడద్రోసి తూర్పు - ఆగ్నేయ - యూరప్ దేశాలు పెద్దపెద్ద పరిశ్రమ లన్నింటినీ జాతిపరం చేశాయి. భూస్వామ్యవిధానాన్ని రద్దుచేశాయి. నిజమైన ప్రజాస్వామిక దేశాలుగా అభివృద్ధి చెందాయి.

నాజీ జర్మనీ బానిసబంధనాలనుంచి సోవియట్ సైన్యమే ఆదేశాలను విముక్తి చేసింది.

కాబట్టి ఆదేశాలు సోవియట్ యూనియన్‌ను ఆదరించడంలోగానీ, ఆప్రజలు సోవియట్ ప్రజలపట్ల కృతజ్ఞతను ప్రదర్శించడంలోగానీ ఆశ్చర్యపడవలసినవిషయమేమీలేదు. బూర్జువా అభివృద్ధి నిరోధకముఠాలూ, మితవాద సోషలిస్టులూ అవలంబించిన సోవియట్ వ్యతిరేక పంథాఫలితంగా వారు తమ ప్రజలకు దూరమై పోవడం ఎన్నికల్లో 'పత్తా' లేకుండా ఓడి పోవడం జరిగింది. మాతృభూమి స్వాతంత్ర్యం కోసం, గౌరవంకోసం పోరాడేవారే సోవియట్ యూనియన్‌తో సుహృద్భావపూరిత సంబంధాలు కలిగిఉంటారనీ, మాతృదేశానికి ద్రోహులుగా తయారై విదేశ సామ్రాజ్యవాదుల అడుగులకు మడుగులొత్తేవారే సోవియట్ యూనియన్‌తో స్నేహపూర్వక సంబంధాలకు వ్యతిరేకంగా ఉంటారనీ, యుద్ధ సమయంలోనూ, నాజీ ఆక్రమణ సమయం లోనూ, పోలండు, జెకోస్లోవేకియా, యుగోస్లావియా, రుమేనియా, హంగేరీ, బల్గేరియా, అల్బేనియాదేశాల ప్రజలు స్వయంగా కండ్లారా చూశారు. స్వానుభవంద్వారా ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.

కాబట్టి యుద్ధానంతరం ఇంకా సోవియట్ వ్యతిరేకనినాదా లిచ్చేవాళ్ళు, మొదటినుంచీ సోవియట్‌కు వ్యతిరేకంగా వ్యవహరించేవాళ్ళు ఆయాదేశాల కార్మికప్రజల క్రోధావేశాలకు గురి అవుతున్నారంటే అందులో ఆశ్చర్యమేముంది?

నూతన ప్రజాస్వామిక దేశాల్లో కొద్దిమంది దివాలాకోరు రాజకీయవేత్తలూ, విదేశీ సామ్రాజ్యవాదుల తొత్తులు మాత్రమే ఇంకా బహిరంగంగా సోవియట్ యూనియన్‌పై విషప్రచారం చేయడానికి సాహసిస్తున్నారు. నిజమైన ప్రజాసహకారంపై ఆధారపడిన రాజకీయ పార్టీలూ, గ్రూపులూ, నాయకులూ సోవియట్ యూనియన్‌తో స్నేహపూర్వక సంబంధాలు పెట్టుకోడానికి తమ సంపూర్ణ సంసిద్ధతను వెల్లడిస్తున్నారు. ఇది ముఖ్యంగా గమనించవలసిన విషయం. ఆయా పార్టీల నిజాయితీని పరీక్షించడానికి ఇదొక గీటురాయి వంటిది.

ఒక్క యుగోస్లావియా మినహా, తదితర నూతన ప్రజాస్వామిక దేశాలనాయకులు సోవియట్ యూనియన్‌ను బలపరుస్తూ చేసే ప్రకటనల యొక్క నిజాయితీని శంకించడానికి తగిన కారణాలేమైనా ఉన్నాయా?

యుగోస్లావియా పార్టీనాయకుల మార్క్సిస్టు వ్యతిరేకపంథా

జూన్ నెలలో జరిగిన తొమ్మిది కమ్యూనిస్టు పార్టీల సమావేశంలో తీర్మానించినట్లు యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంమాత్రం పార్టీ అంతర్జాతీయ సాంప్రదాయాలకు స్వస్తిచెప్పి జాతీయపంథాను చేపట్టింది.

యుగోస్లావియా కమ్యూనిస్టు నాయకులు మార్క్సిజం - లెనినిజానికి తిలోదకా లిచ్చి నూతన ప్రజాస్వామిక దేశంలో ప్రధాన సూత్రాలకే భిన్నంగా అవకాశవాద తప్పుడు ధోరణి నవలంబించారు.

బూర్జువా ప్రభుత్వానికీ, సోషలిస్టు ప్రభుత్వానికీ మధ్య, పెట్టుబడిదారీ విధానానికీ సోషలిజానికీ మధ్య, ఉండేదశే నూతన ప్రజాస్వామికం అనే విషయాన్ని మరవరాదు. ఈ మధ్యదశనుండి పురోగమించకుండా లేక తిరోగమించకుండా అదే దశలో ఏదేశమూ ఎక్కువకాలం నిలకడగా ఉండటానికి వీలులేదు. నూతన ప్రజాస్వామికం సోషలిజంవైపు పురోగమించకుండా ఉండే పక్షంలో అది మళ్ళీ పెట్టుబడిదారీవిధానానికే దారితీస్తుంది. సోషలిస్టు అభివృద్ధి ఎప్పుడూ దానంతటదే అప్రయత్నంగా జరిగే విషయం

కాదు. ఒక నూతన ప్రజాస్వామిక దేశం సోషలిజంవైపు పురోగమించాలంటే శ్రామికవర్గం సాగించే వర్గపోరాటంపైనా, కమ్యూనిస్టుపార్టీ సరియైన పాలసీనవలంబించడంపైనా ఆధారపడి ఉంటుంది.

యుగోస్లావియాలో ఇక వర్గసంఘర్షణ సమసిపోయిందనే తప్పుడు దృష్టితో యుగోస్లావియా నాయకులు వ్యవహరించారు. యుగోస్లావియాలో వర్గవిభేదాలు తొలగిపోయినట్లుగానే వారు నటించారు. రైతుల వ్యక్తిగత ఆర్థిక విధానంలో పెట్టుబడిదారీ విధానం యొక్క వేళ్లు ఏ విధంగా పాదుకు పోయి ఉంటాయో వారు గుర్తించలేదు. అందువల్ల పల్లెప్రాంతాల్లో వర్గ సంఘర్షణను తీవ్రతరం చేయవలసిన ఆవశ్యకతను వారు గ్రహించలేదు. బూర్జువా రాజకీయవేత్తలు బోధించే 'రైతాంగ సోషలిజం' సూత్రాన్నే పట్టుకొని ఊగులాడారు. దోపిడీదారులైన భూస్వాముల ఆధ్వర్యాన 'రైతాంగం అంతా' ఒకరోజు యుద్ధేచ్ఛగా పనిచేయవలసి ఉంటుందని ఒక ఉత్తరువు జారీచేసినంతమాత్రాన పెట్టుబడి దారీ విధానాన్ని సమూలంగా నిర్మూలించి వేయవచ్చునని వారు విశ్వసించారు.

లెనిన్ మహాశయుడు బోధించిన శ్రామికవర్గ నాయకత్వం, వారి దృష్టిలో ఒక నిరర్థకపదంగా కనిపించింది. లెనిన్ సూత్రాలకు స్వస్తిచెప్పారు.

వర్గసంఘర్షణ సమసిపోయింది అనే దృక్పథం యుగోస్లావియా పీపుల్స్ ఫ్రంటులో (ఇందులో కార్మికులూ, రైతులూ, భూస్వాములూ, వర్తకులూ, చిన్న పరిశ్రమదార్లూ, బూర్జువా మేధావులూ వగైరా వర్గాలూ వివిధ రాజకీయ గ్రూపులూ-కొన్ని బూర్జువా పార్టీలతో సహా ఉన్నాయి.) వర్గసామరస్యానికీ, రాజీ ధోరణికీ దారితీసింది. సర్వవర్గ సమ్మిళితమైన పీపుల్స్ ఫ్రంటులో ఏవర్గానికీ నొప్పిలేకుండా - (అంటే బూర్జువా వర్గాన్ని సంతృప్తి పరిచే ధోరణి) ఏ వర్గంతోనూ అభిప్రాయ భేదాలు రాకుండా (బూర్జువా వర్గంతో కూడా) వర్గ విభేదాలను కప్పిపుచ్చేందుకు యుగోస్లావియా నాయకులు ప్రయత్నించారు. పీపుల్స్ ఫ్రంట్‌లో కొందరికి లేక కొన్ని గ్రూపులకు కష్టంగా ఉంటుందనే ఉద్దేశంతో కార్మికవర్గ పోరాటం అభివృద్ధి కాకుండా నిరోధించారు.

పీపుల్స్ ఫ్రంటులో కొందరికి అయిష్టంగా ఉంటుందనే ఉద్దేశంతో కమ్యూనిస్టుపార్టీని ప్రధాన పాత్ర నిర్వహించకుండా చేసి పార్టీని పీపుల్స్ ఫ్రంటుకు ఒకతోకగా తయారు చేశారు. బూర్జువా వర్గాన్ని దువ్వేందుకు సోవియట్ యూనియన్‌తో సంబంధాలను తగ్గించుకున్నారు.

వీటన్నిటిఫలితంగా యుగోస్లావియా పార్టీ నాయకుల రాజకీయ విధానంలోకూడా మార్పు వచ్చింది. పీపుల్స్‌ఫ్రంటులో మెజారిటీ అభిప్రాయంమీద, కార్మికులు, రైతులు మధ్యతరగతిరైతుల సహకారంమీద, ఆధారపడి కార్మిక వర్గాన్ని పురోగమింపజేసే దానికి బదులు రాజకీయంగా పూర్తిగా వెనకబడిన పెటీ బూర్జువాశక్తుల సారధ్యాన పని చేయసాగారు. చివరకు బూర్జువా జాతీయవాదం మీద ఆధారపడి ఉండే ఒక 'బ్లాక్'ను నిర్మించడమే వారి పాలసీ అయింది.

బూర్జువా జాతీయవాదానికి లొంగిపోయినవాళ్లెవరైనాసరే సోవియట్ యూనియన్‌తో స్వేచ్ఛాపూర్వక సంబంధాలను-ఆ సంబంధాలు తమ దేశాలకు ఎంత మేలు చేకూర్చేవి అయినా - వ్యతిరేకిస్తారు. పైకి

మాత్రం సోవియట్ యూనియన్‌తో సాధ్యమైనంత సన్నిహిత సంబంధం పెట్టుకోవాలని మేము పూర్తిగా వాంఛిస్తున్నాం అంటూ ప్రకటనలు చేస్తూ ఉంటారు. ఆచరణలో ఆ సంబంధాలను సాధ్యమైనంత సంకుచితం చేయడానికి ప్రయత్నిస్తారు. చిన్న చిన్న స్వతంత్ర దేశాలను బుజ్జగించి, బెదిరించి తమ స్వప్రయోజనాలను సాధించుకునే సామ్రాజ్యవాదులు ఈ పెటీ బూర్జువా జాతీయవాదులపై తీవ్రంగా ఒత్తిడిచేస్తారు. ఆ ఒత్తిడినుంచి తప్పించుకోవడానికి, సామ్రాజ్యవాదుల దయాధర్మాలకు పాత్రులు కావడానికి సామ్రాజ్యవాదులు కోరే 'కైకేయి' కోరికలను ఒక్కొక్కదానికే అంగీకరిస్తారు. బూర్జువా ప్రభుత్వాలపట్ల అవలంబించే వైఖరికంటె సోవియట్ యూనియన్‌పట్ల ఉదార వైఖరి నేమాత్రం అవలంబించరాదని నూతన ప్రజాస్వామిక దేశాల నాయకులపై సామ్రాజ్యవాదులు మొదటిషరతును విధిస్తారు.

యుగోస్లావియా నాయకులు అవలంబించింది సరిగ్గా ఈ పంథాయే. సోవియట్ యూనియన్‌పట్ల, సోవియట్ కమ్యూనిస్టుపార్టీపట్ల సుహృద్భావపూరిత సంబంధాలను పూర్తిగా తెంచివేసుకోవడంతో వారి వ్యతిరేక దృక్పథం మొదట ప్రారంభమయింది. అది క్రమంగా సోవియట్ సైన్యాన్ని సైన్యాధిపతులనూ కించపరచడం, చివరకు సోవియట్ పౌరులపై ప్రభుత్వ ప్రతినిధులపై సి. ఐ. డి. నిఘా ఉంచడం వరకూ పోయింది. పైకి మాటల్లోమాత్రం యుగోస్లావియా నాయకులు ఇప్పటికీ సోవియట్ యూనియన్ అంటే తమకు శ్రద్ధాభక్తులున్నాయని ప్రకటిస్తూనే ఉన్నారు. కాని నూతన ప్రజాస్వామిక దేశాల స్వాతంత్ర్యాన్ని, శాంతిభద్రతలనూ బలపరిచే సోవియట్ యూనియన్ పట్ల, నూతన ప్రజాస్వామిక దేశాల స్వాతంత్ర్యాన్ని అపహరించి వాటి శాంతిభద్రతలకు భంగం కలిగించ చూస్తోన్న సామ్రాజ్యవాద దేశాలపట్ల, యుగోస్లావియా నాయకులు ఆచరణలో ఒకే రకమైన వైఖరిని ప్రదర్శిస్తున్నారు.

టిటో ముఠా అవలంబించిన సోవియట్ వ్యతిరేక పంథా ఒక్కటే సామ్రాజ్యవాదుల మన్ననలు పొందడానికి సరిపోతుంది. ఈనాడు యుగోస్లావియా నాయకులవలంబించినతప్పుడు పంథా "దెయ్యానికి ఒకవేలు చూపితే అది మొత్తం చెయ్యనే పట్టుకుంటుంది." అనే సామెత ప్రకారం చివరకు ఎలాంటి ఫలితాలకు దారితీస్తుందో చెప్పలేం. కాని ఈనాయకులవలంబించిన తప్పుడు పాలసీని ఎంతో కాలం వరకు యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ, కార్మికవర్గాలు ప్రతిఘటించకుండా సహించి ఊరుకుంటాయనుకోడం కూడా సరిగాదు.

తమ సౌఖ్యానికీ, శాంతి ప్రజాస్వామికాలకూ, సోషలిజానికీ తమ దేశంయొక్క, తమ ఆర్థిక సంపత్తులయొక్క, సత్వర సర్వతోముఖాభివృద్ధికీ సోవియట్ ప్రజల స్నేహపూర్వక సహకారం ఎంత అవసరమో యుగోస్లావియా కార్మిక ప్రజాసామాన్యానికి స్వానుభవైక వేద్యమే. కాబట్టి సోవియట్ యూనియన్‌తో సత్సంబంధాలు ఏర్పడకుండా ఉండే, లేక ఆసంబంధాలను సంకుచితపరచే ఏవిధానం అయినా - అది ఎంత మారు రూపంలో, మారుపేర్లతో ఉన్నా - అది నూతన ప్రజాస్వామికంయొక్క అసలు పునాదులకే ప్రమాదం కలిగిస్తుందని కార్మిక

ప్రజాసామాన్యానికి తెలుసు. సర్వశక్తిమంతమైన సోషలిస్టుభూమియొక్క ఆధ్వర్యాన ఐక్యప్రజాస్వామిక, సామ్రాజ్యవ్యతిరేక శిబిరంలో ఉండి నూతన ప్రజాస్వామిక దేశాలు తమ స్వాతంత్ర్యాన్ని సురక్షితంగా ఉంచుకో గలవనీ, సామ్రాజ్యవాదుల ఒత్తిడికి లొంగిపోకుండా తట్టుకొని తమభవిష్యత్తును తామే నిర్మించుకో గలవనీ ఈనాడు ఎవరికి తెలియకుండా ఉంది?

సోవియట్ యూనియన్‌తో సుహృద్భావపూరిత సహకార సంబంధాలను నెరపడమనేది నూతన ప్రజాస్వామిక దేశాల కార్మిక ప్రజల దృష్టిలో ఈనాడు ఒకచర్చనీయాంశమైన విషయంగాదు. చరిత్రలో ఇదివరకే ధ్రువపడిపోయిన చిరసత్యం. సోవియట్ వ్యతిరేక పంథా నవలంబించేవారంతా నేడు గాకపోతే రేపు అయినా "మీరు సోవియట్ యూనియన్‌కు అనుకూలురా? ప్రతికూలురా?" అని కార్మికులు సూటిగా ప్రశ్నించినప్పుడుపతనం గాక తప్పదు.

సోవియట్ యూనియన్‌తో సన్నిహిత సంబంధాలుండడం అత్యవసరం అని భావించే కార్మిక ప్రజానీకాన్ని శుష్కవాగ్దానాలతో సంతృప్తిపరచడం ఇక తేలికగా సాధ్యమయ్యే పని గాదు.

యుద్ధకాలంలో సోషలిస్టులు నిర్వహించిన పాత్ర

నాజీజర్మనీకి వ్యతిరేకంగా సోవియట్ ప్రజలు సాగించిన ఆ మహత్తర వీరోచిత పోరాటఫలితంగా పశ్చిమయూరప్ దేశాల్లో కూడా సోవియట్ గౌరవప్రతిష్ఠలు చాలా పెంపొందాయి. సోవియట్‌తో స్నేహపూర్వక సంబంధాలు నెలకొల్పుకోవాలని ఆ దేశాల ప్రజలు కూడా గాఢంగా వాంఛిస్తున్నారు.

ఫాసిస్టు హంతకులపై సోవియట్ సైన్యాలు సాధించిన అద్భుత విజయాలకు ఫ్రాన్సు వగైరా నాజీ ఆక్రమిత దేశాలప్రజలు ఎంత మహానందాన్ని వెలిపుచ్చారో ఆదృశ్యాలను ఇంకా ప్రజలు మరచిపోలేను. అవి వారి మనఃఫలకంపై స్పష్టంగా అంకితమయ్యే ఉన్నాయి. సర్వదేశాల స్వాతంత్ర్యాన్ని హరించివేసే నాజీజర్మనీకి వ్యతిరేకంగా పోరాడిన అన్నిదేశాల్లో ముఖ్యంగా ఒక్క సోవియట్ యూనియనుకే ఫాసిస్టురాక్షస శక్తులను పరిమార్చగల శక్తిస్తోమతు ఉన్నాయని, సోవియట్ సైన్యమే పరిమార్చ గలిగిందని యూరప్ ప్రజలందరికీ తెలుసు. ఫాసిస్టు బానిసత్వంనుంచి యూరప్‌ను కాపాడింది సోవియట్ ప్రభుత్వమే.

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ
ఫ్రెంచి సోషలిస్టుపార్టీ

ఫాసిస్టు సైన్యాలకు వ్యతిరేకంగా ప్రతిఘటనోద్యమాన్ని నిర్మించి, బలపరచి, వడిపించింది ప్రధానంగా కమ్యూనిస్టుపార్టీ అని ప్రతిఘటనోద్యమంలో పాల్గొన్న - తోడ్పడిన - ఆదేశాల ప్రజలందరికీ స్పష్టంగా తెలిసిన విషయమే. కమ్యూనిస్టుపార్టీలు సాగించిన పోరాటాన్ని ప్రజలందరూ ప్రశంసించారు. యుద్ధసమయంలో, ఆదేశాల్లో సోషలిస్టుపార్టీలు దాదాపు పనిచేయడమే పూర్తిగా

మానివేసి విదేశాల్లో ఉన్న రాజకీయ గ్రూపులతో కలిసి ముఠాలు కట్టడంలో నిమగ్నమయ్యాయి. ఫ్రాన్సులోనూ, తదితర దేశాల్లోనూ ఉన్న సోషలిస్టుముఖ్యులు పెట్టుబడిదారులతోనూ, అభివృద్ధి నిరోధకులతోనూ చేతులు కలిపి నాజీ ఏజెంట్లుగా తయారయ్యారు. కాని నిజాయితీగల సామాన్య సోషలిస్టు సభ్యులూ, సోషలిస్టు పార్టీలో యోగ్యులైన కార్యకర్తలూ, కమ్యూనిస్టులతో కలిసి మాతృభూమి స్వాతంత్ర్యం కోసం పోరాడారు.

సోవియట్ యూనియన్‌తో ఐక్యత కావాలని హృదయ పూర్వకంగా వాంఛించే కమ్యూనిస్టులూ, అతివాద సోషలిస్టులూ అసలు పరీక్ష వచ్చినప్పుడు తమకర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించి కృతకృత్యు లయ్యారు. తమదేశ గౌరవ ప్రతిష్ఠలను కాపాడారు.

నాజీ దాస్యంనుంచి విముక్తి చెందిన తర్వాత కమ్యూనిస్టులతో కలిసి పనిచేయాలని ఫ్రెంచి సోషలిస్టుపార్టీసభ్యుల్లో తీవ్రమైన ఉత్కంఠ బయలుదేరింది. తత్ఫలితంగా 1945 నవంబరులో జరిగిన ఫ్రెంచి సోషలిస్టుపార్టీ సమావేశంలో మితవాదపక్షం అనేక ప్రతిబంధకాలు కలిగించినా లెక్కచేయకుండా కమ్యూనిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీలు కలిసి ఒకే పార్టీగా ఏర్పడాలని తీర్మానించడం జరిగింది. ఐక్య కమిటీని ఎన్నుకోవడంలోనయినా ఉభయపార్టీలమధ్య ఐక్యత సాగినట్లయితే జనరల్ ఎన్నికల్లో ఈ ఐక్య పార్టీకే అత్యధిక మెజారిటీ లభించి ఉండేది. ఫ్రాన్సులో నిజమైన ప్రజాస్వామ్యం నెలకొనేది. కాని ఈ ఐక్యత రాకుండా ఉండేందుకు ఫ్రెంచి ఆర్థికవిధానాన్ని అంతా తమ గుప్పెట్లో పెట్టుకున్న 200 పెట్టుబడిదారీ కుటుంబాలు తీవ్రంగా కృషిచేశాయి. కమ్యూనిస్టులతో సోషలిస్టులు కలవకుండా ఉండేందుకు తమ శక్తివంతా ధారపోశాయి. ఏ విధంగానయినాసరే కార్మికోద్యమాన్ని చీల్చి బలహీనం చెయ్యడమే గుత్తపెట్టుబడిదారులకు కావలసింది. గుత్త పెట్టుబడిదారుల కోరిక నెరవేర్చడానికి లియోం బ్లుం నాయకత్వాన మితవాద సోషలిస్టులు తీవ్రంగా ప్రయత్నించారు. ప్రపంచ అభివృద్ధి నిరోధకులంతా వీరి వెన్ను కాశారు. ఇందులో ముఖ్యంగా అమెరికా బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ప్రధానపాత్ర నిర్వహించారు. ఫ్రెంచి సోషలిస్టు పార్టీపై ఒత్తిడి తేవడానికి ట్రాన్స్‌పోర్టు హౌస్ (బ్రిటిషు లేబరుపార్టీ ప్రధాన కార్యాలయం) ప్రతినిధులు ప్యారిస్‌కు అనేకసార్లు రాకపోకలు సాగించారు.

చివరకు ఎలాగయితేం గుత్త పెట్టుబడిదారుల కోరిక నెరవేరింది. కమ్యూనిస్టుపార్టీతో సహకరించడానికి సోషలిస్టుపార్టీ అమోదించలేదు. ఫ్రాన్సులోని రెండువందల పెట్టుబడిదారీ కుటుంబాలు తమ అధికారానికి ముప్పు కలగకుండా తప్పించుకున్నాయి.

సోవియట్ యూనియన్‌తో కమ్యూనిస్టులు సహకరిస్తున్నారు కాబట్టి కమ్యూనిస్టులతో తాము సహకరించడం అసాధ్యమయిందని ఫ్రెంచి సోషలిస్టుపార్టీనాయకుడు బ్లుం ప్రకటనలపై ప్రకటనలు చేశాడు. ఫ్రెంచి కమ్యూనిస్టులు సోవియటు యూనియన్‌ను నిరసించే పక్షంలో కమ్యూనిస్టులతో కలిసి పనిచేయడానికి తమ కెట్టి అభ్యంతరంలేదనికూడా ఆ పెద్దమనిషి సెలవిచ్చాడు. ఇలాంటి తప్పుడు వ్యాఖ్యానాలద్వారా సోషలిజానికి తాను తలపెట్టిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవాలని ప్రయత్నించి తనకుతానే ద్రోహం - ఆత్మవంచన - చేసుకున్నాడు.

సోషలిజానికి పుట్టినిల్లు అయిన సోవియట్ యూనియన్‌ను ఒకవైపు తెగనాడుతూ సోషలిజంపట్ల భక్తి

విశ్వాసాలు కలిగి ఉండడం కేడర్కి అసంభవమైన విషయం. సోవియట్ భూమితో ఎప్పుడు నీవు సంబంధాలను తెంచుకున్నావో ప్రపంచాభివృద్ధి నిరోధక వర్గానికి వ్యతిరేకంగా సోషలిజాన్ని రక్షించడం కోసం సాగించే పోరాటంలో నీకు నమ్మకంగా సహాయం చేసేవాడంటూ ఎవడూ ఉండడు. సోవియట్ యూనియన్ ఆధ్వర్యాన నడుస్తోన్న ప్రజాస్వామిక శిబిరానికి ఎదురు తిరగడమంటే సోషలిజానికీ, ప్రజాస్వామికానికీ బద్ధశత్రువులైన సామ్రాజ్య వాదులకు తోడ్పడమే అవుతుంది.

మితవాద సోషలిస్టుల రెండు నాలుకల ధోరణి

ఇతర ఫ్రెంచి సోషలిస్టు లందరికంటె సోవియట్ యూనియన్ పట్ల రెండు నాలుకలతో వ్యవహరించే విధానం బ్లుంకు బాగా తెలుసు. ఈ విధంగా రెండు నాలుకలతో మాట్లాడడం వల్ల కార్మికుల్లో సోవియట్పై అసహ్యత కలిగించడంతోపాటు కార్మికోద్యమానికీ, సోషలిజానికీ బాగా ద్రోహం చేయవచ్చునని అతని ఉద్దేశం. ఫ్రెంచి కార్మిక ప్రజలకు వ్యతిరేకంగా సాగించే వర్గపోరాటంలో బ్లుం ఆధ్వర్యాన ఫ్రెంచి సోషలిస్టు పార్టీ అభివృద్ధి నిరోధక బూర్జువా వర్గం చేతుల్లో ఒక ప్రత్యేక ఆయుధంగా ఉపయోగిస్తూ ఉంది. జీతాలు కొద్దిగా పెంచాలని సమ్మె కట్టిన కార్మికులపై బడా పెట్టుబడిదారుల డబ్బు సంచుల్ని నింపడంకోసం ఫ్రెంచి సోషలిస్టు మంత్రులు దారుణమైన నిర్బంధ విధానం ప్రయోగిస్తూ ఉన్నారు. గతసంవత్సరం అకురాలు కాలంలోనూ, ఈసంవత్సరం జూన్ నెలలో క్లెర్మాంట్ - ఫెర్రాండ్ లోనూ కార్మికుల రక్తాన్ని కాలువలు కట్టించారు. ఇప్పుడున్న నిరంకుశాధికారాలన్నీ చాలవన్నట్లు ఇంకా తనకు కొత్తఅధికారాలు కావాలని బ్లుం పదేపదే శాసనసభ నర్థిస్తూ ఉన్నాడు. ఇందుకు డిగాల్ ముఠా, తదితర అభివృద్ధి నిరోధక వర్గాలు చంక లెగరేస్తూన్నాయి. ఇంకా కొద్దిగొప్ప మిగిలి ఉన్న బూర్జువా ప్రజాస్వామిక చిహ్నాలను కూడా మొదలంటూ తుడిచి వేయడానికి బ్లుం ప్రయత్నిస్తున్నందుకు హర్షాతిరేకాన్ని ప్రకటిస్తున్నాయి. అసలు అమెరికా సామ్రాజ్యవాదుల ప్లానులే బ్లుంకు కాళ్ళు తెచ్చిపెట్టాయి.

ఫ్రాన్సులోకల్లా ఎక్కువ పారిశ్రామిక సంపత్తికలిగిన ప్రదేశం అయిన లొరెయిన్ను 'పశ్చిమ జర్మనీ మండలం'లో కలిపివేయాలనే లండన్ నిర్ణయాలను బ్లుం పూర్తిగా సమర్థిస్తున్నాడు. "సమిష్టి ప్రయోజనం కోసం ఫ్రాన్సు తన అధికారాలను కొన్నిటిని త్యాగం చెయ్యాలి" అని కూడా అతను విరివిగా ప్రచారంచేయడం ప్రారంభించాడు.

ఫ్రాన్సుయొక్క సర్వస్వాతంత్ర్యాన్నీ, ఫ్రాన్సుయొక్క ఆర్థిక రాజకీయ స్వాధీనతనూ కాపాడడానికి ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ ఒక్కటే తీవ్రంగా కృషిచేస్తూ ఉంది. నాజీ ప్రమాదానికి ఫ్రాన్సు గురి ఐనప్పుడు ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ ఒక్కటే ఏవిధంగా ముందు ప్రతిఘటించి నిలిచిందో అదే విధంగా నేడు అమెరికా ప్రమాదం ఎదుర్కొంటూన్నప్పుడుకూడా ఒక్క కమ్యూనిస్టుపార్టీయే అమెరికా సామ్రాజ్యవాదుల కుట్రలను ప్రతిఘటిస్తూ, మాతృభూమి స్వాతంత్ర్యం కోసం

తీవ్రంగా పోరాడుతూ ఉంది. అలాంటి కమ్యూనిస్టుపార్టీనే బ్లూంలాంటి పెద్దలు దేశభక్తిలేని పార్టీ అని దుష్ప్రచారం చేస్తున్నారు. ఆనాడు ఫాసిస్టు జర్మనీ అడుగులకు మడుగులొగ్గినవాళ్ళే నేడు అమెరికా ఆజ్ఞలకు దాసోహం అంటున్నారు. తమ మాతృభూమి స్వాతంత్ర్యాన్ని అమెరికా గుత్తవ్యాపారులకు అమ్మివేస్తున్నారు.

ప్రపంచాధిపత్యంకోసం అర్రులు చాస్తోన్న అమెరికా సామ్రాజ్యవాదుల మెహర్బానీ కోసం ఫ్రెంచి సోషలిస్టుమంత్రులు సోవియట్‌కు వ్యతిరేకంగా 1947 నవంబరులో పోలీసుచర్యలుకూడా ప్రారంభించారు. అమెరికా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను సాధించిపెట్టడానికి అందరికంటె తామే ఎక్కువగా ఉపయోగిస్తామని మితవాద సోషలిస్టులు చక్కగా రుజువుచేసుకుంటున్నారు.

ప్రస్తుతం ఫాసిస్టు డీగాల్ ముఠాకే అమెరికా సామ్రాజ్యవాదులు ఎక్కువ ప్రోత్సాహమిస్తున్నా, సోషలిస్టులకంటె డిగాలేముఠా అయితేనే బాగా నమ్మినబంట్లులాగా పని చేస్తారని భావిస్తున్నా ఈ మితవాద సోషలిస్టులు చేసే సేవనుకూడా ఒకవైపున వాళ్ళు స్వీకరిస్తూనే ఉన్నారు. ఫ్రెంచి సోషలిస్టు పార్టీకి ముందుముందు ఇంకా ఏగతి పట్టనున్నదో ఎవరికీ తెలియదు. కాని గత రెండు మూడు సంవత్సరాల్లో కార్మికుల విశ్వాసాన్ని మాత్రం పోగొట్టుకున్నదని అందరికీ తెలిసిన విషయమే.

ఫ్రెంచి సోషలిస్టుపార్టీనాయకులవలంబించిన సోవియట్ వ్యతిరేక కమ్యూనిస్టు వ్యతిరేక పంథా ఫలితంగా ఆ పార్టీ ఇదివరకే కావలసినంత నష్టపడింది. ఎన్నికల్లో ప్రజాసామాన్యంయొక్క విశ్వాసాన్ని కోల్పోయింది. సోషలిస్ట్ పార్టీలోని సాధారణ సభ్యులు చాలామంది ఇదివరకే ఆ పార్టీకి ఒక సలాంకొట్టి ఆ పార్టీనుంచి బైటికి వెళ్ళిపొయ్యారు.

ఇందుకు భిన్నంగా ఫ్రెంచి కమ్యూనిస్ట్‌పార్టీ కార్మిక ప్రజాబాహుళ్యంయొక్క విశ్వాసాన్ని చూరగొన్నది. ఫ్రెంచికార్మిక ప్రజల్లో చాలా ప్రధానమైన స్థానాన్ని సంపాదించుకో గలిగింది. అనేక ప్రతిబంధకాలు, అనేక కష్టాలు ఎదుర్కొంటున్నా లెక్కచేయకుండా సమధికోత్సాహంతో పనిచేస్తూ ఉంది. సోషలిజం అనే మహదాశయంకోసం సాగించే పోరాటంలో అనేక కష్టాల్ని ఎదుర్కోవలసి వస్తుందని కమ్యూనిస్టుపార్టీకి స్పష్టంగా తెలుసు.

తమకు సోవియట్‌పట్ల ఉన్న శ్రద్ధాభక్తులను అభివృద్ధి నిరోధక పెట్టుబడిదారీ వర్గంయొక్క ప్రతినిధులెవరూ మరోవైపు మళ్ళించగలగడం అసంభవమని ఫ్రెంచి కార్మికప్రజా బాహుళ్యం స్పష్టంగా తమ దృఢనిశ్చయాన్ని ప్రకటించింది.

బ్రిటిష్ లేబరుపార్టీ నిజస్వరూపం

ఇక బ్రిటిష్ లేబరుపార్టీ సంగతి చూద్దాం. బ్రిటిష్ లేబరుపార్టీ ఒక్కటే యూరప్‌లో నిజమైన కార్మికపార్టీ అని ఆపార్టీవాళ్లు చెప్పుతుంటారు. బ్రిటిష్ సోవియట్ సొసైటీలో చేరిన వారినందరినీ బ్రిటిష్ లేబరుపార్టీ బైటికి వెళ్ళగొడుతూ ఉంది. ఈ ఒక్క విషయాన్నిబట్టే సోవియట్ పట్ల ఈపార్టీ ఎట్టివైఖరి నవలంబిస్తూ ఉందో తేటతెల్లమవుతుంది. లేబరుపార్టీ

నాయకులు యుద్ధకాలంలోమాత్రం సోవియట్ వ్యతిరేక ప్రచారాన్ని విరమించుకున్నారు.

అక్షోజుల్లో చర్చిల్ కూడా ఆదే వైఖరి నవలంబించాడు. కాని సోవియట్ యూనియన్‌ను బలహీన పరచడానికి చర్చిల్ వేసిన రహస్యప్లానుల్లోనూ, రెండో రంగాన్ని తెరవ కుండా ఆలస్యం చేయడంలోనూ, చర్చిల్ మంత్రివర్గంలో సభ్యులుగా ఉన్న లేబరుపార్టీ నాయకులుకూడా సమాన భాగస్వాములే; రెండో రంగం వెంటనే తెరవాలనే ఆందోళనలో పాల్గొన్న లేబరుపార్టీ సభ్యులపై క్రమశిక్షణకు విరుద్ధమంటూ తీవ్రమైన చర్య తీసుకోబడింది.

యుద్ధానంతరం, 1945 లో పార్లమెంటు ఎన్నికలు జరిగిన తర్వాత, లేబరుపార్టీయే ప్రభుత్వంలోకి వచ్చింది. అప్పటినుంచీ సోవియట్ యూనియన్ పట్ల వ్యతిరేక దృక్పథం అవలంబించడంలో కరుడుగట్టిన సామ్రాజ్య వాదులనుకూడా లేబరుపార్టీ తలదన్నింది.

బ్రిటిష్ లేబరుపార్టీ అవలంబించే విదేశాంగనీతితో తన కట్టి అభ్యంతరంగానీ, భేదాభిప్రాయంగానీ లేదని చర్చిల్ ప్రకటించాడు. ఈ 'విజయా'న్ని చూచి ఇక తమ పదవులకెట్టి ప్రమాదం లేదని లేబరుపార్టీ నాయకులు మురిసిపోతున్నారు. ఔను ! అంతా అనుకున్నట్లే జరిగిపోయింది.

'సోవియట్ యూనియన్‌తో సన్నిహిత సంబంధాలు పెట్టుకుంటాం.' అని ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానా లన్నిటినీ బుట్ట దాఖలు చేశారు. సోవియట్ యూనియన్‌కూ, నూతన ప్రజాస్వామిక దేశాలకూ వ్యతిరేకంగా అమెరికాతో కలిసి ఒక దురాక్రమణ కూటమిని నిర్మించుటకు పూనుకున్నారు. అమెరికాతో కలిసి అక్రమంగా నూతన ప్రజాస్వామిక దేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో కొద్దిమంది అభివృద్ధినిరోధక కుట్రదారుల లాభాలకోసం జోక్యం కలిగించుకున్నారు. ఒత్తిడి తెచ్చారు. ఫాసిస్టుసైన్యాన్నిపూర్తిగా రద్దుచేసి ప్రజాస్వామిక సూత్రాలపై జర్మనీని పునర్నిర్మించాలి అనే యాల్టా, పోట్స్‌డాం ఒడంబడికలను అమెరికాతో కలసి ఉల్లంఘించారు. యూరప్‌లో తన అధికారాన్ని విస్తరించుకోడానికి అమెరికా వేసే ప్లానుల్లో, చేసే యుద్ధప్రచారంలో బ్రిటిషు లేబరు ప్రభుత్వంకూడా మనస్ఫూర్తిగా తన సహాయాన్ని అందజేస్తూ ఉంది.

బెవిన్, అట్లీలు అవలంబించిన సోవియట్ వ్యతిరేక పంథాను చర్చిల్ పదేపదే అభినందించాడు. అమెరికా పత్రికలుకూడా బెవిన్,అట్లీలకు హారతులు బట్టాయి. 1947 వసంతకాలంలో అమెరికా అభ్యుదయ ప్రజాస్వామిక ఉద్యమానికి నాయకుడైన హెన్రీ వాలెస్ బ్రిటన్‌లో పర్యటన చేస్తూ ఇచ్చిన ఉపన్యాసాలను లేబరు నాయకులు ఖండించారు. ట్రూమన్ విధానాన్ని బలపరచారు. ట్రాన్స్‌పోర్టు హౌస్ (లేబరుపార్టీ ప్రధాన కార్యాలయం) ప్రతినిధులు వాలెస్ ప్రతినిధులను కలుసుకొని కమ్యూనిస్టు పాలసీని ప్రతిఘటించడానికి కలిసి పనిచేద్దామని ఒక అప్రతిష్ఠ సూచననుకూడా చేయడం ముఖ్యంగా గమనించవలసిన విషయం. లేబర్‌పార్టీ ప్రతినిధుల సూచనను వాలెస్

ప్రతినిధులు పూర్తిగా నిరాకరించి వేశారు.

లేబరుమంత్రులు లవలంబించే విదేశాంగవిధానం సామ్రాజ్య వాదులకు కావలసిందంతా చక్కగాచేసి పెడుతుందని స్పష్టంగా తేలిపోతోంది. సోవియట్ వ్యతిరేక దృక్పథాన్ని ప్రదర్శించడంలో మరే టోరీ సభ్యుడూ ఇంతకంటె ఇక మించిపోయేదేమీలేదు. టోరీ పాలసీనే లేబరు ప్రభుత్వం నూటికి నూరు వంతులూ ఆచరిస్తూఉంది. మాటల్లో ఉభయులకూ భేదమున్నా చేతల్లో మాత్రం ఇద్దరూ చేసేదీ ఒక్కటే.

అయితే ఇందులో గమనించ వలసిన ఒక ముఖ్యమైన విషయం ఉంది. సోవియట్ యూనియన్‌తో సహకారం అవసరం అంటూనే సోవియట్‌పై విషప్రచారం సాగించే వాళ్లు మనకు చిరపరిచితులే. లేబరుపార్టీ మాత్రం ఇందుకు భిన్నమైన మరోపద్ధతిని కనిపెట్టింది. ఈ లేబరు నాయకులు మాటల్లో ఎల్లప్పుడూ సోవియట్‌ను బలపరుస్తూ చేతల్లో మాత్రమే వ్యతిరేకిస్తూ ఉంటారనుకోడం పొరపాటు. లేబరుపార్టీ నాయకులు ఇంతకంటె ఇంకా పెద్దమోసమే చేస్తున్నారు. లేబరుపార్టీ నాయకులు ఆచరణలో ఎప్పుడూ సోవియట్‌కు వ్యతిరేకులే. ఇకమాటల్లో నంటారా? మాటల్లో వాళ్ళు ఒకేసారి ఒకే సమయంలో అనుకూలురూ ప్రతికూలురూకూడా.

అట్లీ, బెవిన్, మారిసన్‌లాంటి నాయకుల ఉపన్యాసాలను పరికిస్తే ఈవిషయం స్పష్టంగా తేలిపోతుంది. వాళ్ళ ఉపన్యాసాలన్నీ ఒకే ధోరణిలో నడుస్తాయి. సోవియట్‌తో సహకరించాలని మేము మనస్ఫూర్తిగా భావిస్తున్నా మనీ, సోవియట్ ప్రతినిధులతో సహకరించడమూ, ఒడంబడికె షరతులు కుదుర్చుకోడం అసంభవంగా ఉందనీ వారు తమ ఉపన్యాసాలలో సెలవిస్తారు. ఏం? ఎందువల్ల? అనేటప్పటికి వాళ్ళ గొంతుక పట్టుకుంటుంది. దీనికి సంజాయిషీ చెప్పేందుకు ఎంతో నటన చేయవలసివస్తుంది. విభేదా లేవో ఉన్నాయంటూ ఏదో సంజాయిషీ చెప్తూ సోవియట్‌పై చేసే నిందలకూ, చేసే విషప్రచారానికీ ఆ కామన్సుసభ గోడలుకూడా సిగ్గుతో తలవంచుకోవలసి వస్తుంది. ఇక ఈ తిట్లపురాణం అంతా ముగిసినతర్వాత "సోవియట్ కమ్యూనిస్టులు అలా (కమ్యూనిస్టుల్లాగా) ఉండకుండా ఉంటే ఎంత బాగుండును!" అనే వాక్యాలతో జాలిగొలిపే మాటలతో వాళ్ళ ఉపన్యాసాలు అంతమవుతాయి.

లేబరునాయకులు సాధారణంగా ఇచ్చే ఏదైనా ఒక సోవియట్ వ్యతిరేక ఉపన్యాసాన్ని తీసుకొనిచూస్తే అందులో రెండు వంతులు సోవియట్‌నుగురించిన సామాన్య విషయాలూ పన్నెండువంతులు సోవియట్ మీద దుష్ప్రచారం కనిపిస్తుంది. ఇది కేవలం తమాషాగా చెప్పినవిషయంకాదు. లేబరు నాయకులిచ్చే ఉపన్యాసాలే అసలు తమాషాకోసం ఇచ్చేవికావు. సోవియట్ మీద అసహ్యత కలిగించడానికే ఆ ఉపన్యాసాలు ఉద్దేశించబడ్డాయి. బ్రిటన్‌లో నేడు అనేకమంది కార్మికులూ, కార్మికసంఘాల కార్యకర్తలూ, అలాంటి ఉపన్యాసాలను అసహ్యించుకోకుండా, వినగలుగుతున్నారంటే అది నవ్వదగినవిషయంకాదు, గౌరవనీయమైన విషయంకాదు. ఆనాయకులిచ్చే ఉపన్యాసాల్లో ఏదినిజమో, ఏది అబద్ధమో ఆ కార్మికులకు తెలియదు. ప్రస్తుత అంతర్జాతీయ రాజకీయాలను గురించి వారికేమీ తెలియకపోవడమే - వారు తెలుసుకోకపోవడమే - ఇందుకు కారణం.

లేబరుపార్టీ నాయకులు ఇచ్చే ఉపన్యాసాల్లో సత్యాసత్యాలను తెలుసుకోవాలంటే

అసలు నిజపరిస్థితులను గురించి తెలుసుకోడం అవసరం. లేబరు మంత్రులు మాటల్లో ఏమి చెప్పినా సోవియట్‌కూ, నూతన ప్రజాస్వామిక దేశాలకూ వ్యతిరేకంగా ఒక అంతర్జాతీయ సైనిక - రాజకీయ కూటమిని నిర్మించడానికి వారు కృషి సల్పుతున్నారని వాస్తవిక పరిస్థితులే రుజువు చేస్తున్నాయి. చర్చిల్ తలపెట్టిన పశ్చిమ యూరప్ దేశాల సైనిక సంధితో తమ కెట్టి సంబంధం లేదని లేబరు పార్టీనాయకులు 1946లో 1947లో అత్యంత విస్పష్టంగా ప్రకటించినా, అలాంటి సంధి నేడు అధికార రీత్యా చేసుకోబడి మన కండ్లముందు ప్రత్యక్షంగా కనిపిస్తోంది. ఈ సైనికసంధిలో చేరడానికి తటపటాయిస్తున్న స్కాండినేవియన్ (నార్వే, స్వీడెన్, డెన్మార్క్) దేశాలపై బెవిన్ విపరీతంగా వత్తిడి తెస్తున్నాడు. జెకోస్లోవేకియా, హంగేరీలలో తమ కుట్రలు సమూలంగా భగ్నమైపోయినందుకు బెవిన్ మరి ఉగ్రుడై పోతున్నాడు. పోతే ఇక ఇటలీలోని డిగాస్పరీ ప్రభుత్వం మాత్రం సోవియట్‌తో చేసుకున్న శాంతి ఒడంబడికలకు ఉద్వాసన చెప్పి అమెరికా చిత్తప్రకారం నడుచుకోవడానికి తాను 'సిద్ధం సుమతీ' అంటుంది. సామ్రాజ్యవాదులు జర్మనీని మళ్ళీ మిలటరీమయంచేసి, ఇతర భాగాలతో దానికెట్టి సంబంధం ఉండకుండా తెగగొట్టి మార్షల్ ప్లానుకు దాన్నొక ప్రధానమైన కీలక స్థానంగా తయారు చేస్తున్నారు. జర్మనీలో మళ్ళీ ఫ్యూహరర్ (హిట్లరు నియంత)గా వ్యవహరించే అధికారం ఒక జేబునిండా అటంబాంబులు, మరో జేబునిండా డాలర్లూ ఉన్న అమెరికాకోసం సురక్షితంగా అట్టిపెట్టబడింది.

బ్రిటిష్ అమెరికా సామ్రాజ్యవాదులుచేసే ఈ ప్రయత్నాలన్నీ యాంటి-కొమింటర్న్-బ్లాక్‌ను (కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ వ్యతిరేక కూటమి) మరోరూపంలో పునరుద్ధరించడానికే అని స్పష్టంచేయడంలేదా? ఇవన్నీ శాంతికి ఉపకరించే సాధనాలు కావనీ యుద్ధానికి ఉపయోగించే సాధనాలనీ రుజువుకావడం లేదా? కార్మికోద్యమాన్ని చీల్చడం, ప్రభుత్వాధికారంనుంచి కమ్యూనిస్టులను తొలగించడానికి కుట్రపన్నడం, సోషల్ డెమొక్రాటిక్ పార్టీల్లో అతివాదపక్షాలను అణచివేయడం, అభివృద్ధినిరోధక పార్టీలతో మితవాద సోషలిస్టులు ఏకంకావడానికి ఒత్తిడిచేయడం జర్మనీ, ఆస్ట్రియాదేశాలను నాజీనిర్ముక్తంచేసే కార్యక్రమాన్ని విచ్ఛిన్నంచేయడం, వగైరా పనుల్లో బ్రిటిషు లేబరు ప్రభుత్వం ఎందుకంత శ్రద్ధ తీసుకుంటుందో, యూరోప్ దేశాల్లోని అభివృద్ధి నిరోధకవర్గాలను ఎందుకంతగా బలపరుస్తూ ఉందో వాటి ఉద్దేశమేమిటో స్పష్టంగా తెలియడంల్లేదా? సామ్రాజ్యవాదులతో సహకరించే వివిధదేశాల్లో విడివిడిగా ఉన్న అభివృద్ధి నిరోధకశక్తులన్నిటినీ సంఘటితపరచడంలోనే తమ కవసరమయిన కీలకశక్తి ఉందని పశ్చిమ యూరప్ దేశాలను ఒక కూటమిగా తయారు చేసే లేబరుపార్టీ నాయకులకు తెలుసు.

ఈప్లానులన్నీ కొనసాగాలంటే ముందు తమఇల్లు చక్కబెట్టుకోవడం-వెనకభాగాన్ని-బలపరచుకోవడం అవసరమని లేబరుపార్టీ నాయకులు భావించారు. తమ వెనకభాగంలోనే తమకు సరియైన రక్షణలేదనే ఉద్దేశంతో అమెరికాలో ట్రూమన్ ప్రభుత్వం లాగే బ్రిటిష్ లేబరుప్రభుత్వం కూడా ఆఫీసుల్లో పనిచేసే కమ్యూనిస్టులనూ, వారి 'అనుయాయు'లనూ - ఒక్కమాటలో చెప్పాలంటే ప్రభుత్వ పాలసీతో ఏకీభవించనివారి నందరినీ ఉద్యోగాలనుంచి తొలగించివేయాలని నిర్ణయించింది. ఈవిధంగా డిస్మిస్ చేయడానికి వారుచేసిన నేర

మేమిటి? లేబరు ప్రభుత్వాన్ని విమర్శించడం, అమెరికా అవలంబించే ప్రస్తుతవిధానం పైతమ శ్రద్ధాభక్తులు ప్రకటించక పోవడం, వారుచేసిన 'మహానేరం'. లేబరు నాయకులు మొన్నటిదాకా ఏయే తప్పులను విమర్శించారో ఆ తప్పులనే ఇప్పుడు వీరు విమర్శించడం లేబరు నాయకుల దృష్టిలో మహాపరాధమైపోయింది. ఔనుమరి! గుమ్మడికాయల దొంగ ఎవరంటే బుజాలు తడుముకున్నట్లు లేబరునాయకులు తమ నీడనుచూచి తామే భయపడుతున్నారు.

కమ్యూనిస్టులనే పేరుతో కొందరిని ఉద్యోగాలనుంచి తీసివేయడం బ్రిటన్‌లో జరగలేదా? జరిగిందని జగద్విదితమే. కాని ఇందులో ఉన్న ప్రాముఖ్యతను బ్రిటిషు కార్మిక ప్రజలు గుర్తించారా? రాజకీయంగా చైతన్యం గల కొందరు స్త్రీ పురుషులు గుర్తించినమాట వాస్తవమే. కాని వారు సంఖ్యలో కొద్దిమందిమాత్రమే.

లేబరు ప్రభుత్వం అవలంబిండిన ఈచర్యను డొగ్లస్ గోల్డ్‌రింగ్ అనే బ్రిటిష్ రచయిత ఇలా ఖండించాడు.

"ట్రూమన్ సిద్ధాంత ప్రకారమే ఈచర్య తీసుకోబడుతూ ఉంది. దీన్ని బట్టిచూస్తే నూతన ప్రజాస్వామిక దేశాలపై యుద్ధం చేయడానికే సిద్ధాంతరీత్యా నిర్ణయించబడిందని తెలుస్తోంది"

యుద్ధనిర్ణయం జరిగిందో లేదో మనకు తెలియదు. కాని దీన్నిబట్టి బ్రిటన్‌లో ఉన్న అభ్యుదయకాముకులు నూతన యుద్ధప్రేరేపకుల ప్రయత్నాలను తమ సర్వస్వంధారవోసిఅయినా సరే నిరోధించ దలచుకున్నారనీ, నేటి పరిస్థితుల్లో తమ కర్తవ్యమేమిటో గుర్తిస్తున్నారనీ స్పష్టమవుతోంది.

బ్రిటిష్ కార్మిక వర్గమే యుద్ధప్రయత్నాలను అరికట్టగలదు

అయితే బ్రిటన్‌లో యుద్ధప్రయత్నాలను అరికట్టగలిగేదెవరు? బ్రిటన్‌లో అలాంటిశక్తి ఉందా? ఉంది. బ్రిటిష్ ప్రజల్లో అత్యధికశక్తిసంపన్నమైన కార్మికవర్గమే యుద్ధప్రేరేపకుల ఆటల నరికట్టగలుగుతుంది. నూతనయుద్ధం రావడంవల్ల కార్మికవర్గానికి ఒరిగే దేమీలేదు. కాంతిని కాపాడడమే కార్మికవర్గానికి శ్రేయస్కరమైనవిషయం. నేటి పరిస్థితులయొక్క తీవ్రతను కార్మికవర్గం గుర్తించలేని పక్షంలో గానీ, పెరిగిపోతూఉన్న యుద్ధప్రమాదంపట్ల ఉపేక్షాభావం వహించడంవల్లగానీ, కాంతినో, యుద్ధాన్నో నిర్ణయించే బాధ్యత లేబరుమంత్రులకు వప్పగిస్తేగానీ, మరో దారుణయుద్ధం, రక్తప్రవాహం తప్పదు. ఆయుద్ధానికి కార్మికవర్గం గురికాకతప్పదు. యుద్ధోన్మాదుల కుటిల ప్రయత్నాలను బ్రిటిష్ కార్మికవర్గం ఒకకంట కనిపెడుతూ ఎప్పటికప్పుడు వారి ఎత్తులను భగ్నంజేస్తూఉంటే కాంతిరక్షణలో బ్రిటిషు కార్మికవర్గం నిస్సందేహంగా ప్రధానపాత్ర వహిస్తుంది.

బ్రిటిష్ దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నా వాటిని లెక్కచేయకుండా అమెరికాయుద్ధాన్ని ప్రారంభిస్తుందనీ, ఆయుద్ధంలోకి బ్రిటన్‌ను కూడా ఈడుస్తుందనీ కొందరుభావిస్తున్నారు.

ఆర్థర్ కాల్డర్ - మార్షల్ అనే రచయిత ఇటీవల తన అభిప్రాయాన్ని ఇలా ప్రకటించాడు.

"మనకు మిత్రులైన సోషలిస్టు దేశాలకు వ్యతిరేకంగా యుద్ధంలోకి మనల నీడుస్తాం అని బెదిరిస్తోన్న ఒక విదేశీ పెట్టుబడిదారీ ప్రభుత్వానికి లేబరు నాయకులు మనదేశాన్ని అమ్మివేస్తున్నారు."

అమెరికాలో పలుకుబడిగల కొందరు కుబేరులకూ, సైన్యాధిపతులకూ, సామ్రాజ్య విస్తరణా కాంక్షతో కండ్లు నెత్తికొచ్చిన మాట వాస్తవమే. సాంఘికాభివృద్ధి పేరు చెప్పితేనే చాలు వాళ్ళ బుర్రలు పనిచేయకుండా ఆగిపోతున్నాయి. దురాక్రమణ, ప్రపంచ యుద్ధం, లాంటి సాహస కృత్యాలతో వాళ్ళు హిట్లరు అడుగుజాడలనే అనుసరిస్తూ ఉన్నారు. కాని బూర్జువా దేశాల్లో ఉన్న కార్మిక ప్రజాసామాన్యం - బ్రిటిషు కార్మికులతో సహా - యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నారని తెలిసినప్పుడు అమెరికా మరో ప్రపంచ యుద్ధానికి తలపడడం అంతగా సాధ్యమయ్యే పనిగాదు.

బ్రిటన్‌లోని యుద్ధ వ్యతిరేకులు

బ్రిటిష్ కార్మిక ప్రజల్లో యుద్ధానికి వ్యతిరేకంగా తగిన రాజకీయ చైతన్యం కలిగించడంపైనా, యుద్ధ వ్యతిరేక కార్యాచరణలో బ్రిటిష్ కార్మిక ప్రజలను కార్యోన్ముఖులుగా చేయడంపైనా శాంతిరక్షణ ప్రధానంగా ఆధారపడి ఉంటుంది. బ్రిటన్ - అమెరికాల మధ్య పరస్పర సైనిక సహకారం ఏపద్ధతుల మీద ఎంత వరకు జరుగుతుందో కూడా ఈనాడు అనేకమంది బ్రిటిషు కార్మికులకు సరిగా తెలియనే తెలియదు. బ్రిటన్ - అమెరికాల మధ్య జరిగే సైనిక సంధుల ఉద్దేశమేమిటో, వాటి ద్వారా తమకు లాభించేదేమిటో, లేక తాము ఎంతనష్ట పడవలసి వస్తుందో బ్రిటిషు కార్మిక వర్గం ఇంకా గుర్తించడంలేదు. కాబట్టి కార్మికుల్లో అందులోనూ ముఖ్యంగా సంఘటిత కార్మిక వర్గంలో తగినంత చైతన్యం కలిగించవలసి ఉంటుంది. మరో ప్రపంచ యుద్ధానికి సన్నాహం చేయడమంటే మానవజాతి చరిత్రలో క్షమింపరాని మరో మహాపరాధం చేయడమే అని వారిచే గుర్తింపచేయవలసి ఉంటుంది.

యుద్ధ సమస్యను కేవలం అట్లీ బెవిన్ లాంటి లేబరు నాయకుల పనికే పరిమితం చేయడం, శాంతి కోసం గ్రుడ్డి తనంగా వారిపైనే ఆధారపడడం ఎట్టి పరిస్థితుల్లోనూ పనికిరాదు. వారంతా ఇదివరకే యుద్ధానికి సన్నద్ధమయ్యే ఉన్నారు. కార్మికవర్గ శ్రేయస్సుకు ఎప్పుడో ఉద్వాసన చెప్పి పెట్టుబడిదారీ వర్గ ప్రయోజనాలను రక్షించడానికి వాళ్ళు ఆరాటపడుతున్నారు. ఆంగ్లో - సోవియట్ సంబంధాలు నెలకొనాలని పైకి చెప్పుతూనే ఆచరణలో అందుకు పూర్తి విరుద్ధంగా నడుస్తూ ఉన్నారు. అసలు సోవియట్ యూనియన్ అంటేనే వాళ్ళకసహ్యం. యూరప్ అంతా ఐక్యంగా ఉండాలనీ, పాశ్చాత్య నాగరికతకు (అంటే పెట్టుబడిదారీ విధానానికి) యూరప్ పెట్టని కోటలాగా ఉండాలనీ బెవిన్ తన మనోగత భావాన్ని స్పష్టంగా వెల్లడించాడు. యూరప్‌లో ఉన్న రెండు విధానాలూ - పెట్టుబడిదారీ విధానం, సోషలిస్టు విధానం - శాంతియుతంగా కలిసి ఉండేందుకు కృషిచేయడమే ప్రతి ప్రధాన ప్రభుత్వం యొక్క కర్తవ్యమై ఉన్న ఈసమయంలో బెవిన్ ఆవిధంగా ప్రకటించడమంటే అర్థమేమిటి? 'ఐక్యయూరప్'ను నిర్మించడానికీ, ఆ ఐక్య యూరప్‌లో తమ 'నూతన విధానాన్ని' నెలకొల్పడానికీ ఇదివరకే ప్రయత్నించి విఫలులైన పెద్దలనే బెవిన్ లాంటి వాళ్ళు అనుసరించ గోరుతున్నారనీ,

వాళ్ళకంటె ఇంకా రెండడుగులు ముందువేయ డానికి ప్రయత్నిస్తున్నారనీ తేటతెల్లమౌతుంది.

శాంతికి మహోపద్రవాన్ని కలిగించే బెవిన్ అట్లీల విదేశాంగవిధానాన్ని బ్రిటిషు కార్మికులూ, కార్మికసంఘాలూ ప్రతిఘటించి ఓడించగలవా? కొందరు మితవాద లేబరు నాయకులు లేబరుపార్టీ యంత్రాన్నీ, ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్‌నీ, కొన్ని ప్రత్యేక సంఘాలనూ, తమగుప్పెట్లో అట్టిపెట్టుకున్నారు. ఈ అవకాశంతో వాళ్లు వార్షికమహాసభల్లో అతివాదులను ఓడించ గలుగుతున్నారు. లేబరుపార్టీనుంచి అతివాదులను బైటికి వెళ్ళగొట్టగలుగుతున్నారు. దీని ఫలితంగా అతివాదులు కొందరు నిరుత్సాహపడిపోయి చేతులు ముడుచుకొని కూర్చోవడం జరుగుతోంది. లేబరుమంత్రులు చేసే సామ్రాజ్యవాద ప్లానులను బ్రిటిషు కార్మికవర్గం నిరోధించగలదనే విశ్వాసం వారికి లేదు.

కాని ఈవిధంగా నిరుత్సాహపడడానికి తగిన కారణా లేమీ లేవు. బాల్యావస్థలోవున్న సోవియట్ యూనియన్‌ను నిర్మూలించడానికి 14 ప్రభుత్వాలను సంఘటితపరుస్తోన్న ఆనాటి యుద్ధశాఖామంత్రి చర్చిల్‌యొక్క ప్లానులను 1919 లో బ్రిటిషు కార్మికవర్గం నిరోధించ గలగలేదా? ఆనాడు కార్మికులు చేసిన ప్రచండమైన ఆందోళనకు తట్టుకోలేక రామ్సే మెక్డొనాల్డ్, బెవిన్‌లాంటివాళ్ళు కూడా కార్మికులతో కలసి సోవియట్ యూనియన్ వ్యవహారాల్లో చర్చిల్ జోక్యంకలిగించుకోడానికి అసమ్మతి తెలియజేయవలసి రాలేదా? అప్పటికంటె ఇప్పుడు బ్రిటిషు కార్మిక వర్గం బలహీనపడిపోయిందా? లేదు. ముమ్మాటికీ లేదు. పైగా అప్పటికంటె ఇప్పుడే బ్రిటిషు కార్మికవర్గం ఇంకా ఎక్కువగా బలపడింది.

ఇక 1931లో జరిగిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోండి! మెక్డొనాల్డ్ కార్మికవర్గానికి ద్రోహం చేసినప్పుడు లేబరుపార్టీ సంఘాలు వెంటనే అతన్ని వ్యతిరేకించాయి. మెక్డొనాల్డ్‌ను తమ పార్టీనాయకునుగా గుర్తించ నిరాకరించాయి. నూతన యుద్ధప్రేరేపకులైన ఈ నాటి లేబరు మంత్రుల చేష్టలు మెక్డొనాల్డ్ చేష్టలకంటె, అతనుచేసిన ద్రోహంకంటె ఏమాత్రం తీసిపోవు.

యుద్ధానికి వ్యతిరేకించేవారు, సోవియట్ యూనియన్‌తో స్నేహపూర్వక సంబంధాలుండాలనేవారూ కార్మికులతో ఇంకా ఎక్కువ సన్నిహిత సంబంధం పెట్టుకొని ఈనాడు కార్మికులు నిర్వహించవలసిన కర్తవ్యమేమిటో వారిచే గుర్తింపజేయడానికి తీవ్రంగా కృషిచేయవలసి వుంటుంది. ఆ విధంగా కృషి చేసినప్పుడు బ్రిటిషు కార్మికవర్గం తప్పకుండా తన కర్తవ్యాన్ని నిర్వహిస్తుంది.

నూతన యుద్ధప్రేరేపకులు తమ గోయ్యిని తామే త్రవ్వుకుంటున్నారు

దురాక్రమణ తత్వపూరితమైన సామ్రాజ్యవాదం ఉన్నంతకాలం మానవజాతి యుద్ధాలకు గురికాదనే గ్యారంటీ యేమీ లేదు.

ప్రపంచ సామ్రాజ్యవాదం ఇదివరకే రెండు ప్రపంచయుద్ధాలను తెచ్చిపెట్టింది. రెండు ప్రపంచయుద్ధసమయాల్లోనూ మానవజాతితో

కొంతభాగం పెట్టుబడిదారీ బానిసబంధనాలను తెంచుకొని బైటపడింది. ఇక మూడో సారికూడా సామ్రాజ్యవాదుల దురాక్రమణను ప్రజలు అరికట్టలేకపోతే (మూడో ప్రపంచ యుద్ధంవస్తే) దానియొక్క ఫలితంకూడా మొదటి రెండుయుద్ధాల ఫలితానికి భిన్నంగా ఉంటుందనుకోడానికి ఆస్కార మేమీ లేదు.

పెట్టుబడిదారీ విధానాన్ని తొలగించి ఆస్థానంలో సోషలిజం ప్రవేశిస్తోన్న రోజులివి. సాంఘికాభివృద్ధికి సంబంధించిన పరిణామ సూత్రాలు వాటిపనిని అవి అనివార్యంగా చేస్తూనేఉంటాయి. పరిపక్వమైన సాంఘిక పురోగమనశక్తులను నాశనం చేసివేయాలనే ఉద్దేశంతో అభివృద్ధినిరోధకశక్తులు 'సర్వ వ్యాపితదాడి'ని చేయటం, తత్ఫలితంగా చారిత్రకపురోగమనం యింకా తీవ్రతరం కావడం మన అనుభవైకవేద్యమైన విషయమే.

రెండు శిబిరాల మధ్య నేడు ప్రపంచమంతటా ఒక సంఘర్షణ జరుగుతూ ఉంది. కాబట్టి ఈ సమయంలో 'మూడోశక్తి' అనే పేరుతో వ్యవహరించేవాళ్లు బురఖావేసుకున్న సామ్రాజ్యవాదుల ఏజెంట్లయినా అయి ఉండాలి లేక రాజకీయంగా వట్టి అజ్ఞానులైనా అయి ఉండాలి. నిజంగా రాజకీయంగానే వారు అజ్ఞానులయితే లేనిపోని భ్రమలు పెట్టుకొని, ఇతరుల మాయమాటలకు దారుణంగా బలి అయిపోయ్యాం అని వారు త్వరలోనే గుర్తిస్తారు.

సోషలిస్టు, ప్రజాస్వామిక సామ్రాజ్య వ్యతిరేక శిబిరం నేడు ఇదివరకన్నడూ లేనంత బలంగా ఉంది. ఆ శిబిరంతో సామ్రాజ్యవాదులు యుద్ధానికి తలపడడమంటే వాళ్ళ గోతులు వాళ్ళు తవ్వుకోడమే అవుతుంది. సామ్రాజ్యవాదుల కుట్రలకూ, సామ్రాజ్యవాద శిబిరం సాగించే యుద్ధానికి వ్యతిరేకంగా ప్రజల పోరాటానికి నాయకత్వం వహించేది ప్రపంచంలో అన్నిదేశాలకంటె అత్యధిక బల సంపన్నమైన సర్వజాతుల సౌభ్రాతృత్వానికీ సౌహార్దానికీ ప్రతినిధిఅయిన సోవియట్ యూనియన్ అనే విషయాన్ని నూతన యుద్ధ ప్రేరేపకులు గుర్తుంచుకోవలసి ఉంటుంది. అభ్యుదయ శక్తులన్నిటికీ సోవియట్ యూనియన్ ఒక ఆశాజ్యోతిగా వెలుగొందుతుంది. మరో యుద్ధంద్వారా తమ ప్రయోజనాలను సాధించుకోవాలని చూడడం కేవలం తలతిక్క తప్ప మరేమీ గాదు. నిజంగా అలాంటి మరోయుద్ధమే వస్తే పెట్టుబడిదారీ విధానంక్రింద అణచిపెట్టి ఉంచబడిన కోటానుకోట్ల ప్రజలముందు అది ఒకే ఒక ప్రశ్న నుంచుతుంది.

"మీరు సోవియట్ యూనియన్ కు అనుకూలురా? ప్రతికూలురా?"

నూతన ప్రజాస్వామికానికి మీరు అనుకూలురా? ప్రతికూలురా? వివిధ జాతుల సౌభ్రాతృత్వానికీ, శాంతికీ అనుకూలురా? ప్రతికూలురా? సోషలిజం కోసం, దోపిడీ విధానం నుంచి విముక్తి చెందడంకోసం మీరు పోరాడ దలచుకున్నారా? లేక పెట్టుబడిదారీ విధానంక్రింద ఇదే విధంగా బానిసలుగా పడిఉంటానికి పోరాడ దలచుకున్నారా?

ఈ ప్రశ్నలకు కోటానుకోట్ల ప్రజలిచ్చే సమాధానం విని ఎవరికాళ్లు గజగజలాడతాయో మనం చూస్తాం.

ఇప్పటికైనా మించిపోయిందిలేదు. యుద్ధం రాకుండా ఇప్పటికయినా అరికట్టవచ్చు. తమ కార్యాచరణద్వారా కార్మిక ప్రజలు యుద్ధాన్ని అరికట్టగలుగుదురు. ప్రపంచ కార్మికులందరూ ఎంత దృఢసంకల్పంతో యుద్ధోన్మాదుల నెదిరించి ప్రతిఘటిస్తారో, అంత త్వరగా సామ్రాజ్యవాదుల ప్లానులను భగ్నంచేయగలరు. మరో ప్రపంచయుద్ధం లేకుండానే సోషలిజంవైపు సమస్త మానవ జాతి పురోగమించగలదు.

(" న్యూ టైమ్స్ " నుండి 22-9-1948)

ప్రపంచ పెట్టుబడిదారీ విధానమంతా అతి తీవ్రమైన విప్లవ సంక్షోభానికి గురిఅవుతూ ఉంది. కాబట్టి ఈ విప్లవాన్ని జయప్రదంగా సఫలీకృతం చేసేందుకు విప్లవపార్టీలన్నీ తమకు తగినంత విజ్ఞానమూ, సంఘటనశక్తీ, పీడిత ప్రజానీకంతో అత్యంత సన్నిహిత సంబంధమూ, ఈ సంక్షోభాన్ని సక్రమంగా ఉపయోగించుకోగల నేర్పూ, దృఢ సంకల్పమూ ఉన్నాయని తమ ప్రత్యక్ష కార్యాచరణద్వారా నేడు 'రుజువు' చేసుకోవాలి.

— లెనిన్

పెట్టుబడిదారీ దేశాలకు ఒక సవాల్ !!!

సామ్యవాదవ్యవస్థ అమలులోవున్న దేశంలోనే, పెట్టుబడిదారులు, భూస్వాములు అంతరించి ప్రజలకు తమ భవిష్యత్తును తామే నిర్మించుకునే సంపూర్ణాధికారంవున్న దేశంలోనే, దోపిడీవర్గాలు పూర్తిగా నిర్మూలమైన కాలంలోనే, ఒక నిర్ణీత ప్లాను ప్రకారం ప్రకృతి స్వభావాన్నిమార్చే మహత్తరకార్యం సాధ్యమౌతుంది.

నిర్మాణయుతమైన సోవియట్ ఆర్థికవిధానం శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రజాభ్యుదయానికి వినియోగించడానికీ, దేశసౌభాగ్యాన్ని పెంపొందించటానికీ కృషి సల్పుతోంది. "ప్రవదా" పత్రిక వ్రాసినట్లు: వ్యవసాయకోత్పత్తి విధానానికి సోవియట్ విధానం అనేక కొత్త అవకాశాలు కల్పించింది. పెట్టుబడిదారీ విధానంలో ఇలాంటి సదవకాశం లభించడం అసంభవం.

ఒక నిర్ణీత కార్యక్రమం ప్రకారం ప్రకృతిని స్వాధీనం చేసుకోడం పెట్టుబడిదారీ విధానంలో జరగదు. దాని శక్తుల్ని వట్టిపోకుండా కాపాడటంకూడా అసాధ్యం. అమెరికా సంయుక్తరాష్ట్రాల్లో భూసారం నానాటికీ తగ్గిపోతున్నది. అక్కడ అడవుల్ని నరికివెయ్యడంవల్ల క్రమక్రమంగా భూమి సారహీనమై పర్రగా మారుతోంది.

ఇలాంటి పరిస్థితుల్లో, వ్యవసాయాభివృద్ధికి పెట్టుబడిదారీ విధానమే శ్రేయోదాయకమని మొరపెట్టే పెద్దల ప్రచారం పటాపంచలవుతోంది! సోవియట్ యూనియన్‌లో ఎడారిభూములూ, ఇసుకపర్రలూ, ఏవిధంగా బంగారుపండించే భూములుగా మారిపోతున్నాయో ప్రక్కపేజీలో ఉన్న వ్యాసం చదవండి!

ఇప్పుడు సోవియట్లు వేసిన ప్లానును ఏ పెట్టుబడిదారీ ప్రభుత్వాలయినా అమలు జరుప మనండి, చూదాం!"

ప్రకృతిశక్తులపై సోవియట్ సాధించిన : :
: : మహత్తర విజయం

30 కోట్ల ఎకరాల ఎడారి పంటభూమిగా మారుతోంది

[1948 అక్టోబరు 24 వ తేదీన సోవియట్ మంత్రివర్గమూ, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ ఒక బ్రహ్మాండమైన ప్రణాళికను ప్రకటించాయి. ప్రకృతి స్వభావాన్నే పూర్తిగా మార్చివేసే ఈ ప్లాను మానవ ప్రపంచాన్నే ఆశ్చర్య చకితుల్నిచేసింది.

వ్యవసాయానికి ప్రధాన శత్రువైన అనావృష్టిని అరికట్టడానికి ఏర్పరిచిన ఈ ప్లాను పూర్తిగా అమలుజరగడానికి 15 సంవత్సరాలు పడుతుంది. సోవియట్ యూనియన్‌లోని అత్యంత సారవంతమైన భూములకు కూడ, వ్యాపించే ఈ ప్లానును నిర్వహించడానికి 80 వేల సమిష్టివ్యవసాయ కేంద్రాలూ, లక్షలాది ప్రజలూ, పూనుకుంటారు. సోవియట్ దేశంలోని ప్రకృతి స్వభావాన్నే మార్చివేసే ఈ ప్లాను 30 కోట్ల ఎ క రా ల మే ర కు వ్యాపిస్తుంది.

ఇందులో అధికభాగం వచ్చే ఏడేండ్లలోనూ, ఇంకా ముఖ్యమైనవి 1950 లోపలనూ పూర్తిఅవుతాయి.

వ్యవసాయోత్పత్తిని ఇతోధికంగా అభివృద్ధిపరిచే ఈ ప్లాను సోవియట్ ప్రజలు సోషలిస్టు సమాజంనుంచి కమ్యూనిస్టు సమాజంలోకి పురోగమించడానికి చేస్తున్న మహత్తర కృషిని ఇంకా త్వరితంచేస్తుంది.

ప్రకృతిశక్తుల్ని స్వాధీనం చేసుకోడానికి మానవుడు జరిపే నిరంతర పోరాటచరిత్రలో ఇది ఒక ప్రధానఘట్టాన్ని సృష్టిస్తుంది.

నిత్యమూ కరువుకాటకాలతో, అతివృష్టి అనావృష్టులతో, ఆర్థిక బాధలతో క్రుంగిపోతున్న భారతప్రజలకు ఈప్లాను వింటేనే మహోత్సాహం కలుగుతుంది. మన సమాజాన్ని పీల్చి పిప్పిచేస్తున్న పెట్టుబడిదారుల, భూస్వాముల అధికారాన్ని తొలగించగలిగినప్పుడు, మనం కూడా ఇలాంటి మహత్తరమైన ప్లానులద్వారా ప్రకృతిని వశపరచుకొని మన దేశాన్ని సస్యశ్యామలం చేసుకోగలుగుతాం. మన జీవితాన్ని సుఖసౌభాగ్యాలతో నింపగలుగుతాం.]

సోవియట్ యూనియన్ ప్రకటించిన ఈ ప్లాను అందని మ్రానిపండ్లకు అర్రులు చాచడం వంటిది కాదు. ఆవేకమంది నిపుణులు ఇప్పటికే కృషి ప్రారంభించి, కొంతవరకు కృతార్థులైనారు. ప్రకృతి శక్తుల్ని మానవాధీనం చేసే ఈమహత్తర కార్యంలో, సమష్టి వ్యవసాయ క్షేత్రాల్లో పనిచేసే లక్షల కొలది రైతులు ఉత్సాహంతో పాల్గొంటున్నారు. నాజీలపై పోరాటం సాగించటంలో ఎంత దేశభక్తిని, కార్యదీక్షను ప్రదర్శించారో పట్టిపోతున్న ఈ భూమిసారాన్ని పునరుద్ధరించడానికీ, అనావృష్టి నరికట్టడానికీ అంతటిశక్తి ఉత్సాహాలు చూపుతున్నారు. భూమి నిస్సారమై పోవటమనేది పైకి అది స్వల్పవిషయంగా కన్పిస్తుంది, కాని ప్రకృతి పరిణామంలో ఇది ఒక మహాభయంకరమైన విశేషం. భూమి వట్టిపోయినప్పుడు సారం తగ్గి అడవులున్న ప్రాంతం గూడ ఇసుక పర్రగా మారుతుంది. ఇలా జరిగినప్పుడు ఇసుక తుఫానులు చెలరేగి పంట భూములనుగూడ నాశనం చేస్తాయి.

'అభాగ్య' ప్రదేశాలు

ప్రపంచంలో కొన్ని 'అభాగ్య ప్రదేశా'లున్నాయి. అవే ఎడారులు.

ఈ ఎడారుల మీదుగా వేడి గాడ్పులు వ్యాపించి పంట పొలాలను నష్టపరుస్తాయి. జల లింకిపోతాయి. జీవరాసుల్ని మాడ్చివేస్తాయి.

కొన్ని వందల సంవత్సరాలనుంచి ఈ వేడి గాడ్పులు రష్యా ఆగ్నేయప్రాంతంలోవున్న పంటపొలాలను నాశనంచేస్తున్నాయి. అప్పటినుంచి ఇప్పటివరకు కళ్ళారా ఈఘోరాన్ని చూస్తున్న మానవులు, వృథాగా క్రోధావేశాలు వెళ్ళగ్రక్కటంతప్ప మరేమీ చేయలేకపోయారు. ఈ మహాయుగంలో బ్రతుకుతున్న సర్వస్వతంత్రులైన సోవియట్ ప్రజలు దీన్ని ప్రతిఘటించటానికి పూనుకున్నారు.

ఇందుకోసం ఈ వేడిగాడ్పులకు అడ్డుగోడలుగా కొన్నివేల మైళ్ళ పొడుగునా వృక్షపంక్తులను పెంచి భూసారాన్ని సంరక్షిస్తారు. మొట్టమొదట ఈఎడారి వ్యాపించకుండా తగు జాగ్రత తీసికుంటారు. తర్వాత ఎడారినే సారవంతంచేయడానికి కృషి ప్రారంభిస్తారు.

విప్లవానికి పూర్వమే ప్రఖ్యాత రష్యను శాస్త్రజ్ఞులైన డొకొచెయేవ్, కాస్టిచేవ్, విలియమ్సు మొదలయినవారు ఇలాగ వృక్షాలను పెంచటం, వేడిగాడ్పులనుండి పంటలను కాపాడటానికి, నీటివసతులను కంట్రోలు చేయడానికి, భూమి నిస్సారమైపోకుండా సంరక్షించడానికి చాలా అవసరమని భావించారు. కాని పెట్టుబడిదార్లు, భూస్వాములు మొదలగు పరాన్నభుక్కులతో నిండివున్న ఆనాటి రష్యాలో ఇలాంటిప్లాను లేని అమలు జరగటానికి అవకాశం లేకపోయింది. కాని ఇప్పుడు అమలుజరుగుతున్న సోవియట్ వ్యవసాయ విధానము, సమిష్టి వ్యవసాయ నిర్వహణతోపాటు స్టెప్పీప్రాంతపుజిల్లాలలో భూసారాన్ని సంరక్షించడానికి అడవులు పెంచటమనేది ప్రధాన ప్రభుత్వకార్యంగా పెంపొందింది. 1924 నుండి 1948 వరకు స్టెప్పీప్రాంతంలోనూ సర్రభూములలోనూ మొత్తం 25 లక్షల యకరాల భూమి (అంటే గ్రేట్ బ్రిటనులోని అడవుల వైశాల్యానికి సమానము) లో అడవులు పెంచారు.

> మధ్యఆసియా మీదుగా వీచే దుర్భరమైన వేడిగాడ్పులనూ, ఇసుక తుపానులనూ ఎదిరించడం! 3 వేల 3 వందల మైళ్ల పొడుగున వృక్షశ్రేణులను పెంచి, ఇప్పుడు ఎడారిగావున్న 30 కోట్ల ఎకరాల భూమిని పంటభూమిగా మార్చి, సోవియట్ రష్యాలోని యూరపియన్ భూభాగాన్ని సస్యశ్యామలం చెయ్యడం! ఇందుకోసం 40 వేల జలాశయాలు! వాటిని త్రవ్వడానికి, అడవులు నాటడానికి మొత్తం 570 యంత్రోత్పత్తి కేంద్రాలు! ఎడారిభూమిని ఫలవంతంచేసి, వ్యవసాయోత్పత్తిని అభివృద్ధి చెయ్యడానికి సోవియట్ యూనియన్ ప్రకటించిన బ్రహ్మాండమైన ప్లాను ఇది! ఇక కరువుకాటకాల బాధఅంటూ అక్కడలేదు. ఎడారి భూములుకూడా సస్యశ్యామలంగా మారిపోతున్నాయి. ఫలపుష్పధాన్యాదులు పుష్కలంగా లభిస్తాయి.

ప్రకృతిపై పోరాటం

ఇప్పుడు నిర్ణయించిన ప్లాను చూస్తే ఇంతవరకు సోవియట్ యూనియన్ సాధించిన ఫలితాలు దీనిముందు అల్పమైనవిగా కన్పిస్తాయి. మహత్తరమైన ఈ స్టాలిన్ ప్లానుప్రకారం 30 కోట్ల యకరాల విస్తీర్ణంగల భూమిమీద మొత్తం కోటి ముప్పది ఐదు లక్షల ఎకరాల విస్తీర్ణంగల అడవుల్ని పెంచుతారు. అంటే ఇది మొత్తం గ్రేట్ బ్రిటనులో సగంవిస్తీర్ణంగల అడవిప్రాంతంగా తయారవుతుంది. ఇందులో ఎక్కువభాగం వేడిగాడ్పులను అడ్డకోడానికి ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసికొని అడవులను పెంచు

తుంది. ఈ ఏర్పాటు ఆగ్నేయదిశనుండి ఓల్గా ప్రాంతం, ఉత్తర కాకసస్, నల్లరేగడిభూమి వుండే మధ్య రష్యాప్రాంతాలకు వచ్చే వేడి గాడ్పులను ఆపివేసి అక్కడి జలాశయాలను వాతావరణపరిస్థితులను బాగుపరచడానికి తోడ్పడుతుంది. ప్రత్యేకంగా పెంచే ఈ అడవులప్లాను వచ్చే పదిహేనేండ్లలో పూర్తవుతుంది. ఈ వృక్షపంక్తులు అనేక వరుసలలో ఓల్గానది ఒడ్డున, యూరల్, డాన్, ఉత్తర డొనెట్స్ల ప్రక్కన ఏర్పడతాయి. వీటిమొత్తం పొడవు, 3300 మైళ్ళు అంటే మాస్కోనుంచి బెర్లిన్కువున్న దూరానికి రెట్టింపు, లేక త్రివేండ్రంనుంచి శ్రీనగర్కువున్న దూరానికి రెట్టింపు అన్నమాట.

ఇందులో నూటికి పదినుండి పదిహేను వంతుల వరకు పండ్లచెట్లూ, పొదలూ పెంచుతారు. అంటే దీనిక్రింద ప్రత్యేకంగా 17లక్షల యకరాలు వుంటుందన్నమాట.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అసంఖ్యాకంగా మొక్కలు తదితర సామాగ్రి అవసరమవుతాయి. ఈ మొక్కలు పెంచటానికి సోవియట్ ప్రభుత్వం వివిధ ప్రాంతాలలోనూ వరుసగా ప్రత్యేక కేంద్రాలు స్థాపించింది. ఇప్పటి ప్లానుప్రకారం ప్రభుత్వం మంచి సారవంతమైన భూమిమీద మరొక 125 కేంద్రాలను స్థాపిస్తుంది.

దీన్ని నిర్వహించటానికి వేలకొలది కార్మికులు అవసరమవుతారు. ఇందుకవసరమయిన యంత్ర పరికరాలను పెద్ద యెత్తున ఉత్పత్తి చేయడానికి 570 కర్మాగారాలను నిర్మిస్తారు. అందులోనూ భూమిని చదునుచేయడానికి, తవ్వడానికి, నీళ్ళు చల్లడానికి అవసరమయ్యే పెద్దయంత్రాలను తయారు చేయడానికి డజన్లకొద్ది యంత్రాగారాలు నిర్మిస్తారు.

లక్షలకొలది మైళ్ళ విస్తీర్ణంగల ప్రకృతి స్వభావాన్ని మార్చేసే ఈ మహత్తర కార్యభారాన్ని నిర్వహించటానికి అడవుల పెంపకం, భూస్వభావం, యంత్రనిర్మాణం మొదలయిన వివిధశాఖలలో సిద్ధహస్తులైన నిపుణులు అవసరమవుతారు. అందుచేత వచ్చే వసంత ఋతువు నాటికి ఈ శాఖలలో మొత్తం ఇరవై విద్యాలయాల్లో ఉత్తమ విద్య నభ్యసించిన విద్యార్థులు ఒక వెయ్యిమందికి పైగా స్టెప్పీ ప్రాంతాలకు వెడతారు. భూస్వభావము, యంత్రోత్పత్తినిగురించి ప్రత్యేక విద్య గరపుతున్నారు. ఇందుకోసం రెండేళ్ళలో నేర్చుకోడానికి తగినట్టుగా ప్రత్యేక కోర్సులు ఏర్పాటుచేసి యంత్రాగారాలను నడపటానికి నిపుణులను తయారు చేస్తున్నారు. ఇలాంటి విద్యాలయాలు అప్పుడే ఒక యాభైవరకు ప్రారంభించారు.

వృక్షాలు పెంచడంద్వారా రక్షణశ్రేణులు నిర్మించే ఈప్రయత్నంలో సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను నిర్వహించే రైతులు గూడా పాల్గొంటారు. వీరికిగూడా, చలికాలపు విశ్రాంతిసమయంలో అవసరమైన విద్యాబోధ జరుగుతుంది.

ప్రజల ఉత్సాహం-పట్టుదల

భూస్వాముల నిరంకుశత్వాన్ని నిర్మూలించి విశ్వమై ప్రకృతిశక్తుల్ని స్వాధీనంచేసుకోడానికి సిద్ధమైన రైతుప్రజలంతా తమ ప్రభుత్వంవేసిన ఈ బ్రహ్మాండమైన పథకాన్ని మహోత్సాహంతో ఆహ్వానించారు.

బార్బరా చెర్నెలెజ్ అనే ఆమె కార్కోవ్ ప్రాంతంలో కొమిన్టరన్ సమిష్టి వ్యవసాయక్షేత్రంలో ఒక సాధారణ సభ్యురాలు. ఆమె ఈప్లానువల్ల తనలో కలిగిన ఉత్సాహాన్ని ఈ విధంగా వెలిబుచ్చింది:

“ఈ రక్షణశ్రేణులను పెంచిన తర్వాత వుండే పరిస్థితిని పరిశీలిస్తూ వేసిన మ్యాపును

చూస్తే, నాకు విమాన మెక్కి భవిష్యత్తులో కొన్ని సంవత్సరాలు ముందుకు ప్రయాణం చేసినట్లనిపించింది. 'మాకు! బాబ్బరా, ఇందులో ఇది నీభూమి' అని చూపించినట్లనిపించింది. ఈ అద్భుతానికి ఆశ్చర్యపడ్డాను, ఎడారిగా, పర్రలుగావున్న భూమి, పంటలతో పూలగుత్తులతో కళకళలాడుతున్నట్లనిపించింది"

సోవియట్ ప్రభుత్వం సమిష్టి వ్యవసాయ క్షేత్రాల నిర్మాణానికి పూనుకున్నప్పుడు ఇవాన్ మిచురిన్ ఇలాఅన్నాడు.

“సమిష్టి వ్యవసాయక్షేత్రాలను ఏర్పాటు చెయ్యడానికి పూనుకోవడంద్వారా కమ్యూనిస్టుపార్టీ, భూమిని పునరుద్ధరించడానికి ప్రారంభించిందని నేను భావిస్తున్నాను. ఈ మార్గంద్వారానే ప్రకృతిశక్తుల్ని పూర్తిగా జయించడానికి గ్రామీణలోకానికి అవకాశం లభిస్తుందని నా ఉద్దేశం.”

ఇవి నిజంగా భవిష్యత్తును నిర్దేశించేమాటలు భూస్వామిక విధానాన్ని రద్దుచెయ్యడంద్వారా సమిష్టివ్యవసాయాన్ని నిర్మించిన సోవియట్ రైతుప్రజలు ఈ స్టాలిన్ ప్లానును అమలు జరపడంద్వారా ఒకకొత్తయుగాన్ని స్థాపించబోతున్నారనేది సువిదితం. ఈప్లానును జయప్రదం చెయ్యడానికి సోవియట్ రైతులు అత్యుత్సాహంతో పూనుకుంటున్నారు.

* స్టాలిన్‌గ్రాడ్ ప్రాంతంలోని రైతులు వంతులువారీగా పంటలు పండించే భూసారాన్ని కాపాడటానికి అవసరమైన రక్షణలన్నీ చేస్తున్నారు. ఇది ఈప్లాన్‌లో అతి ముఖ్యమైన అంశం.

* యూక్రెయిన్ రక్షణప్రాంతంలో సమిష్టివ్యవసాయక్షేత్రాలలోని రైతులు ఈ సంవత్సరం నిర్ణయించుకున్న ప్లానుకంటె అదనంగా 3 కోట్ల 50 లక్షల మొక్కలు నాటారు.

భూమిపై సమిష్టికామ్యూను స్థాపించగలగడంవల్లనే, ఇప్పుడీప్లాను కవసరమైన భూమిని అడవులకోసం, కాల్వలకోసం ప్రత్యేకించడానికి వీలుపడింది.

అనేక సమిష్టి వ్యవసాయ కేంద్రాలు పరస్పర సహకారంతో ఈప్లానును విజయవంతం చేస్తున్నాయి. ఉదాహరణకు ఒక పెద్ద జలాశయాన్ని నిర్మించడానికి ఉత్తరకాకసస్‌లో సానికానది వొడ్డునవున్న 13 కేంద్రాలు కలిసి పనిచేస్తున్నాయి.

కాల్వల నిర్మాణానికి పెద్దయెత్తున కృషి జరుగుతోంది. ప్లానులోవున్న ప్రకారం 44వేల జలాశయాల నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. సమిష్టి వ్యవసాయ కేంద్రాలూ ప్రభుత్వంకూడా అడవులను నాటి పెంచుతోంది. అటవీశాఖవారు ఈ సంవత్సరము 7 లక్షల ఎకరాల వైశాల్యంలో, ముఖ్యంగా అనావృష్టితో వేడిగాడ్పులతో ఎడారిగా మారుతున్న ప్రాంతంలో అడవులు పెంచుతున్నారు.

సోవియట్ ప్రభుత్వ వ్యవసాయశాఖా మంత్రి ఈ ప్లానుయొక్క ప్రాముఖ్యాన్ని గురించి ఇలా అన్నాడు:

“ప్రకృతి స్వభావాన్నే పూర్తిగా మార్చివేసే ఈ ప్లానుకు సోవియట్ రాజ్యపు ఆర్థికబలమూ, సమిష్టి వ్యవసాయకేంద్రాల పట్టుదల, ప్రధానమైన పునాదులు. ఇందువల్ల పంటలు మునుపటికంటె అత్యధికంగా పండుతాయి. సోవియట్ దేశం సోషలిజంనుంచి కమ్యూనిజంలోకి పురోగమించడానికి ఈప్లాను ఇతోధికంగా తోడ్పడుతుంది.”

సర్వవ్యాపిత రాజకీయ సమ్మె శిక్షణ

రెండవ అంతర్జాతీయసంస్థకు చెందినవారు (సోషల్ డెమొక్రట్లు) కార్మికవర్గం సర్వవ్యాపితమైన రాజకీయ సమ్మెపద్ధతిని అంగీకరించ కూడదంటారు. దీనికి వీరు చెప్పేకారణం: "అసలు యీ సమ్మె సిద్ధాంతమే తప్పు (ఎంగిల్సు విమర్శన చూడండి) ఆచరణలో ఎక్కువ అపాయకరమైనది; (దేశంలో మామూలు ఆర్థికవిధానానికి హాని కలిగిస్తుందనీ, కార్మికసంఘాల డబ్బు అంతా ఖర్చు అయిపో తుందనీ వీరి వాదం) శ్రామికులకు సరియైన వర్గపోరాట సాధనం శాసనసభలద్వారా చేసే చట్టబద్ధమైన పోరాటమే. ఈ చట్టబద్ధమైన పోరాటానికి బదులుగా రాజకీయసమ్మె ఎప్పటికీ పనికిరాదు."

దీనికి లెనినిస్టు చెప్పేజవాబు

మొదటి విషయం

ఎంగిల్సు ప్రతి జనరల్ సమ్మెను విమర్శించలేదు. సర్వవ్యాపిత మైన రాజకీయ సమ్మెకుబదులు, అరాచకవాదులు చెప్పే సర్వ వ్యాపితమైన ఆర్థికసమ్మెను మాత్రం ఎంగిల్సు ఖండించాడు. ఎంగిల్సు చేసిన ఈ విమర్శనకూ, సర్వవ్యాపిత రాజకీయ సమ్మెకూ ఎక్కడ సంబంధం ఉంది?

రెండో విషయం

శాసనసభా పోరాటమే ముఖ్యమైన కార్మికవర్గ పోరాటసాధన మని ఎవరు ఎక్కడ రుజువుచేశారు? శాసనసభలకు బయట సాగించవలసిన ప్రజాపోరాటాన్ని సంఘటితపరచడానికి శాసనసభల ద్వారా సాగించేపోరాటం ఒక శిక్షణశిబిరంగా, సహాయభూతంగా

35

శ్రామికవిప్లవానికి గొప్ప శిబిరం

మాత్రమే ఉంటుందనీ - పెట్టుబడిదారీ విధానంలో కార్మికోద్యమం యొక్క ప్రధాన సమస్యలన్నీ బలప్రయోగంవల్ల, ప్రత్యక్షంగా కార్మికులుచేసే బహిరంగ పోరాటంవల్ల, వారి సర్వవ్యాపిత సమ్మె వల్ల, సాయుధతిరుగుబాటువల్లనే పరిష్కారం కాగలవనీ విప్లవోద్యమ చరిత్ర నిరూపించుట లేదా ?

మూడో విషయం

సర్వవ్యాపిత రాజకీయ సమ్మెకు బదులుగా శాసనసభా పోరాటాన్ని సాగించాలని చెప్పిందెవరు ? సర్వవ్యాపిత రాజకీయసమ్మెను బలపరచేవారు రాజకీయ సమ్మెకు బదులుగా శాసనసభా పోరాటాన్ని ప్రవేశపెట్టుటకు ఎప్పుడు ఎక్కడ ప్రయత్నించారు ?

నాలుగో విషయం

పెట్టుబడిదారుల కోటలను నాశనం గావించే సమయంలో కష్టజీవుల దరినీ ఆకర్షించి సంఘటిత పరుచుటకు అవసరమైన సర్వవ్యాపిత రాజకీయ సమ్మెయే కార్మిక విప్లవానికి సన్నాహ పరచ గల మహత్తర శిక్షణ శిబిరమని రష్యా విప్లవం నిరూపించ లేదా? అటువంటప్పుడు కార్మికసంఘాలలోని డబ్బు అంతా అయిపోతుందని దేశంలోని ఆర్థిక జీవనమంతా సంక్షోభంలో మునిగిపోతుందనీ వగవటం దేనికి? ప్రజావిప్లవ పోరాట అనుభవమే ఈ అవకాశవాదులు చెప్పే ఈ తప్పుడు సిద్ధాంతాన్ని తుడిచిపెట్టి వేసిందని స్పష్టం కావడంలేదా ?

—స్టాలిన్

"ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం" (మాస్కో ప్రచురణ) ము. పి. పేజి 43

ఫ్రెంచి సాహిత్యం: ప్రజాసమరానికి ప్రతిబింబం

ఐ. నికోలయేవ్

ఇవాళ ఫ్రాన్సులో అధికారం చెలాయిస్తున్న స్వార్థపరులు తమ దేశంలోని ప్రజాస్వామిక హక్కుల్ని మంటగలిపి, ఇప్పటికే క్లిష్టంగా ఉన్న కార్మిక కర్షకప్రజల జీవిత పరిస్థితుల్ని మరీ క్లిష్టతరం చేస్తున్నారు. తమ జాతీయ స్వాతంత్ర్యానికి స్వస్తిచెప్పి 'డాలర్' దాస్యానికి దారితీస్తున్నారు.

తమ దేశప్రయోజనాలనూ, ప్రజల ప్రయోజనాలను కాపాడటానికి పట్టువిడకుండా ధైర్యంగా ఫ్రెంచి కమ్యూనిస్టులు నిలబడేసరికి ఈ అధికారులకు గంగవెర్రు లెత్తాయి. కమ్యూనిస్టులమీదా, తక్కిన అభ్యుదయశక్తులమీదా కత్తిగట్టారు. పత్రికల్లోనూ, ఉపన్యాసాల లోనూ ఎక్కడబడితే అక్కడ దుమ్మెత్తిపోయటం మొదలెట్టారు.

ఫ్రెంచి ప్రజా ప్రతిఘటనోద్యమాన్ని తిట్టిపోయటానికి పరిపాలకులూ, వారి 'జోహుకుం' సాహితీపరులూ తమ తమ చేతనైనదల్లా చేస్తున్నారు. ప్రతిఘటనోద్యమాన్ని చిన్నచూపు చూసి, ఉద్యమనాయకుల్ని కించపరచటానికి ప్రయత్నిస్తున్నారు.

నాజీరాక్షసుల బారినుండి మాతృదేశాన్ని విముక్తి చేసిన ఈ ప్రతిఘటనోద్యమానికి ఫ్రెంచి చరిత్రలోనే స్థానంలేకుండా చెయ్యాలని వాళ్ల సంకల్పం.

ప్రతిఘటనోద్యమానికి వ్యతిరేకంగా ఈ ప్రచారం ఫ్రాన్సులోనూ విదేశాలలోనూ కూడా ఒకే పర్యాయం ప్రారంభం కావటం గమనార్హం. యుద్ధం ఇంకా ముగియకముందే బ్రిటిష్ పత్రిక 'హొరైజన్' ఏమి వ్రాసిందో చూడండి:

"ప్రతిఘటనోద్యమం అనేది ఇప్పుడు గతించిన విషయం" అనీ, ఈ ఉద్యమానికి చెందిన సాహిత్యం యొక్క గౌరవం 'అతిశయోక్తి' మాత్రమే అనీ ఆరోపిస్తూ, ఫ్రెంచిసాహిత్యానికి 'సార్త్రే' మూలస్తంభమనీ 'హొరైజన్' పత్రిక ప్రకటించింది.

దేశద్రోహులనుంచీ ప్రజా విరోధులనుంచీ ఫ్రాన్సుదేశస్వాతంత్ర్యాన్నీ ప్రజాస్వామ్యాన్నీ సాధించుకోటానికై జరిగే ప్రజాపోరాటం నుంచి ప్రజలదృష్టిని మరలించటానికి స్వార్థపరులకు తగిన ఆనులో సార్త్రే వేదాంతం

వెలువడింది. దేశంలోని రాజకీయపోరాటాల మీద వైముఖ్యాన్నీ, నిస్పృహనూ, నిరుత్సాహాన్నీ కలిగించడమే ఇతని 'వేదాంతం' యొక్క ప్రయోజనం.

సార్త్రే వ్రాసిన చెత్తకు ఇంత ప్రాముఖ్యం ఇచ్చి తెగపొగడటం, నిన్నా మొన్నటి ప్రతిఘటనోద్యమాన్నీ, ఆ సాహిత్యాన్నీ మరుగుపరచి ప్రజలమీద వాటి ప్రభావాన్ని అంతరింపచెయ్యటం కోసమే.

"ధైర్యంగా చచ్చినంత మాత్రాన తెగపొగడకండి!" అని 'పెటిట్ జీన్' అనే ఒక అభివృద్ధినిరోధక రచయిత అన్నాడు.

"వాస్తవికత పనికిరా"దనేదే ఈ అభివృద్ధినిరోధకుల నినాదం.

* *

ఫ్రెంచి విప్లవకారుల వీరోచిత గౌరవాన్ని తృణీకరిస్తూ నిందాప్రచారం సాగిస్తున్న స్వార్థపరులకు జవాబుగా ఫ్రాన్సులో కొన్ని సాహిత్య గ్రంథాలూ, చారిత్రక రచనలూ ఈమధ్య వెలువడ్డాయి.

ఫ్రెంచిమహాకవి లూయీ అరగాన్ వ్రాసిన 'మనిషి - కమ్యూనిస్టు' అన్న పుస్తకమూ తమ తుది ఘడియల్లో ఫ్రెంచికమ్యూనిస్టులు వ్రాసిన లేఖల సంపుటీ ఈ సాహిత్యంలో ప్రధానమైనవి.

"కమ్యూనిస్టు పత్రిక 'లా_హ్యూమనైట్' కూడా చదవనివాళ్లు చెప్పేమాటలమీద ఆధారపడి ఫ్రాన్సులో అనేకమంది కమ్యూనిజాన్నిగూర్చి అపోహాలు పెట్టుకుంటా"రని ఆ ఫ్రెంచి మహాకవి వ్రాశాడు.

"కమ్యూనిస్టుల్నిగురించి అభూతకల్పనలు చెప్పేవాళ్ళు మీకు అనేకులు కన్పిస్తారు. మా దేశభక్తి ఈమధ్య పుట్టుకొచ్చిందేనని రుజువు చెయ్యటంకోసం ఒక సైనికాధికారి జర్మన్ ఆక్రమణకాలంలో నాతో మాట్లాడుతూ 'కమ్యూనిస్టులు మ్యూనిచ్ ఒడంబడికకు ఓటు చేశా'రన్నాడు. ఇంతటి అబద్ధం చెప్పటానికి నిజంగా అతను ఉద్దేశించాడని నాకు నమ్మకంలేదు. 1938 అక్టోబర్‌లో మ్యూనిచ్ ఒడంబడికకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు ప్రతినిధులూ, డీ కెరిలిస్ మాత్రమే వోటుచేసారని అతనికి తెలీదు."

"కమ్యూనిస్టుల మూలంగా" యుద్ధంలో ఓడిపోయామన్న పాత అబద్ధాన్ని ఇంకా ఉచ్చరించేవాళ్ళున్నారు. "ఏదన్నా చెడిపోయినప్పుడు, ఆ నింద భరించటానికి కమ్యూనిస్టులున్నారుగదా, నిజమే" ఫ్రాన్సును మోసగించటంకోసం స్వార్థపరులు ఆడే పచ్చి అబద్ధాల్లో ఇదొకటి.

జీతపురాళ్లకోసం బూర్జువా ప్రచారకులు వాగే ఈ వాగుడును నమ్మేటంత అమాయకులు కారు ఫ్రెంచిప్రజలు. కాని, ఊగిసలాడుతున్న అమాయకుల మనస్సుల్ని ఇలాంటి అబద్ధాలు విషపూరితంచేస్తాయి కనుక కమ్యూనిస్టుల్ని గురించిన నిజాలు తెలుసుకోండి. విషపూరితమైన అబద్ధప్రచారాన్ని నమ్మకండి!' అని అరగాన్ పుస్తకంలోని ప్రత్యక్షరమూ నొక్కి చెబుతున్నది.

"కమ్యూనిస్టుకు ఆనందం, ఆరోగ్యం, శాంతి, తన ఒక్కడికోసమే కాదు. అందరికోసం కావాలి తన సుఖం, తన ఆరోగ్యం, తన క్షేమం, తుదకు తన ప్రాణం సైతం బలి అయిపోయినా సరే."

కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులు. తమ మాతృదేశాన్ని నిస్వార్థంగా ప్రేమిస్తారు. ఫ్రాన్సుకు గడ్డురోజుల్లో తమ దేశంపట్ల విశ్వాసాన్నీ, ధైర్యాన్నీ ప్రదర్శించినవాళ్లు ముఖ్యంగా కమ్యూనిస్టులే. ఫ్రెంచి ప్రతిఘటనోద్యమానికి వాళ్లే జీవం. "వీరమరణం చెందిన దేశభక్తుల్లోనూ ఫ్రెంచి యోధుల్లోనూ చాలామంది కమ్యూనిస్టులే అని ఆ మహాకవి ఉల్లేఖించాడు."

ఫ్రెంచి విజ్ఞానవేత్తలూ, శాస్త్రజ్ఞులూ, రచయితలూ, సిద్ధాంతవేత్తలూ, కళాకారులూ కమ్యూనిస్టు ప్రజానీకంనుంచే వచ్చారు. ఇవాళ పరిపాలకవర్గాలకు వ్యతిరేకంగా నిలిచిన అభ్యుదయవాదులే వెనుక మ్యూనిచ్ ఒడంబడికను వ్యతిరేకించారు. ప్రజల హక్కుల కోసమూ, కార్మికుల జీవనప్రమాణం పెంపొందించటంకోసమూ పోరాడారు; మాతృదేశ విముక్తికోసం కత్తిపట్టి రణరంగంలో దుమికారు.

"ఈ సందర్భంలో - ఫెల్డ్‌మన్, పొలిడ్జర్, ఛాటెబ్రూలో వీరమరణంచెందిన ఇరవైయేడుగురు యోధులూ, అందులో ప్రముఖంగా గేబ్రియల్ పేరీ, మన కళ్ళఎదుట కనిపిస్తారు. వీరోచితమైన వారి ఆత్మబలిదానం అర్థమవుతుంది. మరెందరో ఊరూపేరూ తెలియరాని యోధులు చరిత్ర గుప్తపరచిన వారి వీరోచిత కృత్యాలద్వారా వ్యక్తమవుతారు."

ఫ్రెంచి దేశభక్తుల ప్రాణాలను బలిగొన్న హంతకులమీద ద్వేషం వెలిగ్రక్కుతూ, అరగాన్, ఛాటెబ్రూలో ఇరవైయేడుగురు వీరులను నాజీరాక్షసులు కాల్చివేసిన ఉదంతాన్ని వివరించాడు. "వారు వీరోచితంగా మరణించారు. ఫ్రెంచి ప్రజలు స్వతంత్రులుగా జీవించటంకోసం మరణించారు. వారు జర్మన్ తుపాకులకు బలి అయినారు. ఫ్రాన్సుకోసం ప్రాణాలు విడిచారు. మీరు కమ్యూనిజాన్ని ద్వేషించవచ్చునేమోగాని, వారిని అభినందించకుండా వుండలేరు."

* * *

"మీరు వారిని అభినందించకుండా వుండలేరు" అన్న అరగాన్ మాటలు, మనకు, 'మృత్యుముఖం నుంచి ఫ్రెంచి కమ్యూనిస్టులు వ్రాసిన లేఖల సంపుటిని జ్ఞప్తికి తెస్తాయి. వీరమరణం చెందిన వీరి తుదిమాటలు ప్రతిజ్ఞావాక్యాల్లాంటివి; తమ మాతృదేశంపట్లా ప్రజలపట్లా నిస్వార్థమైన ప్రేమతో ఉద్ఘాటించినవి. ఈ ఉత్తరాలు మానవుని పరిపూర్ణతనూ, ఔన్నత్యాన్నీ, అద్భుత సాహసాన్నీ ప్రకటిస్తాయి. ఇక్కడ కమ్యూనిస్టు తన నిండు గర్వంతో మన కళ్ళఎదుట కనబడతాడు.

"దాస్యంలోను పరాభవంలోనూ తనజాతి క్రుంగిపోతున్నప్పుడు మానవుడైనవాడు తనకు పట్టనట్టు కూర్చోలేడు. ప్రజలకోసం ప్రజలతో కలిసి పోరాడకుండా వుండలేడు" అని లాకోనెటీ అనే ఒక కార్మికుడు మరోక్షణానికి మరణాన్ని ఎదుర్కోబోతూ, ఒక లేఖలో

వ్రాశాడు. ఇతన్ని 1943 ఆగస్టు 25 న నాన్‌టిస్‌లో నాజీలు కాల్చివేసారు.

ప్రఖ్యాత ఫ్రెంచి యోధుడైన గేబ్రియల్ పేరీ లేఖనుంచి కొన్ని భాగాలు ఉదాహరిస్తాను. (ఇతను ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీసభ్యుడు. ఇతన్ని 1941 డిసెంబరు 15 న నాజీలు కాల్చివేశారు.)

"నేను నా జీవితాదర్శాన్ని పాటించానని నా స్నేహితులు తెలుసుకోవాలి. ఫ్రాన్సు బ్రతకటం కోసం నేను మరణిస్తున్నానని నా దేశీయులు తెలుసుకోవాలి. నా అంతరాత్మను నేను మరీ మరీ చివరిసారి పరీక్షించుకున్నాను – అది పరీక్షకు నిలబడింది ... నేను పునర్జన్మ ఎత్తినట్లయితే, మళ్ళీ ఇదే మార్గాన్ని అనుసరిస్తాను.

"భవిష్యత్తుకు శుభదినాలు చేకూరుస్తున్న కమ్యూనిజం జగత్తుయొక్క జవ్వన" మని నాస్నేహితుడు పాల్‌వెయిలెంట్ కొటూరియర్ చెప్పినమాట ఎంత ఉచితమైందో ఈరాత్రి మరీమరీ తరచితరచి యోచించాను.

"నే నిప్పుడుభవిష్యత్తుకు అలాంటి మంచి రోజుల్ని నిర్మిస్తున్నాను.

"ఫ్రాన్సు చిరకాలం వర్ధిల్లాలి! ఇవే నా తుది అభివందనాలు.

— గేబ్రియల్"

ఫ్రాన్సుదేశ స్వాతంత్ర్యంకోసమూ, శాంతి కోసమూ పోరాడిన బార్బ్యుసే ఒకప్పు డిలా వ్రాశాడు: "తల్లిని ప్రేమించినట్లు ఫ్రాన్సును ప్రేమించు. ఫ్రాన్సు ఔన్నత్యానికి సర్వతోముఖవికాసానికి కృషిచేయి" బార్బ్యుసేచెప్పిన ఈమాటలు నిజమైన ఫ్రెంచి పుత్రుల అందరి హృదయాలలోనూ ఇంక జీవిస్తున్నాయి. స్వతంత్రమైన, సౌఖ్యవంతమైన ఫ్రాన్సును సృష్టించటానికి నిస్వార్థంగా నిరంతరం నిజాయితీతో పాటుపడుతున్నది ఒకే ఒక ఫ్రెంచి పార్టీ కమ్యూనిస్టుపార్టీ. కమ్యూనిస్టుపార్టీ యొక్క దేశభక్తిని ప్రతిఘటనోద్యమంలో వీరమరణం చెందినయోధులే నిరూపిస్తున్నారు.

"నా జీవితం వృధా కాసందుకు కమ్యూనిస్టుపార్టీకి కృతజ్ఞుణ్ణి జాతీయ స్వాతంత్ర్యంకోసం ఫ్రెంచి యువకులు సాగిస్తున్న పోరాటంలో నా పాత్ర నేను తీసికున్నానని మన దేశాన్ని సాంఘికంగా సర్వస్వతంత్రం చేయగల నూతన సమాజ నిర్మాణానికి నా చేతనయిన సహాయం చేశానని గర్విస్తున్నాను. ఈ మాటలు పూర్వం ఫ్రెంచి కమ్యూనిస్టు యువకసంఘానికి నాయకుడుగా వుంటూ 1943 ఆగస్టులో కాల్చివేయబడిన జూలియన్ హేపుట్ చెప్పినవి.

ఇరవైయేళ్ళ వయస్సుగల లూయీ కారక్, రోగర్ క్రిపింగ్ ఉరికంబా లెక్కబోతూన్న సమయంలో అన్నమాటలు చూడండి: "ఎవరైనా సరే ఈనాడు ఒక ఫ్రాన్సు స్వాతంత్ర్యానికేకాక ఫాసిస్టు దాస్యంలో క్రుంగిపోతున్న యూరోపియన్ ప్రజల అందరి స్వాతంత్ర్యంకోసం వీరోచితంగా పోరాడుతున్న రష్యన్ కామ్రేడ్స్‌ను శాయశక్తులా

సహాయం చేయాలి. ఫ్రాన్సు చిరకాలం వర్ధిల్లాలి! సోవియట్ రష్యా చిరకాలం వర్ధిల్లాలి!! కమ్యూనిస్టుపార్టీ చిరకాలం వర్ధిల్లాలి!!! ఇవి వారి తుది వాక్యాలు.

స్వాతంత్ర్యంకోరకు పోరాడే ప్రజానీకానికి రష్యా ఒక్కటే నిజమైన ఆశాజ్యోతి అని ఈ ప్రతిఘటనోద్యమ వీరులకు తెలుసు. అందువల్లనే గౌరవంతోనూ, అచంచల విశ్వాసంతోనూ కామ్రేడ్ స్టాలిన్ను పేర్కొంటారు. మృత్యుముఖంలో సైతం వారిభావాలు ఫ్రాన్సునుగురించి, ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీని గురించి, సోవియట్ ప్రజానాయకుల్ని గురించి మాత్రమే. వారు ఏ మహదాశయం కోసం ఆత్మబలిదానం చేస్తున్నారో, అది జయిస్తుందనికూడా వాళ్లకు తెలుసు.

***

రెండు జగత్తులు - రెండు సాహిత్యాలు. పోరాటశక్తులతో నూతన జీవం పొంగెత్తుతున్న ప్రపంచం ఒకటి. మృత్యుయాతనలతో, అయోమయంలో ప్రతి జీవపదార్థంమీద ద్వేషంతో కృశించి నశించిపోతున్న ప్రపంచం ఒకటి.

ఫ్రెంచి సాహిత్యపరుల్లో ఒకడైన పాల్ వీలర్ ఇప్పుడు వ్రాస్తున్న 'మృత్యువుకునాంది' అనే నవలాసంపుటి గతిస్తున్న ప్రపంచానికి ఒక మచ్చుతునక. ఈ సంపుటిలో 'జీవచ్ఛవాలు' అనేది తుదినవల. ఇలాంటి రచనలు ఉత్పత్తి చేసేవాళ్ళే నిజంగా జీవచ్ఛవాలు. వీళ్లు ప్రపంచాన్ని దుఃఖంగాను, దురంతంగాను, మృత్యువుగాను మాత్రమే దర్శిస్తారు. మానవుడి నైతికబలాన్ని వంచింపజూస్తారు. తమ ప్రవర్తన నీచమైనదీ, అధోగతిలోనిదీ కావటంవల్ల అలాంటి జాడ్యాలనే ఇతరులకుకూడా వ్యాపింపజేయటంకోసం నానావస్థపడతారు. ఈ బూర్జువాతొత్తులే తమ యజమానుల ఆజ్ఞలకు లోబడి మానవత్వానికి సమాధులు త్రవ్వుతారు.

ఇలాంటి దుర్నీతిని ప్రతిఘటిస్తూ ఫ్రాన్సు పురోగమిస్తున్నది. జీవంతో తొణికిసలాడతూ భవిష్యత్తుమీది విశ్వాసంతో ఒక కొత్త సాహిత్యం - నిజమైన ఫ్రెంచిసాహిత్యం - వెలువడుతున్నది. అది ప్రజానీకానికి ఉన్నత మానవత్వాన్నీ, ప్రగతిశీలమైన కమ్యూనిస్టు వాస్తవికదృక్పథాన్నీ అలవరుస్తున్నది. బ్రతుకుకోసం జరిగే పోరాటానికి ప్రజానీకాన్ని సమాయత్తపరుస్తున్నది.

జీన్ లాఫైట్ వ్రాసిన 'చిరంజీవులు' అన్న పుస్తకం ఫ్రెంచి ప్రతిఘటనోద్యమ స్వరూపాన్ని వాస్తవికంగా చిత్రించింది. ఇందులో ఒక కమ్యూనిస్టు ప్రతిఘటనోద్యమంలో పాల్గొని తర్వాత నాజీజైళ్లల్లో నరకయాతనలనుభవించి తుదకు బైటపడతాడు. ఈ వివిధ అనుభవాలతో ఉత్తేజకరమైన ఈగ్రంథం ఆనాటి సమరరంగాలను, ఆయావీరుల హృదయాలలో నెలకొన్న ధైర్యసాహసాలను, వారి అనంతమైన పురోగమనాన్ని వ్యక్తపరుస్తుంది.

1940 లో పారిస్ నాజీఆక్రమణ జరిగిన తొలిమాసాల్లోనే కమ్యూనిస్టులు శత్రువుపైకి లంఘించారు. నాజీముఠాక్రమణపరుల్ని ప్రతిఘటించాలని రహస్య కరపత్రాలద్వారా ప్రచారంచేసారు. లాహ్యూమనెట్ ప్రతులు దేశమంతటా రహస్యంగా పంచిపెట్టారు.

"ఫ్రాన్సు తన ఉత్తమ సంప్రదాయాలను నిలబెట్టుకుంటుంది. నాజీ

లకు పక్క తాళం వేసే తొత్తుల ఎదుట మోకరిల్లదు. పరాజితులైన సేనానులుగాని, పత్రికలుగాని కరుడుగట్టిన రాజకీయ వేత్తలుగాని ఫ్రాన్సుకు కొత్తజీవం పోయలేరు. జాతీయంగానూ, సాంఘికంగానూ స్వాతంత్ర్యంకోసం కన్న కలలన్నింటిని సఫలంచేయడానికి సమర్థులయినవాళ్ళు ప్రజలు మాత్రమే" అని కమ్యూనిస్టుపార్టీ చెప్పింది.

ఆ కాలంలో దురాక్రమణశక్తులను ప్రతిఘటించి ఫ్రెంచిజాతి యావత్తూ సజీవంగా నిలబడటానికి కమ్యూనిస్టుపార్టీ చేసిన కృషి ఈగ్రంథంలో వివరించబడింది. జాక్వెస్ డక్లస్ (ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి) ప్రజాశత్రువులమీద నిరంతరం పోరాటం ఎలా సాగించాలో ప్రజానీకానికి బోధిస్తూ ఇందులో కన్పిస్తాడు. ఫ్రాన్సు సాధించిన అద్భుత విజయాలుకూడా కన్పిస్తాయి. కమ్యూనిస్టులు శత్రువుకు భయపడలేదు. శత్రువే కమ్యూనిస్టులకు వెరిచాడు.

దేశంలో దౌర్జన్యం పెచ్చుపెరిగిపోతున్న రోజుల్లో నాజీలకు ఫ్రెంచి దేశద్రోహులకు వ్యతిరేకంగా నిలబడ్డది కమ్యూనిస్టుపార్టీ ఒక్కటే నన్నది గమనించి కార్మికులంతా పార్టీలోకి వచ్చారు.

కమ్యూనిస్టులు వీరోచితంగా పోరాడి జాతీయ గీతాన్ని ఆలాపిస్తూ వీరోచితంగా ప్రాణవాయువులు వదిలారు. వేలాది కార్మికులు, శాస్త్రజ్ఞులు, విద్యార్థులు, రైతులు బలిఅయిపోయారు. వీరంతా కమ్యూనిస్టులే.

జైళ్ళలో ఎన్నెన్ని ఘోరహింసలకుగురై ప్రతిక్షణం మృత్యుముఖంలో జీవితాన్నికరిస్తూ కమ్యూనిస్టులు ఎలా పోరాటం సాగించారో ఈపుస్తకం కళ్ళకు కట్టేటట్లు చిత్రిస్తోంది.

ఈపోరాటంలో తమ స్వాతంత్ర్యంకోసం ప్రజలంతా సోవియట్ యూనియన్‌పై ఆశలు పెట్టుకున్నారు. రష్యా ఇంకా యుద్ధంలోకి దిగకముందే "ప్రపంచంయొక్క విముక్తిని తుదకు నిర్ణయించేది ఎర్రసైన్యమే" అని జాక్వెస్ డక్లస్ చెప్పినమాట ఇందులో ఉదహరించబడింది.

నాజీజైల్లోవున్న స్వాతంత్ర్య వీరులు సోవియట్ సైనిక విజయాలను కనిపెట్టుకొని వున్నారు. వాళ్ళ దృష్టిలో మిత్రరాజ్యాలు అన్నపదం అపహాస్య పాత్రంగా వుండేది. ఉదాహరణకు ఖార్కోవ్ విజయవార్త తెలిశాక జరిగిన సంభాషణ చూడండి.

"మరి పశ్చిమరంగం మాటేమిటి?" అని అడిగారు ఒకరు.

"అసలు పశ్చిమరంగం లేదు" అని జవాబు

"అదేమిటి? అయితే ఇటలీ సంగతి?"

"ఇటలీ ఏమైనా, మార్పు ఏమీ రాదు. ఈ మిత్రరాజ్యాలు బ్రెన్నర్ నదినిగానీ రైన్ నదినీగాని దాటకముందే రష్యనులు విస్తులానాటి పురోగమిస్తారు. నామాటలు నమ్ము. జర్మనులు రష్యాలో వున్నంతవరకు పశ్చిమ రంగం అనేది ఉండదు."

"ఔను అందరికి అలాగే అనిపిస్తుంది. వెనక రష్యానుగురించి ఏమనుకున్నా, ఈ రోజున మాత్రం అంతిమ నిర్ణయాన్ని తేల్చ

గల యుద్ధాలు అక్కడే జరుగుతూ ఉన్నాయి అని ఎవరైనా ఒప్పుకోక తప్పదు."

చర్చిల్‌లాంటి సోవియట్ వ్యతిరేకులు చేస్తున్న కుట్రలను ఆఖైదీలు అప్పటికే గమనించారు. ఆ జైలుసూపర్నెంటుగా వుంటున్న హాన్స్ ఖైదీలతో వ్యంగ్యంగా యుద్ధం అప్పుడే అయిపోలేదన్నాడు. ఒకవేళ ఇవ్వాళ రష్యా చేతిలో ఓడిపోయినా మళ్ళీ రేపు అమెరికను సామ్రాజ్యవాదుల సహాయంతో రష్యాను పాదాక్రాంతం చేసికోవాలని వాడి ఆలోచన. ఈ రోజున హాన్స్‌లాంటి ఫాసిస్టులు పశ్చిమ జర్మనీలో అమెరికనుల అండతో యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టడం చూస్తే లా ఫైట్ పుస్తకంలోని నిజం తెలుస్తుంది.

* * *

ఫ్రెంచి ప్రజాపోరాటాన్ని చిత్రిస్తూ ఇలాగే అనేక కథలు, గేయాలు వెలువడ్డాయి. ఫ్రాన్సు దేశద్రోహులకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడుతున్న సమయంలో ఫ్రెంచి సాహిత్యం నిజమైన మానవుణ్ణి, అతని ధైర్యస్థైర్యాలను, వీరోచితపోరాటాల్ని చిత్రిస్తూ తన కర్తవ్యం నిర్వహించింది.

ఈసాహిత్యం ఫ్రాన్సు స్వాతంత్ర్యంకోసం దేశభక్తులెలా పోరాడాలో ప్రజానీకానికి వ్యక్తంచేస్తుంది. ప్రజాశత్రువుల్ని ప్రతిఘటించి ధైర్యంతో, సడలని పట్టుదలతో పోరాడే శక్తి నిస్తుంది. వాస్తవిక జ్ఞానాన్ని, చరిత్ర ప్రగతిని ఆధారం చేసుకున్న మానవుడి భవిష్యదాశనూ, మానవత్వాన్నీ ఉత్తేజపరుస్తుంది.

స్పష్టంగా ఇక్కడే, పోరాడుతున్న ఈ ఫ్రాన్సులోనే ఫ్రాన్సుజీవితమూ, ఫ్రాన్సు భవిష్యత్తూ, పెనగొనిఉన్నాయి. చరిత్ర ఎరగని అనేక పరాభవాలకు ఫ్రాన్సు గురి అయింది ఇంకా ఆ అవమానాలు అంతరించిపోలేదు. ఫ్రాన్సు దేశద్రోహులు ఇంకా అధికారంలో ఉన్నారు.

కాని ఫ్రెంచి ప్రజలు జీవిస్తారు. నిజమైన ప్రజాస్వామ్య నిర్మాణం కోసం పోరాడుతారు. వారే జయిస్తారు. ఈ జీవిస్తున్న, పోరాడుతున్న ఫ్రాన్సును ప్రతిబింబించిన, ప్రతిబింబిస్తోన్న సాహిత్యమే చిరస్థాయిగా నిలుస్తుంది.

"సోవియట్ లిటరేచర్" నుండి

నవంబరు 1948

"ఒకసంఘంలో జీవిస్తూ, ఆ సంఘానికి సంబంధం లేకుండా ఉండడం అసంభవం. బూర్జువా రచయితగానీ, నటిగానీ వెల్లడించే "స్వాతంత్ర్యం" ధనంకోసం, లంచంకోసం, జీవితభృతికోసం దాసోహం అనే తత్వానికి (మోసంతో) వేసిన మేలి ముసుగే."

— లెనిన్

బ్రిటిష్ సోషలిజంలోని బండారం

—ఎ. లియోనిడోవ్

[బ్రిటన్‌లోని పరిశ్రమ లన్నింటినీ 'జాతిపరం' చేస్తున్నారనీ, బ్రిటిష్ లేబరుపార్టీ 'ప్రజాస్వామిక' పద్ధతులద్వారా ఇంగ్లండులో సోషలిజాన్ని ప్రవేశపెడుతున్నదనీ యిటీవల వింటున్నాం. మన దేశంలోని సోషలిస్టు నాయకులుకూడా బ్రిటిషు లేబరుపార్టీ లక్ష్యాలనూ, కార్యక్రమాన్ని తెగ పొగడుతూ వారి బాటనే తామూ నడుస్తామని పదే పదే ప్రకటిస్తున్నారు.

బ్రిటిష్ లేబరుపార్టీ 'పరిశ్రమలను జాతిపరం' చేసే విధానం పట్టి బూటకమనీ, అది సోషలిజాన్ని ప్రవేశపెట్టడానికి బదులు టోరీ వర్గాలతో కలసి పతనం కాబోతున్న పెట్టుబడిదారీ విధానాన్ని కొత్తముసుగులో అట్టిపెట్టి వుంచడానికి ప్రయత్నించుతున్నదనీ ప్రఖ్యాత సోవియట్ రచయిత ఎ. లియొనిడోవ్ ఉదాహరణలతో సహా యీ క్రింది వ్యాసంలో నిరూపించాడు. ఇది మన ఆంధ్రలోని సోషలిస్టుపార్టీ అనుయాయులకు కనువిప్పుగా ఉంటుందని ఆశిస్తాం.

—సంపాదకుడు.]

బ్రిటిష్ లేబరు ప్రభుత్వం 1946-47 లలో కొన్ని పరిశ్రమలను జాతిపరం చేసింది. దాని యొక్క గొప్పతనాన్నిగురించి యిదివరకు లేబరు ప్రభుత్వం చేసిన యే శాసనాన్నిగురించి చేయనంత బ్రహ్మాండంగా ప్రచారంచేసుకున్నారు. లేబరునాయకులు దీని నొక చరిత్రాత్మకఘటనగానూ, పెట్టుబడిదారీ విధానాన్నుండి సోషలిజానికి బ్రిటన్ శాంతియుతంగా పురోగమించడానికి నాందిగా జరిగిన ఒక మహత్తర సామాజిక సంస్కరణగానూ చిత్రించుతున్నారు. అంతేకాదు. తాము యితర రంగాలలో యిప్పటివరకూ పొందిన అపజయాలనూ, చేసిన తిరోగమనాలనూ, వచ్చిన అవాంతరాలనూ తోసిరాజని తాము అనుసరిస్తున్న మొత్తం పాలసీయే సరియైనదని రుజువుచేసే అంతటి "ఘనవిజయ"మని దీనిని వారు గర్వంగా చాటు

తున్నారు. యికముందుకూడా చాటుకోబోతున్నారు.

అట్లీప్రభుత్వం జాతిపరం చేసింది కొద్ది పరిశ్రమలు మాత్రమే అనే విషయమూ– అవేమీ లాభించని, దివాళాకోరు పరిశ్రమలేననే విషయమూ – అందరకూ తెలిసిన విషయమే. అంతేకాక బ్రిటన్‌లోని గుత్తపెట్టుబడి కున్న కీలకస్థానాన్ని ఇది యేమాత్రమూ కొంచెపరచలేదనే సంగతికూడా అందరికీ తేటతెల్లమైన విషయమే.

ఎన్నికల సమయంలో లేబరుపార్టీ ప్రజల ముందు వాగ్దానం చేసికూడా బ్రిటన్ ఆర్థిక జీవితానికి వెన్నెముక అనదగు ఉక్కు-పరిశ్రమను జాతిపరం చేయడాన్ని 1950 మే 1వ తేదీ వరకూ "వాయిదా" వేసింది. అంటే వచ్చే పార్లమెంటు ఎన్నికల దాకా అన్నమాట. దాన్నే ఇంకోవిధంగా చెప్పాలంటే ఈసమస్యను వచ్చే ఎన్నికలలో ఒక ఎత్తుగడగా ఉపయోగించేందుకు ఎలా ఆలోచిస్తున్నారో చెప్పడానికి ఒక చక్కటి ఉదాహరణ. అంతేకాక యిప్పుడు ప్రవేశపెట్టిన బిల్లుమేనేజిమెంటుఅంతా పాతకంపెనీల చేతుల్లోనే అట్టేపెడుతుంది.

అలాగే బ్రిటన్ జాతీయ ఆర్థికవిధానంలో ముఖ్యపాత్రను వహిస్తున్న కెమికల్ పరిశ్రమా, యంత్రోత్పత్తి, ఎలక్ట్రికల్ ఇంజనీరింగూ, నౌకా నిర్మాణ పరిశ్రమా, ఆటో మొబైల్, బట్టల మిల్లులూ, సముద్ర వ్యాపారం, బ్యాంకులూ, ఇన్‌స్యూరెన్సు కంపెనీలు, యింకా అనేకం జాతిపరం చేయబడకేలేదు. ఇప్పటికి జాతిపరం చేసిన పరిశ్రమలలో షుమారు 2,000,000 మంది ప్రజలు మాత్రమే పనిచేస్తున్నారు. అంటే మొత్తం పారిశ్రామిక కార్మికులలోనూ, ఆఫీసు కార్మికులలో వీరు పదో వంతు మాత్రమే.

జాతిపరంచేయబడ్డ యీపరిశ్రమల పాత యజమానులకు అసలు ఆస్తివిలువకంటేకూడా అధికమైన పరిహారాన్ని ప్రభుత్వం చెల్లించింది. ఈవిధంగా పరిశ్రమలను ప్రభుత్వానికి అమ్ముకోవడం బ్రిటిషు పెట్టుబడిదారులకే, నిజానికి పెద్ద లాభదాయకం. ఇలాంటి లాభిసాటి బేరాన్ని బహుశా పెట్టుబడిదారులు యిదివరకెన్నడూ చేసివుండరు. అయితే ఈసారి దేశాన్నీ ప్రజలనూ అడ్డుపెట్టుకొని సంపాదించుకొంటున్నారు.

కాని లేబరుపార్టీ రాజకీయవేత్తలు యిలాంటి యథార్థవిషయాలను త్రోసివేయడానికి తమ శక్తికొలదీ తంటాలుపడతారు. తమ యీ "సంస్కరణ"ను "ప్రజాస్వామిక సోషలిజం"యొక్క అద్భుత విజయంగానూ, బ్రిటిషు పెట్టుబడిదారీవిధానంలో యిది ఒక ఖచ్చితమైన గండికొట్టినట్లుగానూ, వారు గొప్పగా చెప్పుకొంటారు.

మొట్టమొదట జాతిపరంచేస్తూ చేసిన చట్టాలు కామన్సుసభలో ఆమోదించబడి యిప్పటికి రెండుసంవత్సరాలకు పైగా కావచ్చింది. కాబట్టి 'నేడు బ్రిటన్‌లో జాతిపరం చేయబడ్డ పరిశ్రమలు ఎవరి స్వాధీనంలో వున్నాయి?' 'నూతనంగా యేర్పడ్డ యీ ప్రభుత్వ పరిశ్రమలను నడపడానికి లేబరుపార్టీ ప్రభుత్వం ఎలాంటి వ్యక్తులను నియమించింది?' అనే ప్రశ్నలను అడగడం సమంజసమే.

2

బొగ్గుపరిశ్రమలో జరిగిన భాగోతం

ప్రస్తుతం బ్రిటన్‌లో జాతిపరం చేయబడ్డ పరిశ్రమలను నిర్వహించడానికి 12 కేంద్ర ప్రభుత్వ బోర్డులున్నాయి. దానికితోడు వ్యక్తుల చేతుల్లో వున్న కొన్ని ఆర్థిక శాఖలను కంట్రోల్ లేక 'రెగ్యులేట్' చేసేందుకుగాను ప్రభుత్వం ఆరు కమిటీలను నియమించింది. ఈ బోర్డులూ, కమిటీలకు ప్రభుత్వసంస్థలకుండే హోదా ఉంటుంది. అందులో పనిచేసే సభ్యులను సివిల్ ఉద్యోగుల క్రిందనే పరిగణించి, యేదో ఒక మంత్రి యాజమాన్యాన ఉంచుతారు.

ఈ సంస్థలన్నింటిలోకి ముఖ్యమైనది నేషనల్ కోల్ బోర్డు (జాతీయ బొగ్గు సంస్థ) దానిని 1946 మార్చిలో ఏర్పరచారు. 724000 మంది పనిచేసే దేశంలోని యావత్తు బొగ్గు పరిశ్రమ తొమ్మిదిమందితో కూడిన యీ సంస్థక్రిందనే నిర్వహించబడుతుంది.

ఈ నేషనల్ కోల్‌బోర్డుకు లార్డ్ హిన్‌డ్లీ అధ్యక్షుడు. ఇతడు యిదివరకు పావెల్ డఫరిన్ కంపెనీకి మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తూ వుండేవాడు. ఈ కంపెనీ బ్రిటన్‌లో ఒకటో నంబరు బొగ్గుకంపెనీ. బొగ్గుపరిశ్రమను జాతిపరం చేయకముందు బొగ్గు పరిశ్రమనంతటినీ కంట్రోలు చేసే బ్రిటిషు బొగ్గుగనుల యజమానుల సంఘానికి యీ కంపెనీ ఆర్థికంగానూ రాజకీయంగానూ ఒక రాజులాంటిదిగా వుండేది. యేళ్ళ తరబడిగా బొగ్గుగని కార్మికులను దారుణంగా పీడించుకొనితిన్న బొగ్గుగని కంపెనీలన్నింటిలో యీపై కంపెనీయే చాల ముఖ్యమైనది. కడకు యీ దారుణ పీడనా పద్ధతే 1926లో జరిగిన జనరల్ సమ్మెకు కారణమైనది. పావెల్ డఫరిన్ కంపెనీ ముఖ్యులు బ్రిటిష్ అభివృద్ధి నిరోధక ముఠాలోని అతినీచమైన వర్గానికి చెందినవారు. ఇతర బొగ్గుగనుల యజమానుల సాయంతో వీరెప్పుడూ బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీలోని పక్కా కరుడుగట్టిన మితవాదులను బలపరచుతూ కార్మికవర్గానికి వ్యతిరేకమైన శాసనాలను తీసుకొనిరావడానికి సదా ప్రయత్నిస్తూ వుండేవారు.

రెండో ప్రపంచయుద్ధం ముగియగానే బ్రిటిష్ బొగ్గుపరిశ్రమ ఛిన్నాభిన్నమైంది. చాల సంవత్సరాలనుండి అంతులేకుండా ధరలను పెంచడంద్వారానూ, అదేపనిగా ప్రభుత్వమునుండి సబ్సిడీలు పొందడంమూలంగానూ ఆధునిక ఉత్పత్తి పరికరాలను ప్రవేశపెట్టడానికి బొత్తిగా నిరాకరించడంమూలంగానూ పరిశ్రమ యజమానులు లాభాలు సంపాదించగలిగారు. కార్మికుల పరిస్థితులు సంవత్సర సంవత్సరానికి దిగజారిపోయినాయి. కార్మికులు వందలాదిగ గనుల విడిచిపెట్టిపోనారంభించారు. బొగ్గు ఉత్పత్తి తగ్గిపోవటం ప్రారంభమైంది. బొగ్గుగనుల యజమానులను ఆర్థికంగా దివాలాతీసే ప్రమాద పరిస్థితులు ఎదుర్కొన్నాయి.

ఈపరిస్థితులలో లార్డు హిన్‌డ్లీ కంపెనీ నాయకత్వాన బొగ్గుగనుల యజమానుల సంఘం పరిశ్రమను జాతిపరంచేసే షరతులను గురించి ప్రభుత్వంతో రాజీబేరాలను ప్రారంభించింది. ఈ రాజీబేరాలఫలితాలు బ్రిటిషు బూర్జువా పత్రికలను సహితం ఆశ్చర్యపడేటట్లు చేశాయి. దివాలాతీస్తున్న యీ బొగ్గుగనుల యజమానులకు 16 కోట్ల 50 లక్షల పౌన్లను చెల్లించడానికి ప్రభుత్వం ఒప్పుదల అయింది. అంటే యీ పరిశ్రమలను జాతీయం చేయక

పూర్వం వచ్చే లాభాలనే ప్రభుత్వం తన బొక్కసంలోనుండి ఇవ్వడానికి గ్యారంటీ చేసిందన్నమాట. ఉన్న స్టాక్ నిల్వలకు బదులుగా గవర్నమెంటు సెక్యూరిటీలను పొందారు. వారి పెట్టుబడులు యథాస్థితిని కాపాడబడ్డాయి.

బొగ్గుగనుల యజమానుల సంఘానికి సూత్రధారుడుగా వుంటున్న లార్డు హిన్‌డ్లీయే ప్రభుత్వంవద్ద యీ లాభసాటి బేరాన్ని తేవడానికి ప్రధానపాత్రను నిర్వహించాడు. మళ్లీ యిప్పుడు ఆ ప్రబుద్ధుణ్ణే నేషనల్ కోల్ బోర్డుకు అధిపతిగా చేసింది లేబరుపార్టీ ప్రభుత్వం. ప్రభుత్వం ఈయనకు యీ ఉద్యోగం యివ్వకముందు యితడు లండన్‌కు ఆర్థిక కోట అయిన "బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండు" పరిపాలక వర్గంలో ఉన్నాడు. బ్రిటన్‌లోని ప్రముఖ ఉక్కు కంపెనీ అయిన గెస్ట్, కీన్ అండ్ నెటిల్ ఫోల్డ్సు డైరెక్టర్‌గాకూడా యితడు పనిచేశాడు. ఈ గెస్ట్, కీన్ అండ్ నెటిల్ ఫోల్డ్సులో భాగస్థులలో బెర్రీ బ్రదర్సుకూడా ఉన్నారు. ఈ బెర్రీబ్రదర్సు చాంబెర్లెన్ కుటుంబానికి చెందినవారు. వీరే కన్సర్వేటివ్ వార్తాపత్రికలన్నింటికీ యజమానులు.

కాబట్టి హిన్‌డ్లీ ఒక ప్రధానమైన ముఖ్య భారీపరిశ్రమకు యజమానై వుండటమే గాక బ్రిటన్‌లో అధికారంగల ముఖ్య గుత్త పెట్టుబడిదారులకు ప్రాతినిధ్యం వహించుతాడు. ఇల్లాంటి వ్యక్తిని లేబరు ప్రభుత్వం బొగ్గు పరిశ్రమను "సోషలిస్టు" పద్ధతులపై పునర్నిర్మించడానికి తెచ్చిపెట్టుకొన్నది.

లార్డు హిన్‌డ్లేకే డిప్యూటీగావుండి నేషనల్ కోల్‌బోర్డు నిర్వహణలో తనకు సన్నిహితంగా పనిచేసే వ్యక్తి ఒక ముఖ్య కన్సర్వేటివ్ గవర్నమెంటు ఆఫీసర్. ఇతడిపేరు సర్ ఆర్థర్ స్ట్రీట్. చాంబర్లేన్ పరిపాలన రోజులలో స్ట్రీట్ వైమానికశాఖకు శాశ్వత ఉపకార్యదర్శిగా నియమించబడ్డాడు. యుద్ధం అయిపోయిన తరువాత జర్మనీ, ఆస్ట్రియాల కంట్రోల్ ఆఫీసుకు శాశ్వత కార్యదర్శి అయ్యాడు. ఈ హోదాలోనే సర్ ఆర్థర్ స్ట్రీట్ నాజీ ట్రస్టులను, కార్టెల్సును (పెద్ద గుత్తవ్యాపారసంస్థలు) పునరుద్ధరించే బ్రిటిషు ఆక్రమిత అధికారుల పాలసీకి సారథ్యం వహించాడు. అయితే యితనికి బ్రిటిషు బొగ్గుపరిశ్రమతో ఎలాంటి సంబంధమూ లేదు.

నేషనల్ కోల్ బోర్డును నిర్వహించే యింకా యితరసభ్యులసంగతి: టి. యి. బి. యంగ్, సర్ రాబర్టు బరోస్ - వీరిద్దరూ యిదివరకు బొగ్గుగనుల యజమానులే. సర్ చార్లెస్ ఎల్లిన్. ఇతడు ఒక పెద్ద ఫైనాన్సు కార్పొరేషన్‌కు డైరెక్టర్; ఆర్మీ కౌన్సిల్‌కు సైంటిఫిక్ అడ్వయిజరు. యల్. హెచ్. లూయీ యితడొక బడాపెట్టుబడిదారుడు. సర్ జాఫ్రీ వికార్సు-యితడు ఇదివరకు విదేశాంగ కార్యాలయంలో పనిచేస్తూ వుండేవాడు. ఎబ్బి ఎడ్వర్డ్సు - ఇతడు గనికార్మికుల నేషనల్ యూనియన్‌కు మాజీ ప్రధానకార్యదర్శి. సర్ జోసెఫ్ హాల్సువర్తు - ఇతడు డిస్ట్రిబ్యూటివ్ అండ్ వైడ్ వర్కర్సు నేషనల్ యూనియన్‌కు మాజీ ప్రధాన కార్యదర్శి.

ఈ విధంగా బోర్డులో వున్న తొమ్మిది మందిలోనూ అధ్యక్షునితో సహా నలుగురు పెట్టుబడిదారులకు ప్రతినిధులు; యిద్దరేమో పాతకన్సర్వేటివ్ ప్రభుత్వంలోని ఆఫీసర్లు, ఒకతను అభివృద్ధి నిరోధక మిలిటరీ వర్గాలకు ప్రాతినిధ్యం వహించేవాడు; యింక తక్కినవాళ్లు యిద్దరూ రిటైరుకాబడిన ట్రేడ్‌యూనియన్ కార్యకర్తలు. నేషనల్ కోల్ బోర్డు నిర్వాహ

కుల నియామకం నేటి లేబరు* బ్రిటన్‌ను యథార్థానికి ఎవరు పరిపాలించుతున్నారో చక్కగా చిత్రించగలదు.

ఇలాంటి చిత్రాన్నే వివిధ బొగ్గుప్రాంతాలలోని ఉత్పత్తిని కంట్రోలు చేసేందుకు నేషనల్ కోల్ బోర్డు యాజమాన్యాన ఏర్పడిన ఎనిమిది డివిజనల్ కోల్ బోర్డులను పరిశీలించితే చూడగలుగుతాం. స్కాటిష్ డివిజనల్ బోర్డుకు లార్డు బాల్‌ఫర్ నాయకత్వం వహిస్తున్నాడు. ఇతడొక ప్రముఖ కేపిటలిస్టు; ఒక ఉక్కు కంపెనీకి డైరక్టరూ, కన్సర్వేటివ్ పార్టీలో ఒక ప్రధాన సభ్యుడూ. దీని ఉపాధ్యక్షుడు టి. హెచ్. థార్న్‌క్రాఫ్ట్. ఇతను కూడా ఇదివర కొక బొగ్గుగనికి యజమానిగా వుండేవాడు. ఇక ఉత్పత్తిశాఖకు, మార్కెటింగ్‌కూ డైరక్టర్లు డబ్ల్యు. రీడ్, డబ్ల్యు. హెచ్. క్రెగ్ అనే యిద్దరు మాజీ బొగ్గుగనుల యజమానులే. లేబర్ డైరక్టర్ జె. బార్బర్. ఇతను స్కాటిష్ బొగ్గు కార్మికుల నేషనల్ యూనియన్ మాజీ అధ్యక్షుడు.

దేశంలోకల్లా ప్రధాన బొగ్గుప్రాంతమైన సౌత్ వేల్సు డివిజనల్ కోల్ బోర్డుకు జి. ఇ. ఏరన్‌థాకుస్ అనే మాజీ బొగ్గుగని యజమాని ఉపాధ్యక్షుడుగా నియమించబడ్డాడు. ఇతడు 14 కంపెనీలకు డైరక్టర్. ఉత్పత్తి శాఖా డైరక్టర్ టి. యస్. చార్ల్టన్. ఇతడు పది బొగ్గుకంపెనీలలో డైరక్టర్‌గా ఉండేవాడు. ఇక మార్కెటింగ్ డైరక్టర్ మాజీ ప్రభుత్వ ఉద్యోగి హెచ్. లిన్‌జోన్సు.

దాదాపు అన్ని డివిజనల్ బోర్డులలోనూ లేబర్ డైరక్టర్ పదవినీ రిటైర్డు ట్రేడ్‌యూనియన్ ఆఫీసర్లకే యివ్వబడ్డాయి. ప్రభుత్వ దృష్టిలో యీ డైరక్టర్లు చేయవలసిన పనే మంచి మేనేజిమెంటుయొక్క అవసరాలకు అనుగుణ్యంగా మనుష్యులను 'సరి' చేసి అధికంగా ఉత్పత్తిఅయ్యేటట్లు చూడటం. దానినే యింకోవిధంగా చెప్పాలంటే కార్మికులతో ఎక్కువ పని చేయించడమన్నమాట. ఇలాంటి పాత్రలను నిర్వహించడానికి సహజంగా లేబరు పార్టీకి చెందినవారే పనికివస్తారు. కాని నార్తు వెస్టరన్, వెస్టు మిడ్‌లాండ్సు - రెండుబోర్డులకు మాత్రమే యీ లేబర్‌పార్టీకి చెందిన వారు అధ్యక్షులుగా నియమింపబడ్డారు. వీ రిద్దరూ బొగ్గుగనులకు సంబంధించిన వారు గాక, బెవిన్ నాయకత్వాన నడుస్తున్న ట్రాన్సుపోర్టు అండ్ జనరల్ వర్కర్సు యూనియన్‌కు చెందిన మాజీ ఆఫీసర్లు.

విచిత్ర మేమంటే ఈ పరిశ్రమను జాతిపరం చేసి రెండేళ్ళు అయినా బ్రిటిష్ బొగ్గు కార్మికులు యింకా నిరంకుశ మేనేజిమెంటున్నదనీ, కార్మికుల పరిస్థితులు అధ్వాన్నంగా వున్నాయనీ యింకా ఫిర్యాదు చేస్తూనే వున్నారు. బొగ్గు పరిశ్రమలోకి తగినంతమంది కార్మికులను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం ఎంతగా ప్రయత్నం చేసినప్పటికీ యింతవరకు అనుకున్న సంఖ్యలో సగమున్నా పూర్తి కాలేదు. ప్రభుత్వసంస్థలపై పెత్తనం చేస్తున్న మాజీ బొగ్గుయజమానుల ప్రోత్సాహంతో గనులలోని మేనేజర్లు సిగ్గువిడచి ఇదివరలాగానే కార్మికులను పీడించుకొని తింటున్నారు. నేషనల్ యూనియన్ ఆఫ్ మైన్ వర్కర్సు ప్రధానకార్యదర్శి ఆర్థర్ హార్నర్ యింటీవల వ్యాఖ్యానించినట్లు "మేనేజర్లు యిదివరకు వ్యక్తిగత పెట్టుబడి సంస్థలక్రింద ఎంతే స్వాతంత్ర్యాన్ని అనుభవించారో యిప్పుడు నేషనల్ కోల్‌బోర్డు ఆధ్వర్యానకూడా అంతే

*ఈ వ్యాసంలో 'లేబరు' అనే పదాన్ని కార్మికులు, కార్మికవర్గం అన్న అర్థంలో కాక, బ్రిటన్‌లోని లేబరు పార్టీ అన్న అర్థంలోనే ప్రతిచోటా వాడబడింది. దానిని పాఠకులు గుర్తించ కోరతాం.

— సంపాదకుడు.

స్వాతంత్ర్యాన్ని పొందగలుగుతున్నారు.” ఆరోజుల్లో బొగ్గుగని యజమానుల సంఘంలోని నాయకులు కార్మికులను సోమరిపోతులనీ, క్రమశిక్షణ ఏమాత్రం లేనివారనీ ఎలా ఆడిపోసుకొనేవారో యిప్పుడు నేషనల్ కోల్ బోర్డులోని సభ్యులుకూడా అలాగే ఆడిపోసుకొంటున్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న ధరల ననుసరించి వేతనాలను పెంచవలసిందిగా కోరుతున్న కార్మికుల కోర్కెలను నూతన మేనేజిమెంటు తీవ్రంగా ప్రతిఘటించుతోంది.

స్టేజీలో అలంకరణ మారినా ఆటమాత్రం పాతదే. బ్రిటన్‌లోని బొగ్గుపరిశ్రమ చాంబర్లిన్-చర్చిల్ ప్రభుత్వాల కాలంలో సోషలిజానికి ఎంత దూరంలోవుందో యిప్పుడు అట్లీ బెవిస్ ప్రభృతుల ఆధ్వర్యాన కూడా అంతే దూరాన వుంది.

3

జాతిపరమైన రవాణాశాఖలో జరిగిన తంతు

ఇక దేశంలోని రవాణాను జాతిపరం చేసేవిషయం: రైల్వేలూ, కాలువలూ, రోడ్డు రవాణా సర్వీసులూ, లండన్ ట్రాన్స్‌పోర్టు సిస్టం — వీటన్నింటికీ లేబరు ప్రభుత్వం యజమానులకు విపరీతంగా పరిహారం — వందకోట్ల పౌన్లకుపైగా యిచ్చి స్వాధీనం చేసుకుంది. రవాణాలోని అన్ని శాఖలను కంట్రోలు చేసి నిర్వహించడానికి ప్రభుత్వం ‘బ్రిటిష్ ట్రాన్స్‌పోర్టు కమీషన్’ అనే పేరుతో ఒక సంస్థను నియమించింది. అందులో వున్న ఆరుగురి సభ్యులలో ముగ్గురు పెద్దగుత్త వ్యాపారస్తులు; ఒకడు ప్రముఖ ఆఫీసరూ; యిక తతిమ్మా యిద్దరూ లేబరుపార్టీలో మితవాద ముఠాకు చెందిన శిఖామణులూ. ఈ విధంగా దీనికూడా సరిగా కోల్ బోర్డును నిర్మించిన పద్ధతుల్లోనే నిర్మించారు.

ట్రాన్స్‌పోర్టుకమీషన్ అధ్యక్షుడుగా సర్ సిరిల్ హుర్కోంబ్‌ను నియమించారు. ఇతను చర్చిల్ మంత్రివర్గంలో యుద్ధరవాణా శాఖను నిర్వహించిన కన్సర్వేటివ్ మంత్రి లార్డు లీదర్సుకు ఒకప్పుడు కుడిభుజంగా పనిచేశాడు. లీదర్సుకూడా ఒకబొగ్గు కంపెనీకి యజమానే. కాని ఆతరువాత ప్రస్తుతం నేషనల్ కోల్ బోర్డు అధ్యక్షుడుగా చెలాయిస్తున్న లార్డు హిన్‌డ్లీకి చెందిన కంపెనీలో తన కంపెనీని కలిపివేశాడు.

ఈ ట్రాన్స్‌పోర్టు కమీషన్‌లో లార్డు ఆష్‌ఫీల్డుకూడా వున్నాడు. ఇతను బ్రిటన్‌లో

కెల్లా పెద్ద గుత్తపెట్టుబడిసంస్థ అయిన ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్‌కు ఒక డైరెక్టరు. దీనికి సంబంధించి మిడ్‌లాండ్‌లో వున్న బ్యాంకుకూడా డైరెక్టరు. లార్డు ఆఫ్ షీల్డు పార్లమెంటులో కన్సర్వేటివ్ పార్టీసభ్యుడు. కన్సర్వేటివ్ పార్టీకి యితడు గుండెకాయ లాంటివాడు. అనేకసంవత్సరాలుగా యితడు లండన్ పాసెంజర్ ట్రాన్స్‌పోర్టు బోర్డులో పెట్టుబడిదారులకు ప్రతినిధిగా వుంటూ వచ్చాడు. నగర రవాణాను మునిసిపాలిటీ పరం చేయాలన్న వాదనకు యితడు బద్ధవ్యతిరేకిగా పేరుమోగాడు. లండన్ భూగర్భంలో పనిచేసే కార్మికులు యీాయనంటే చాల అసహ్యించుకుంటారు. ఆనాడు లండన్ కౌంటీ కౌన్సిల్‌కు అధ్యక్షుడుగా వుండి, యీనాడు అట్లీ ప్రభుత్వంలో ఉపప్రధానిగా వుంటున్న హెర్బర్టు మారిసన్ కార్మికులు యింతగా ద్వేషించేలార్డు ఆఫ్‌షీల్డుతో భాయి భాయిగా భుజభుజం కలిపి పనిచేయడానికి ఏమాత్రం సందేహించడం లేదు. కెమికల్ మాగ్నెట్సులో సిటీబ్యాంకర్సులోనూ భాగస్తుడైనా లార్డు ఆఫ్ షీల్డు యీనాడు బ్రిటన్‌లోని రవాణా సౌకర్యాల నన్నింటినీ నిర్వహించే ప్రభుత్వ కమీషన్‌లో ప్రముఖ సభ్యుడుగా వుంటున్నాడు.

వీరుకాక ట్రాన్స్‌పోర్టు కమీషన్‌లో సర్ విలియం వుడ్ వున్నాడు. ఇతడు రవాణాను జాతిపరం చేయకముందు దేశంలో కెల్లా పెద్ద రైల్వే గుత్తవ్యాపారంగా వుండిన లండన్, మిడ్‌లాండ్, స్కాటిష్ రైల్వేకు అధ్యక్షుడుగా పనిచేశాడు. యల్. యమ్. యస్. యింకా యితర కంపెనీల డైరక్టరైన సర్ ఇనా భోల్టున మరొక సభ్యుడు. ఇంకొక సభ్యుడు జాన్ బెన్‌స్టెడ్. ఇతడు రైల్వేమెన్ నేషనల్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి. ట్రేడ్ యూనియన్ నాయకత్వం అంతటిలోనూ కరడు కట్టిన అభివృద్ధి నిరోధకుడని యితడు పేరు పొందాడు. మరొక సభ్యుడు కోపరేటివ్ ఎలయెన్సు అధ్యక్షుడైన లార్డు రుషోలిమ్. ఇతడు బ్రిటిషుసహకారోద్యమాన్ని పక్కా కేపిటలిస్టు పద్ధతులలో నడుపుతున్న వ్యక్తి.

బ్రిటిషు ట్రాన్స్‌పోర్టు కమీషన్ పర్యావేక్షణక్రింద జాతిపరంచేయబడ్డ వివిధరవాణా సర్వీసులు నాలుగు కమిటీల రైల్వే కమిటీ, రోడ్డు రవాణా కమిటీ, ఓడరేవులూ యితర నీటి రవాణా కమిటీ, లండన్ ట్రాన్స్‌పోర్టు కమిటీ - యాజమాన్యమున నడుపబడుతున్నాయి. రైల్వేకమిటీలో వున్న తొమ్మండుగురు సభ్యులలో అధ్యక్షునితో సహా ఐదుగురు "జాతిపరం" చేయబడ్డ రైల్వే కంపెనీల ప్రతినిధులే. ఆరోవాడు స్కాట్‌లాండులోని ఒకపెద్ద నౌకా నిర్మాణకంపెనీ యజమాని, తతిమ్మా ముగ్గురూ ఆగ్నేయాసియాలో మిత్రరాజ్యాల సంయుక్త సైన్యాలకు సైన్యాధిపతిగా పనిచేసిన జనరల్ స్లిమ్; అసోసియేటెడ్ సొసైటీ ఆఫ్ లోకోమోటివ్ ఇంజనీర్సు అండ్ ఫైర్‌మెన్‌కు మాజీప్రధాన కార్యదర్శి డబ్ల్యూ. పి. ఎల్లెన్; నేషనల్ ఫార్మర్సు యూనియన్‌కు చెందిన సి. నెవిలీ.

రోడ్డురవాణా కమిటీకి సైన్యంలో రవాణా డివిజనులో పనిచేసిన జనరల్ రస్సెల్‌ను అధ్యక్షుడుగా నియమించారు. ఈ కమిటీలోని ముగ్గురు సభ్యులు ప్రభుత్వంవద్దనుండి పరిహారాలు పొందిన రోడ్డురవాణా కంపెనీల డైరక్టర్లే. మరొక సభ్యుడు బెవిన్‌కు అంతరంగికమిత్రుడూ, అతని లేబరు యూనియన్‌లో ఉపనాయకుడుగా పనిచేసిన హెరాల్డు క్లే. ఈ సివిల్‌ఉద్యోగులంతా జాతీయం చెయ్యబడ్డ యీ పరిశ్రమలను ఏవిధంగా నిర్వహించుతున్నారో రోడ్డురవాణా కమిటీ ఇటీవల చేసిన వ్యవహారాన్నిబట్టి గ్రహించవచ్చు.

గత సెప్టెంబరు మాసంలో దేశంలోకెల్లా పెద్ద మోటారుకంపెనీ అయిన థామస్ టిల్లింగు లిమిటెడ్‌ను జాతీయపరం చేయడానికి రోడ్డు రవాణా కమిటీ నిర్ణయించింది. ఈ సంవత్సర ప్రారంభంలో 75 షిల్లింగులకు మార్కెట్టులో అమ్మడానికి సిద్ధంగావున్న 20 షిల్లింగుల వాటాకు 125 షిల్లింగుల చొప్పున యజమానులకు ప్రభుత్వం చెల్లించింది. ఈవిధంగా ప్రభుత్వం వ్యక్తిగత పెట్టుబడిదారులకు మార్కెట్టు విలువకంటె 2/3 రెట్లు మిన్నగాను, అసలు పెట్టుబడులకు ఆరురెట్లు ఎక్కువగానూ చెల్లించుతోంది. ఇందులో మరొక విషయమేమంటే యీ విధంగా యజమానుల తరఫున బేరంచేసిన థామస్ టిల్లింగ్ లిమిటెడ్‌కు మాజీ డైరెక్టరు అయిన జార్జి కార్డ్‌వెల్ ప్రభుత్వం కొత్తగా నియమించిన సంస్థలో సభ్యుడు!

ఓడరేవులూ యితర నీటిరవాణా కమిటీ కాసర్ రిజినాల్డు హిర్ అధిపతిగా నియమించబడ్డాడు. ఇతడు కన్సర్వేటివ్ పార్టీ సభ్యుడు. ఇదివరకు లార్డు లీడర్సు మంత్రివర్గంలో పనిచేశాడు. ఇక యితరసభ్యులలో చాకొలెట్ పరిశ్రమ మేనేజరు అయిన జి. కాడ్‌బరీ ఒకడు. సర్ హెచ్ మురాంట్ ఇతడు ఒక నౌకా నిర్మాణ పరిశ్రమకు అధిపతి మరొక 31 కంపెనీలకు డైరెక్టర్ బ్రిటిష్ డాన్యూబ్ నావిగేషన్ కంపెనీలోకూడా యితడు డైరెక్టరే. ఈకంపెనీయొక్క స్వంతలాభాలకోసమే యిటీవల బెల్‌గ్రేడ్‌లో జరిగిన డాన్యూబ్ కాన్ఫరెన్సులో బ్రిటిష్ ప్రతినిధివర్గం దిట్టంగా వాదించింది. ఆర్. డేవిడ్సన్, లివర్‌పూల్‌లో యితడొకవ్యాపారి. జె. డోనోవాన్., యితడు బెవిన్ ఆధిపత్యాన నడుస్తున్న ట్రాన్సుపోర్టు అండ్ జనరల్ వర్కర్సు యూనియన్‌లో మాజీఆఫీసరు.

లండన్ ట్రాన్స్‌పోర్టు కమిటీ - రవాణాను జాతిపరం చేసిన తరువాత నిర్వహించడానికి నియమించిన ఐదో కమిటీ - దాని ఒక్కదానిలోనే వ్యక్తిగత పెట్టుబడిదారీ వర్గ ప్రతినిధులు మెజారిటీలోలేరు. దానికి కారణం లేకపోలేదు. అదేమంటే యీ పరిశ్రమను జాతిపరం చేయకముందే - ప్రధాన నగరం యొక్క రవాణా అంతా లండన్ కౌంటీ కౌన్సిల్ చేతుల్లో వుండిపోయింది. కాని యీ కమిటీలోకి కూడా ప్రభుత్వం లండన్‌డిపార్టుమెంటు స్టోర్ చైన్‌యజమానీ, కోటీశ్వరుడూ అయిన సర్ రిచ్చర్డు బర్‌బిడ్జిని నియమించింది. ఇక లండన్ ట్రాన్స్‌పోర్టు కమిటీకి అధ్యక్షుడుగా లార్డు లాథమ్‌ను నియమించారు. ఇతడు లండన్ లేబర్‌పార్టీ నాయకులలో ఒకడు; హెర్బెర్టు మారిసన్‌కు చాలా సన్నిహితుడు, బాగా డబ్బుగల ఆర్థికవేత్త. మరొకసభ్యుడు జాన్ క్లిఫ్; ఇతడు యీకమిటీలో బెవిన్‌కు ప్రతినిధిగా వుంటాడు. ఇదివరకు ట్రాన్స్‌పోర్టు అండ్ జనరల్ వర్కర్సు యూనియన్‌కు సహాయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసేవాడు.

రవాణా గుత్తపెట్టుబడిదారుల ఆధిపత్యాన్ని నాశనంచేయడానికి బదులు జాతిపరం చేయబడిన రవాణా పరిశ్రమ వారియొక్క స్థానాన్ని మరింత బలపరచడమేగాక ఇందులోకి తిరిగి ట్రాన్స్‌పోర్టు కంపెనీల భాగస్థు లందరినీ ఒకచోటికి చేర్చింది. రైల్వే పరిశ్రమను దుర్వినియోగం చేయడంద్వారా

బ్రిటిష్ రైల్వేల యంత్రసామాగ్రి సంతటినీ దారుణ పరిస్థితులకు దారితీయించారు.

చాల కాలంనుండి రైల్వే కంపెనీలు ఏ విధమైన నటువంటి డివిడెండ్లను చెల్లించలేక పోతున్నాయి. యుద్ధానికి ముందు సంవత్సరాలలో వారు చెల్లించిన డివిడెండ్లు నూటికి 1 1/2 కంటే ఎక్కువ లేకపోయింది. కాని యిప్పుడు లేబరు ప్రభుత్వం యీ రైల్వే కంపెనీలకున్న నిల్వసరకుకు 100 కోట్ల పౌన్ల విలువగల సెక్యూరిటీలను యిస్తోంది. కాని యీ నిల్వసరకు విలువ 50 కోట్లకంటే ఎక్కువ వుండదని నిపుణులే అంచనావేశారు. రైల్వే కంపెనీలలోని భాగస్తులు యిదివరకు తాము తెచ్చుకొంటున్న 1 1/2 % కు యిప్పుడు 2 1/2 % డివిడెండును జాతీయ సంపదనుండి తెచ్చుకో గలుగుతున్నారు. వాటాల అసలు విలువను లెఖ్ఖచూసుకొంటే 5 % డివిడెండు సంపాదించు కొంటున్నారని చెప్పవచ్చు. ఇప్పుడు కొత్తగా ప్రభుత్వ రవాణా సంస్థలను నడుపుతున్న రైల్వే గుత్త వ్యాపారస్తులూ, జనరల్సూ, నిరంకుశోద్యోగులూ, తమ యజమానులకు "ప్రజాస్వామిక సోషలిజం" ఎప్పటిలాగా యథాతథిగానే లాభాలు తెచ్చేటట్లు జాగ్రత్త తీసుకుంటారు. ఈ లోపున లేబరు ముసుగును కూడా తొలగించి వెనకటి పద్ధతులలోనే పరిస్థితులను కొనసాగించ వలసిన సమయం వస్తుందని ఆశిస్తూ పని చేస్తున్నారు.

4

జాతీయం చేయబడ్డ పవర్ కంపెనీలు

బ్రిటిష్ లేబరుప్రభుత్వం జాతిపరం చేసిన దానిలో మూడోది పవర్ కంపెనీలు. ఇందులో చాలా భాగం ఇదివరకే పట్టణ, జిల్లాకౌన్సిళ్ల యాజమాన్యం క్రిందకు వచ్చాయి. ప్రభుత్వం వీటిని జాతిపరం చేస్తూ చేసిన చట్టం యీ పరిశ్రమ అంగనిర్మాణంలో పెద్దగా మార్పులు తీసుకొని రాకపోగా ఎలక్ట్రిసిటీ కంపెనీల వాటాదారులకు 25 కోట్ల పౌన్లకు పైగా పరిహారంక్రింద ప్రభుత్వం చెల్లించేటట్లు చేసింది.

జాతిపరం చేయబడ్డ పవర్ స్టేషన్లను నిర్వహించే బాధ్యతను 14 ప్రాంతీయ బోర్డులకు అప్పజెప్పారు. ఈబోర్డులలో దాదాపు అంతరనీ ఎలక్ట్రిసిటీ కంపెనీల డైరక్టర్లనూ, మేనేజర్లనే నియమించారు. ఏదో అక్కడక్కడ ట్రేడ్ యూనియన్ ఆఫీసర్లను కూడా వేశారు. అయితే వీరి కిచ్చిన ముఖ్యబాధ్యత కార్మిక సమస్యలను పరిష్కరించడం. దీని అర్థం కార్మికులను ఎక్కువగా పనిచేయాలని ఉద్యో

ధించడమన్నమాట! మొత్తం పరిశ్రమసంతటినీ నడిపేబాధ్యతను, "బ్రిటిష్ ఎలక్ట్రిసిటీసంస్థ" చేతులలో ఉంచారు.

ఈ సంస్థకు లార్డు సిట్రిన్‌ను అధిపతిని చేశారు. ఇతను లాభసాటి వ్యాపారం చేసుకొని బాగుపడటానికిగాను ట్రేడ్సుయూనియన్ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి పదవినే వదులుకొని వచ్చిన ప్రబుద్ధుడు. సిట్రిన్ చాల కాలం యజమానులకు తాళంవేస్తూ పనిచేసిన వ్యక్తి. ఆతడు "ట్రాన్స్‌పోర్టుహౌస్" (బ్రిటిష్ లేబరుపార్టీ ప్రధానకార్యాలయం)ను విడిచిపెట్టిన తరువాత నగరంలోవున్న పెట్టుబడిదారులకు మరింత సన్నిహితుడయ్యాడు. పవర్ పరిశ్రమ నిర్వహణలో యితగాడికి చేతులలో వుంచారు.

డిప్యూటీగా పనిచేసేందుకు సర్ హెన్రీ సెల్ఫ్ అనే కన్సర్వేటివ్ మంత్రివర్గంలోని ఆఫీసరును నియమించారు. సర్ హెన్రీసెల్ఫ్ మిలిటరీ వర్గాలకు ప్రతినిధి. యుద్ధకాలంలో యితన్నే చర్చిల్ ఆర్. ఎ. యఫ్ స్టాఫ్ తరఫున న్యూయార్కుకు పంపించాడు. ఇక యీ ఎలక్ట్రిసిటీ సంస్థలోని యితరసభ్యులు సర్. విలియమ్ వాకర్. యితడు ఒక ఎలిక్ట్రికల్ కంపెనీకి డైరెక్టరు; మాంచెస్టరుకు మాజీ లార్డు మేయరు. నార్తు ఈస్టరన్ ఎలెక్ట్రిక్ సప్లయి కంపెనీ జనరల్ మేనేజరు. లెఫ్టినెంటు కల్నల్ వుడ్‌వార్డు మరొకసభ్యుడు.

గాస్ పరిశ్రమ

ఇటీవలనే జాతిపరం యబడిన గాస్ పరిశ్రమకు యింకా కౌన్సిల్ పూర్తిగా ఏర్పడలేదు. ఇప్పటికి అధ్యక్షుడూ ఉపాధ్యక్షులుగా నియమించి వారి పేర్లు మాత్రమే తెలిశాయి. ఇద్దరూ పేరుపడ్డ గాస్ కంపెనీల డైరెక్టర్లే. గాస్ పనులు చాలవరకు టెక్నికల్‌గా హీనస్థితిలో వున్నాయి. అందువల్ల ఈ పరిశ్రమలో పెట్టబడిన పెట్టుబడుల విలువ చాలవరకు తగ్గిపోవడం ఆరంభించాయి. అయినా వాటాదార్లకు యీ లేబరుప్రభుత్వం నష్టపరిహారం పేరుతో 20 కోట్ల పౌన్లను ముడుపు చెల్లించింది.

ఇక జాతిపరం చేయబడ్డ కేబిల్, వైర్లెస్, టెలి - కమ్యూనికేషన్సు ట్రస్టుల బోర్డు సంతటినీ నిరంకుశ ప్రభుత్వ ఉద్యోగుల చేతనే నింపివేశారు. అందులో ఒక జనరలూ, ట్రేడ్ యూనియన్ అధికారుల ప్రతినిధి ఒకడూ మాత్రం ఉన్నారు.

సివిల్ వైమానిక పరిశ్రమ

ప్రభుత్వం జాతిపరం చేసిన పరిశ్రమలలో నాలుగోది సివిల్ వైమానిక పరిశ్రమ. దేశంలోపల వుండే విమాన రవాణాను లేబరుప్రభువులు అసలు ముట్టుకోనే లేదు. వారు జాతిపరం చేసిందల్లా విదేశాల కెళ్ళే విమానమార్గాలను మాత్రమే. బ్రిటిష్ ఓవర్‌సీస్ ఎయిర్‌వేస్, బ్రిటిష్ యూరోపియన్ ఎయిర్‌వేస్, బ్రిటిష్ సౌత్ అమెరికన్ ఎయిర్‌వేస్ అనే మూడు ప్రభుత్వకార్పరేషనుస్థాపించబడ్డాయి. ఈమూడు ప్రభుత్వ సంస్థలలో వున్న 21మంది డైరెక్టర్లలో 17 మంది వ్యక్తిగత పెట్టుబడిదార్లకు ప్రతినిధులు. ఈ సంస్థలు బయట ప్రపంచంలో బ్రిటన్‌కున్న వైమానిక రాకపోకలను మాత్రమే కంట్రోలు చేస్తాయి.

బ్రిటిష్ ఓవర్‌సీస్ ఎయిర్‌వేస్‌కు అధిపతి సర్ హెరాల్డుహార్లీ. ఇతడొక రైల్వే పెట్టుబడిదారుడు. ఆస్టర్ కుటుంబానికి చెందిన కన్సర్వేటివ్ వార్తాపత్రిక "టైమ్సు"ను అచ్చువేసే పబ్లిషింగ్ కంపెనీకి మాజీ డైరక్టరు. ఇతనికి డిప్యూటీ సర్ మిల్సుథామస్. ఇతను ప్రఖ్యాత ఆటోమొబైల్ మాగ్నెట్. లార్డు నఫీల్డు సంస్థకు అధిపతి. ఇక యితర డైరెక్టర్లలో లార్డురాత్సచిల్డు. ఇతడు

ప్రఖ్యాత చెందిన ఇంటర్నేషనల్ బ్యాంకర్సుకు బ్రిటిష్ ప్రతినిధి. వైట్నీ స్ట్రైట్ ఇతను ఎయిర్ మాగ్నెట్, 21 కంపెనీలకు డైరెక్టరూ షిప్పింగు గుత్తవ్యాపారానికి చెందిన మేజర్ ఆర్. హెచ్. థార్టన్, సర్ క్లెమెంటు జోన్సు అనే మరోయిద్దరూ. లార్డు బర్రీ ఇంకో సభ్యుడు. ఇతడు అమెరికన్ ఫైర్ స్టోన్ రబ్బర్ గుత్తవ్యాపారానికి ప్రతినిధి కన్సర్వేటివ్ పార్టీకి చెందిన జూనియర్ ఇంపీరియల్ లీగుకు మాజీనాయకుడు, బెర్మూడాకు మాజీగవర్నరూ.

యూరోపియన్ ఎయిర్ వేస్ కు అధిపతులు లాడెజ్ బ్యాంకర్ అయిన జి. డి ఎర్లాంగర్, పెద్దపెట్టుబడి దారుడైన జె. హెచ్. కెలింగ్. వీరు 22 కంపెనీలలో డైరక్టర్లగా వున్నారు. బ్రిటిష్ సౌత్ అమెరికన్ ఎయిర్ వేస్ కు నియమించబడిన అధ్యక్షుడు బూత్ - కనార్డు గ్రూప్ కు చెందినవాడు. ఈగ్రూపు చేతిలో ఒక పెద్ద షిప్పింగు గుత్తవ్యాపార సంస్థ, దక్షిణ అమెరికాలో అనేక కంపెనీలలో భాగాలూ వున్నాయి.

ప్రభుత్వసివిల్ ఏవియేషన్ కార్పొరేషన్లలో కోటీశ్వర్ల కుటుంబాలకు చెందిన 17 సభ్యులతోపాటు 4గురు లేబరుపార్టీకి సంబంధించిన వారున్నారు. వారు హెచ్. యల్. న్యూలాండ్స్-ఇతడు బెవిన్ యూనియన్లో ఒక రిటైర్డు ఆఫీసరు; ఐ. హోవార్డ్ - లండన్ లేబర్ పార్టీ నాయకత్వంలో మారిసన్ కు సన్నిహిత సహచరుడు; సర్ జాన్ స్టెఫెన్సన్ - ప్లంబర్స్ యూనియన్ కు మాజీ కార్యదర్శి; సర్ పత్రిక్ డోలన్ - డైలీహెరాల్డు పత్రికకు స్కాటిష్ ఎడిటరు, సోవియట్ యూనియన్ కు బద్ధశత్రువుగా పేరుగన్నాడు. ఇతడికి స్కాట్ లండులోని పోలీస్ ఫాసిస్టు 'సైన్యం'తో సంబంధం వుంది.

కార్మికవర్గానికి ప్రాతినిధ్యం సున్న

దీనితో అధికారంలోవున్న యీమూడు సంవత్సరాలలో జాతిపరం చేయుబడ్డ పరిశ్రమలను నిర్వహించడానికి లేబరు ప్రభుత్వం నియమించిన ప్రభుత్వసంస్థల జాపితా పూర్తి అవుతుంది. పైన వివరించిన యేసంస్థలలోకూడా బ్రిటిషు కార్మికవర్గానికి ఎలాంటి పలుకుబడి లేకపోవడంమాట అటుంచి, యధార్థానికి యీ పరిశ్రమలలో లేబరుపార్టీ "సంస్కరణ"వల్ల కార్మికుల స్థితిగతులు మరింత అధ్వాన్నమయినాయని చెప్పడానికి ఎలాంటి సందేహమూ లేదు. పాతకంపెనీల డైరక్టర్లతో ఏకమై ప్రభుత్వ సంస్థలలో కూర్చున్న ట్రేడ్ యూనియన్ ఆఫీసర్లు పెద్దపెద్ద జీతాలను పుచ్చుకుంటూ పరిశ్రమలను, జాతిపరం చేయడాన్ని ఒక కొత్తసాకుగా తీసుకొని, కార్మికవర్గం పైననే మరింత ఒత్తిడి తెచ్చిపెడుతున్నారు. కార్మికులు తమ న్యాయమైన హక్కులకోసం యే ఉద్యమాన్ని లేవదీసినా, యిదివరలాగానే యిప్పుడూ అధికారులనుండి వ్యతిరేకత తప్పడంలేదు. కార్మికుల కోర్కెలను "ప్రజల ప్రయోజనాలకోసం" అనే సాకుతో నిరాకరించుతున్నారు.

ఇక జాతిపరంచేయుబడ్డ పరిశ్రమలలో మేనేజిమెంటుకూ కార్మికులకూ మధ్యవున్న సంబంధాలు యిదివరకు పెట్టుబడిదారీ యజమానులక్రింద పరిశ్రమలు వున్నప్పుడు ఎలాగున్నాయో యిప్పుడూ అలాగే వున్నాయి. అందులో ఏమీ మార్పుకనపడటంలేదు. లేబరు నాయకులే ఒప్పుకుంటున్నట్లు ప్రభుత్వబోర్డుల వైఖరియెడ కార్మికులకు అపనమ్మకం, అసంతృప్తి ఎప్పటిలాగానే వున్నాయి. గనికార్మికుల ప్రతినిధి అబ్ మొఫట్ వ్యాఖ్యానించినట్లు కార్మికులు "ఇదివరకు యజమానులను ఏ దృష్టితో చూచారో యిప్పుడూ అదృష్టితోనే చూస్తున్నారు." కొత్తమేనేజర్లకూడా వెంటి

మేనేజర్లు చెందిన వర్గానికి చెందినవారే. వీరు కూడా కార్మికులయెడ వ్యతిరేకదృష్టినే ప్రదర్శింపుతున్నారు. జాతిపరం చేయబడ్డ పరిశ్రమల లోని పరిస్థితులనుగురించి లేబరు వారపత్రిక "న్యూ స్టేట్సుమన్ అండ్ నేషన్" యిలా వ్రాసింది:

"కొంతమంది అనుకొంటున్నట్లుగా సమాజపరం చేయబడ్డ పరిశ్రమలకూ వ్యక్తిగత యజమానుల చేతులలోవున్న పరిశ్రమలకూ పెద్దగా భేదంలేదు. మామూలు కార్మికులదృష్టికి కొత్తగా ప్రభుత్వం ఏర్పరచినబోర్డులు లివర్పులేక ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్‌లాంటి పెద్దపెద్ద గుత్త పెట్టుబడి సంస్థలకంటే భిన్నంగా కనపడటంలేదు. సామాన్యకార్మికుడికి ఈబోర్డులు అందుబాటులోవుండవు. అతనికి నిత్యమూ సంబంధంవుండే మేనేజిమెంటు ప్రతినిధులు దాదాపు యిదివరకు తా నెరిగిన మనుష్యులే. వ్యక్తిగత పెట్టుబడిదారుల పరిశ్రమల లక్ష్యం లాభాలు సంపాదించడం; కొత్తగా నియమించ బడిన బోర్డులు అదే పనిని జరుపుతున్నాయి. పనిచేస్తున్న కార్మికునికి యీ రెండింటిలో భేదం పెద్దగా కనపడటంలేదు. అంతేకాదు. జీవితకాలమంతా తా మలవరచుకొన్న అలవాట్లను అటు మేనేజర్లుగాని, యిటు కార్మికులుగాని మార్చుకొని కొత్త పరిశ్రమలలో "నూతనోత్సాహంతో" పాల్గొనడం అంత తేలికయినపని కాదు. అందులో ముఖ్యంగా చాలమంది మేనేజర్లూ, క్రింది ఆఫీసర్లూ దీనినంతా ఒక 'న్యూసెన్సు'గా పరిగణిస్తూ యిదంతా "పారిశ్రామిక ప్రజాస్వామిక" మనే భ్రమపై ఆధారపడిన నాన్‌సెన్సు ఉద్దేశాలుగా వారు నమ్ముతున్నప్పుడు దానిని సీరియస్‌గా తీసుకోవడం మరీకష్టం"

బ్రిటిష్ కార్మికునికి చక్కటి వర్గదృష్టి వుంది. లేబరు పార్టీవారు పరిశ్రమలను జాతిపరం చేయడంలోని నిజమైన అర్థాన్ని చాల తొందరగా గ్రహించుకోగల శక్తి అతనిలో వుంది. అతని ప్రయోజనాలకు విరుద్ధంగా "ప్రజాస్వామిక సోషలిజం" అనే ముసుగుక్రింద పెట్టుబడిదారీ విధానాన్ని అలాగే అట్టిపెడుతున్నారనే విషయాన్ని బ్రిటిష్ కార్మికుడు స్పష్టంగా అర్థం చేసుకొంటున్నాడు.

5

ఇనుమూ, ఉక్కూ పరిశ్రమలను జాతిపరం చేసేందుకు అట్లీప్రభుత్వపు అడ్డంకులు

ఈసంవత్సరం ఆకురాలుకాలానికి బ్రిటన్ మొత్తం పరిశ్రమలలో పదింట తొమ్మిది వంతులు యింకా జాతిపరం కాకుండా అలాగే ఉండిపోయింది. తాము ప్రవేశపెడుతున్న యీ "సంస్కరణలను" చర్చిల్ పార్టీ మొట్ట మొదటసారిగా ఆమోదించే వరకు అట్లీ ప్రభుత్వం

వదలిపోయి, ఆగిపోయింది. లేబరు నాయకులు ప్రవేశపెట్టిన యీకొద్దిపాటి సంస్కరణ విజయమైనా - బ్రిటన్ ఆర్థిక విధానానికి వెన్నెముక, బ్రిటిష్ గుత్తవ్యాపారానికి మూలస్తంభమయిన ఇనుమూ - ఉక్కు పరిశ్రమను పునర్నిర్మాణం చేయడంపై ప్రధానంగా ఆధారపడివుంటుంది. ఈ పరిశ్రమను ప్రభుత్వం స్వాధీనం చేసుకోనంతకాలమూ యంత్రనిర్మాణమూ, ఎలక్ట్రికల్ ఇంజనీరింగూ, నౌకానిర్మాణమూ, ఆటోమొబైల్ పరిశ్రమా - యింకా బ్రిటిషు ఆర్థికవిధానంలోని అనేక ప్రధానశాఖలను జాతిపరం చేయడమన్న ప్రశ్నే ఉదయించదు. యంత్రనిర్మాణమూ నౌకానిర్మాణం - యీ రెండు పరిశ్రమలలోనే 30 లక్షల కార్మికులు పనిచేస్తారు. వీటియొక్క ఉత్పత్తి మొత్తం బ్రిటన్ జాతీయాదాయంలో అయిదోవంతు ఉంటుంది.

మూడున్నర సంవత్సరాలనుండి ఇనుమూ - ఉక్కు పరిశ్రమను జాతిసాత్తు చేయడానికి నిర్ణయించుకొన్నామని లేబరు నాయకులు నమ్మకంగా చెప్పుతూ వచ్చారు. ఎన్నికల సమయంలో చేసిన యీ పెద్దవాగ్దానాన్ని నెరవేర్చవలసిందిగా బ్రిటిష్ కార్మిక ప్రజలూ, లేబరుపార్టీ అనుయాయులూ అదేపనిగా గట్టిగా డిమాండుచేస్తూ వచ్చారు. కాని బ్రిటిషు పరిశ్రమలన్నిటికీ గుండెకాయ లాంటి దీని జాతిసాత్తుచేయడానికి ఉక్కు బడా పెట్టుబడిదారులు అడ్డుపడుతున్నారు. ఈ ఉక్కు పెట్టుబడిదారులంటే లేబరు నాయకులకు హడల్. ఈ పరిస్థితినుండి బయటపడేందుకు మితవాద సోషలిస్టు నాయకులు ఏమి చేశారు?

1948 అక్టోబరు 27 వ తేదీన లేబరు పత్రికలన్నీ అదేపనిగా గోలపెట్టగా - ఎట్టకేలకు అట్లీ ప్రభుత్వం ఎన్నాళ్లనుండో ఎదురుచూడబడుతున్న ఇనుమూ - ఉక్కు పరిశ్రమను జాతిపరం చేసే బిల్లును కామన్సు సభలో ప్రవేశపెట్టింది. ఇది షుమారు 300,000 కార్మికులు పనిచేసే పెద్దకంపెనీలకు మాత్రమే వర్తిస్తుంది. అవి "గ్రేట్ బ్రిటన్ ఇనుమూ - ఉక్కు కార్పరేషన్" అనే నూతన అధికార సంస్థ పరిపాలన క్రింద వుంటాయి. కాని యీ బిల్లులోవున్న ప్రధానలక్షణ మేమంటే - ప్రభుత్వం జాతిపరంచేయబడుతున్న యీ కంపెనీల వాటాలనుకొంటుంది. కాని ఆచరణలో వాటిని తనలో యిముడ్చుకొని తానే నిర్వహించదు; దానిపైనామమాత్రమైన కంట్రోలును మాత్రమే వుంచుకొంటుంది.

పెద్ద పెద్ద ఉక్కు కంపెనీలు స్వతంత్ర యూనిట్లుగానే ఉండిపోతాయి; తమ పాత పేర్లనూ, పాత "సాంప్రదాయాల"ను అలాగే అట్టేపెట్టుకుంటాయి. వెనకటి కేపిటలిస్టు మేనేజమెంట్లు అలాగే వుండి యథార్థంగా తమకిష్టమైనట్లూగానే యిప్పుడూ పెత్తనాలను చెలాయిస్తారు. వాటి రోజువారీ నిర్వహణ కార్యక్రమంలో జోక్యం కలుగజేసుకోడానికి ప్రభుత్వం తన కెలాంటి హక్కు లేకుండా చేసుకొంది. ప్రభుత్వ కార్పరేషన్‌కు ఉన్న అధికారమంతా మొత్తం ప్లానింగు మీద అజమాయిషీ చేయడం మాత్రమే - అంటే కంట్రోలు చేసే ఆకారం మాత్రమే. కేపిటలిస్టు డైరక్టరు "సమర్థతతో పనిచేయడం లేదని" ప్రభుత్వ కార్పరేషన్ తెలుసుకోగలిగితే - అప్పుడు అతన్ని తొలగించే హక్కును కలిగివుంటుంది.

ఈ విధమైన "హక్కులు" అవకాశాలూ తమకు లభించిన ఫలితంగా లేబరు ప్రభుత్వం ఉక్కు పరిశ్రమాధిపతులకు వారి వద్దవున్న స్టాక్ సిల్వలకు పూర్తి మార్కెట్టు రేటు ప్రకారం పరిహారాన్ని చెల్లించడానికి సిద్ధపడింది. వాటాలన్నింటిని ప్రభుత్వంపేర సంక్రమింప జేయు

దానికి బిల్లు 18 మాసాల వ్యవధి నిచ్చిందిగాబట్టి యీ లోపున ఉక్కు పరిశ్రమాధిపతులు మార్కెట్టులో వాటాల విలువను ఏదో విధంగా హెచ్చించడానికి పన్నాగం పన్న గలుగుతారు. ఈ విధంగా పరిహారంగా ప్రభుత్వం తమకు చెల్లించాల్సిన మొత్తాన్ని తామే హెచ్చుగా నిర్ణయించి పొందే అవకాశం వారికి కలుగుతున్నది. అంతే కాదు. చిన్నపాటి మధ్యరకం కంపెనీలను యీ బిల్లు జాతిపరం చేయడం లేదుగాబట్టి గుత్త పెట్టుబడిదారులు ప్రభుత్వం వద్దనుండి తాము పొందుతున్న పెద్ద పెద్ద మొత్తాలను, యింకా యితర విధమైన డబ్బును పై కంపెనీలలో పెట్టుబడిగా పెట్టి - తాము కావాలనుకుంటే తిరిగినూతన ఉక్కు గుత్త కంపెనీలను నిర్మించ వచ్చు.

పరిశ్రమలను యీవిధంగా బూటకంగా జాతీయం చేయడంలోకూడా లేబరుమంత్రులు మరొక చిత్రమైన అవకాశాన్ని కల్పించు కొన్నారు. ఈబిల్లుప్రకారం ఈ "సంస్కరణ" 1950 మే ఒకటవతేదీ నైనానే అమలులోకి వస్తుంది. అంటే మళ్ళీ బ్రిటన్‌లో జనరల్ ఎన్నికలువచ్చే ముందన్నమాట. కామన్సు సభలో కన్సర్వేటివ్ పార్టీ నాయకుడు ఆంతోని ఈడెన్ తమపార్టీ వచ్చే ఎన్నికలలో జయం పొందినపక్షంలో యీచట్టాన్ని తప్పకుండా రద్దుచేస్తుందని అప్పుడే ప్రకటించాడు. దీనికి సమాధానంగా 1950 లో జరిగే జనరల్ ఎన్నికలలో కన్సర్వేటివ్ పార్టీ అధికారంలోకి వచ్చేపక్షంలో యీచట్టాన్ని రద్దుచేసే హక్కు ఆపార్టీకి ఉంటుందనే విషయాన్ని లేబరుపార్టీ అంగీకరిస్తుందని లేబరు ఉపప్రధాని మారిసన్ వెంటనే తెలియజేశాడు. అందువలన తుట్ట తుదకు లేబరుపార్టీ చేయాలనుకున్న యీ శాసనం ఉత్తదేననీ, అది వారి ఎన్నికలస్టంటు మాత్రమేనని స్పష్టపడుతోంది.

ఆట్లీ ప్రభుత్వపు బిల్లు ప్యాసయినా కాకపోయినా - బ్రిటన్‌యొక్క ఉక్కు పరిశ్రమపై ఎవరు పెత్తనం వహించబోయేదీ యిదివరకే నిర్ణయం జరిగిపోయింది. జాతీయం చేయబడ్డ కంపెనీలలో మేనేజిమెంటులో వారి ప్రతినిధులను అట్టేపెడతామని లేబరు నాయకులు ఉక్కు పరిశ్రమాధిపతులకు యిదివరకే గ్యారంటీని యిచ్చారు.

ఇనుమూ - ఉక్కూ పరిశ్రమలను నిర్వహించే వ్యక్తుల స్వభావాలు

1946 లో లేబరు ప్రభుత్వం నియమించిన "ఐరన్ అండ్ స్టీల్ బోర్డు"లో వున్న వ్యక్తులనుబట్టే పరిశ్రమను నిర్వహించే ప్రభుత్వ కార్పొరేషన్‌యొక్క స్వభావం నిర్ణయమైపోయింది. ఆబోర్డును యీ కొత్త బిల్లును సరిగ్గా ప్రవేశపెట్టే ముందే రద్దుచేశారు. బోర్డులోవున్న 7 గురు సభ్యులలో అధ్యక్షునితో సహా నలుగురు పెద్దకంపెనీలయొక్క ప్రతినిధులే. నిజానికి బ్రిటిష్ఐరన్ అండ్ స్టీల్ ఫెడరేషన్ ప్రత్యక్ష ప్రతినిధులే అని చెప్ప వచ్చు. ఈ ఫెడరేషన్ అధ్యక్షుడు సర్ ఆండ్రూ డంకన్. ఇతడు చాంబర్లేన్, చర్చిల్ మంత్రివర్గాలలో సభ్యుడుగావుండి ఇనుమూ, ఉక్కు పరిశ్రమలలోని కార్మికులకు వ్యతిరే

కంగా పత్రికల్లోనూ పార్లమెంటులోనూ విపరీతమైన దుష్ప్రచారాన్ని చేయించాడు. బోర్డులో అనధికార సభ్యుడు సర్ అలెన్ బర్లో. యితడు కన్సర్వేటివ్ ఖజానాఆఫీసరు, కార్మిక ద్రోహి రాంసే మాక్డొనాల్డుకు అంతరంగిక కార్యదర్శిగా పనిచేశాడు. ఇక తతిమ్మా యిద్దరూ లింకన్ ఈవెన్సు, ఏ. కల్లిఘన్ అనే ట్రేడ్ యూనియన్ ఆఫీసర్లు. వీరు ప్రభుత్వదృష్టిలో కార్మికప్రతినిధులు. అయితే ఉక్కు పరిశ్రమను జాతీయం చేస్తున్నామనే ముసుగులో అట్లీ ప్రభుత్వం చేసే 'ఫార్సు'లో వీరిద్దరూ ముఖ్యపాత్రధారులే.

ఈవెన్సు బ్రిటిష్ ఐరన్ అండ్ స్టీల్ ట్రేడ్సు కాన్ఫెడరేషనుకు ప్రధాన కార్యదర్శి. కల్లిఘన్ నేషనల్ యూనియన్ ఆఫ్ బ్లాస్ట్-ఫర్నేస్ మెన్‌కు ప్రధానకార్యదర్శి. ఇద్దరూ లేబరుపార్టీ మితవాదముఠాకు చెందిన వారే. ఇద్దరూ ఉక్కు గుత్తపెట్టుబడిదారుల ప్రతినిధుల సూచనలననుసరించి ఐరన్ అండ్ స్టీల్ బోర్డులో పనిచేసి పెద్దపెద్ద జీతాలను తెచ్చుకొంటున్నారు.

ఇటీవల మార్గెట్‌లో జరిగిన ట్రేడ్సు యూనియన్ కాంగ్రెసులో ఉక్కుపరిశ్రమను జాతిపరం చేయడానికి వెంటనే తగినచర్యలను తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ అమాల్గమేటెడ్ యూనియన్ ఆఫ్ ఫౌండ్రీ వర్కర్లు ప్రతిపాదించిన తీర్మానం చర్చకు వచ్చినప్పుడు ఈవెన్సు, కల్లిఘన్ - యిద్దరూ లేచి తీర్మానాన్ని వ్యతిరేకించారు. ఈవెన్సు యీ తీర్మానం "నియంత్రణాన్ని"కి దారితీస్తుందంటూ "ఇంతటి క్లిష్టమైన, ముఖ్యమైన పరిశ్రమయొక్క భవిష్యత్తును నిర్ణయించేటప్పుడు ప్రభుత్వం తగినంత జాగ్రత్త తీసుకోవాల"ని తన అభిప్రాయాన్ని ప్రకటించాడు. ఫౌండరీ వర్కర్సు యూనియన్ నాయకుణ్ణి యిలాంటి తీర్మానాన్ని చర్చకు తీసుకొచ్చినందుకు వ్యక్తిగతంగా తీవ్రంగా ఎదుర్కొన్నాడు. కల్లిఘన్ మరొకడుగు ముందుకెళ్ళి ఫౌండ్రీ వర్కర్సు ప్రతిపాదించిన తీర్మానం "బ్రిటిష్ జీవిత పద్ధతులకూ, సాంప్రదాయాలకే విరుద్ధమనీ" ఉక్కు పరిశ్రమయొక్క సమస్యను "బ్రిటిషు పద్ధతిలో" పరిష్కరించవలసి ఉంటుందనీ అన్నాడు.

ఏ పద్ధతిలో చేయదలచుకొన్నారో ఉక్కు పరిశ్రమను జాతిపరం చేయడానికి లేబరుపార్టీ ప్రవేశపెట్టిన సూచనబిల్లు తెలుపుతూనేవుంది. భారీపరిశ్రమల అధిపతులలో ముఖ్యుడైన సర్ ఆండ్రూ డంకన్ పరిశ్రమ నిర్వహణకు నాయకత్వం వహించాడు; అలాగే యికముందుకూడా వహిస్తాడు.

6

ప్రభుత్వ బోర్డులలో అందరూ పెట్టుబడిదారీ ప్రతినిధులే

ఇంకా జాతిపరం చేయని యితర బ్రిటిషు పరిశ్రమల గతికూడా పైవిధంగానే నిర్ణయించివేశారు. అప్పుడే ప్రభుత్వం అయిదు కొత్తబోర్డులను నియమించింది. కాటన్ బోర్డు, రా కాటన్ కమీషన్, హోటల్సు ఎగ్జిక్యూటివ్, విదేశ ఆహార కార్పొరేషన్, వలసదేశాల అభివృద్ధి కార్పొరేషన్ – ఈ అన్నిసంస్థలలోనూ బడా పెట్టుబడిదారుల ప్రతినిధులకే ప్రముఖ పాత్ర.

కాటన్ బోర్డు (దూది) యొక్క నాయకత్వాన్ని సర్ రేమాండ్ స్ట్రీట్ కు అప్పగించారు ఇతడు చాలా సంవత్సరాలు మాంచెస్టర్ ఛాంబర్ ఆఫ్ కామర్సుకు కార్యదర్శిగా వున్నాడు. బట్టల మిల్లుల యజమానులందరికీ పైసంస్థ ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ బోర్డులో నలుగురు ఉద్యోగులుకూడా వున్నారు. అందులో ఒకతను బ్రిటనులో కెల్లా పెద్ద బట్టల మిల్లుల ట్రస్టుఅయిన కోర్టాల్డుకు మేనేజరు. వీరికితోడు మరొక యిద్దరు ట్రేడ్ యూనియన్ ఆఫీసర్లుంటారు. ఇక రా కాటన్ కమీషన్ (ముడిపత్తి)లో నాయకత్వం అంతా బ్రిటిష్ వలసదేశాల కాఫీ తేయాకుల తోటల సిండికేట్ ప్రతినిధిదే. హోటల్సు ఎగ్జిక్యూటివ్ కు అధ్యక్షుడు లార్డు ఇన్ మాన్. ఇతడు ఒక హోటల్సు ట్రస్టుకు యజమానీ, మరొక డజను జాయింటు స్టాక్ కంపెనీలకు డైరెక్టరూ. ఇతగాడు చర్చి అసెంబ్లీయొక్క ఆర్థిక కమీషనుకు కూడా అధ్యక్షుడుగా వుంటున్నాడు.

బ్రిటిషు కాలనీలను అభివృద్ధిచేయడానికని ఏర్పాటుచేసిన రెండు ప్రభుత్వసంస్థలలో నియమించిన సభ్యులు బాగా చెప్పుకోదగ్గవారే.

విదేశాల ఆహార కార్పొరేషన్: దాని ముఖ్య పనేమంటే ఆఫ్రికా, మరియితర బ్రిటిషు ప్రధాన దేశాలనుండి ఆహారపదార్థాలను దిగుమతి చేసుకోవడం. దీని నాయకత్వాన్ని ఎల్. ఏ. ప్లూమర్ కు యిచ్చారు. ఇతడు బీవర్ బ్రూక్ నడిపే కన్సర్వేటివ్ పత్రికలగ్రూపుకు ఒకప్పుడు మేనేజరుగా పనిచేశాడు. ఈ కార్పొరేషన్ లోకి మరొక నలుగురిని పాత వలసదేశ పరిపాలనలో పనిచేసిన ఆఫీసర్లను తీసుకొన్నారు. ఇంకా యిందులో లీవర్ బ్రదర్సుకు చెందిన బ్రహ్మాండమైన వలసదేశాలలోని ట్రస్టు డైరెక్టరైన యఫ్. శామ్యూల్ ఉన్నాడు. బ్రిటన్ కుచెందిన ఆఫ్రికా కాలనీలలో, ముఖ్యంగా నిగీరియాలోవున్న విశాలమైన ప్రాంతాలలోనూ, గోల్డుకోస్టులోనూ లీవర్ బ్రదర్సు పూర్తిగా యజమానులనే చెప్పవచ్చు. అక్కడ లీవర్ బ్రదర్సు ఏజెంట్లు లక్షలాది నీగ్రోలను బలవంతంగా ఊడిగంచేయించి కోటానుకోట్ల లాభాలను గడించుతారు.

కలోనయల్ డెవలప్ మెంటు కార్పొరేషన్

నూతనంగా ఏర్పడ్డ "కలోనియల్ డెవలప్ మెంటు కార్పొరేషన్"కు లార్డు ట్రిఫ్ గార్నె అధ్యక్షుడు. ఇతడు యిదివరకు లేబరుపార్టీ తరఫున పార్లమెంటు సభ్యుడు. ఇప్పుడు ఒక కలోనియల్ కంపెనీకి, ఒక పుగాకు ట్రస్టుకు, యింకా అనేక కంపెనీలకు డైరెక్టర్ గా ఉంటున్నాడు. ఇక కార్పొరేషన్ లోని యితర

సభ్యులు; ఆటోమొబైల్ గుత్తపెట్టుబడి దారుడైన సర్ మిల్సు థామస్ – ఇతడు "బ్రిటిష్ ఓవర్‌సీస్ ఎయిర్‌వేస్ కార్పొరేషన్"కు డిప్యూటీ చైర్మన్ కూడా. ఉద్ధకొత్త హెచ్. యన్. హ్యామ్–ఇతడు ఇండోనేషియాలోని బ్రిటిష్ కలోనియల్ సిండికేట్‌కు డైరెక్టర్.

ప్రభుత్వ కలోనియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన రాజకీయ విధానాన్ని గురించి కొంత కాలం క్రితం లార్డు ట్రెఫ్‌గార్న్ అసలు రంగును బయటపడేటట్లు ఒక ప్రకటన చేశాడు. లేబరుపార్టీతత్వం, కేపిటలిజం, రాచరికం – అన్నీ మూర్తీభవించిన యీ "పెద్దమనిషి" మలయా, గోల్డుకోస్టులాంటి వలసదేశాలలో బ్రిటిషు పెట్టుబడులకు రాబోతున్న ముప్పును గురించి నొక్కి వక్కాణించాడు. ఆప్రాంతాలలో సామ్రాజ్యవాదుల వలసదేశపీడననుండి విముక్తిచెందడానికి ప్రజలు జాతీయ స్వాతంత్ర్యోద్యమాలను ప్రచండంగా అభివృద్ధి చెందాయనికూడా గుర్తించాడు. మలయాలో యిటీవల జరుగుతున్న సంఘటనలు – (అక్కడకే బ్రిటిషు సామ్రాజ్యవాదులు ఇటీవల త్వరత్వరగా సైన్యాలను ఎగుమతి చేశారు) కలోనియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ అధ్యక్షుడు గమనించే అమాటలు అని వుంటారు.

– లేబరు ప్రభుత్వంయొక్క వలసదేశ విధానానికి నిజంగా సారథ్యం వహించే యీ లివర్ బ్రదర్సు, రాత్స్‌చైల్డ్స్, ట్రెఫ్‌గార్న్‌లూ "అన్నిటికంటే లాభాలే ప్రధానం" అనే అపవిత్ర బ్రిటిష్ కలోనియల్ పరిపాలనా విధానాన్ని ఒక్క పీస మెత్తుకూడా మార్చరు.

7

జాతీయంచేయబడ్డ పరిశ్రమలను నిర్వహిస్తున్న ప్రబుద్ధులు

బ్రిటన్ ఆర్థికవిధానంలోని వివిధశాఖలను "జాతీయం" చేసే సందర్భంలో లేబరు ప్రభుత్వం నియమించిన 18 బోర్డులూ, కమిటీలూ, కార్పొరేషన్‌లూ ఎవరెవరితో నింపబడివున్నాయో సంగ్రహంగా చూద్దాం.

ఈసంస్థలకున్న 18 అధ్యక్షులలో పదిమంది కేపిటలిస్టులు, ఐదుగురు ఉన్నత సివిల్ ఉద్యోగులు, ఇద్దరు లేబరుధనికులు, ఒక లేబరు ట్రేడ్‌యూనియనిస్టూ. ఈ జాబితాలో సరిగా మూడింట రెండువంతులు కేపిటలిస్టులే (లేబరు రంగుతోవున్న వారితోకూడా కలుపుకొంటే) ఈ 18 మందిలో ఒక్కడుమాత్రమే కేపిటలిస్టూ సివిల్ ఉద్యోగి కానిది. అతడు లార్డు సిట్రిన్!

ఈ నూతన ప్రభుత్వపు కార్పొరేషనుల అధ్యక్షులలో సివిల్ ఉద్యోగుల రకానికి చెందిన వారంతా ఆచరణలో పూర్తిగా కేపిటలిస్టు గ్రూపులతో కలసిపోతారనే విషయాన్ని గుర్తించవలసిఉంది. వారంతా పెద్ద పెద్ద అభివృద్ధి నిరోధక వర్గాలకు ప్రతినిధులు. మంత్రివర్గాలలో ఎలాంటి మార్పులొచ్చినా బ్రిటన్ [illegible] పాలనాయంత్రాన్ని నడిపే [illegible] కన్సర్వేటివ్ పార్టీ [illegible] గా [illegible]

అభిమానులుగానో తప్పకుండ వుంటారు. ఖచ్చితంగా వారు ఏదో ఒక కేపిటలిస్టు గ్రూపుకు గాని సిండికేట్‌కు గాని సంబంధించి ఉంటారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో నుండి రిటైర్ అయి పోగానే వారికి ప్రయివేటు కంపెనీలలో [illegible] సాధారణంగా యిస్తూ [illegible] పారిశ్రామిక బోర్డులలో [illegible] వర్గాల ప్రతినిధుల్లాగానే యీ సివిల్ ఉద్యోగులు కూడా అభివృద్ధి నిరోధక ధనికవర్గ కూటమి నుండి విడివడి వుండలేరు.

కాని దాదాపు అన్ని శాఖల్లోనూ కేంద్ర మేనేజమెంటును గుత్త పెట్టుబడిదారుల ప్రతినిధులకే అప్పజెప్పారు. అందులో చాల మంది సంపూర్ణంగా "ప్రభుత్వ పరిపాలనా నిర్వాహకులు" అయిన తరువాత తమ ప్రయివేటు ఉద్యోగాలకు రాజీనామాలిచ్చారు. ఈవిధంగా యితరుల విమర్శనుండి తప్పుకో చూశారు. ప్రయివేటు పారిశ్రామిక కంపెనీలూ, సిండికేట్లూ, బ్యాంకులూ తమవద్దవుండే బాగా అనుభవంగల డైరెక్టర్లనందరినీ యీపదవులలో వుంచుతారు. ఇది ప్రభుత్వ యిష్టంతోనే జరుగుతున్నది. ఇవి ఏవో రెండో రకపు కేపిటలిస్టు కంపెనీలు కాదని గుర్తుంచుకోండి. ప్రభుత్వబోర్డులలో వుండే వ్యక్తులు బ్రిటిన్‌లో వున్న కొన్ని పెద్ద గుత్తవ్యాపార సంస్థల యజమానులూ, డైరక్టర్లూ ఉంటారు. "ఇవే నగరంలోని కోటీశ్వర్ల కుటుంబాలకు స్తంభాలనదగిన కంపెనీలు" యీ వ్యక్తులే కొన్ని సంవత్సరాలుగా బ్రిటన్‌లో కార్మికవర్గానికి వ్యతిరేకంగా ఆర్థికంగానూ రాజకీయంగానూ పోరాడుతున్నారు.

వారిప్పుడు తాత్కాలికంగా "ప్రభుత్వంలో భాగమైన" పరిశ్రమలలోకి లేబరుప్రభుత్వ ఆఫీసర్ల ముసుగులో బదిలీ అయ్యారు. ఇక ఇప్పుడు పాలక ధనికవర్గాలకు లభించే అవకాశాలు ఎన్నోవిధాలుగా ఉంటాయి.

"జాతీయం" చేయబడటంవలన పెట్టుబడిదారులకు కలిగిన లాభాలు

ఒకటి: జాతిపరం చేయబడ్డ పరిశ్రమలపై తమపూర్తి పెత్తనాన్ని వుంచుకోడం మూలంగా గుత్త పెట్టుబడిదారులు కార్మికులు డిమాండ్ చేసే నిజమైన జాతిపరం చేయడాన్ని త్రోసివేసే అవకాశం యిప్పటికీ వుంటుంది. ఆష్ఫీల్డులూ, థామిస్సులూ, హిన్‌క్లేలూ యింకా యిలాంటి వారి సారథ్యం క్రింద నడుస్తున్న "ప్రభుత్వ భాగమైన" పరిశ్రమలను తమ గుత్తపెట్టుబడులకు లాభకరంగా వుండేటట్లు వినియోగించుకుంటారు. పారిశ్రామిక నిర్మాణానికీ, కార్మికులను వినియోగించుకోడానికీ, మార్కెట్టు విధానానికీ, సప్లై, ధరలూ మొదలగువాటికి సంబంధించిన సమస్యల నన్నింటినీ "జాతీయ ప్రయోజనాలకోసం" అనే ముసుగుక్రింద - పెట్టుబడిదారీ విధానపు సిద్ధాంతాల ప్రకారం నిరాఘాటంగా నిర్ణయించబడతాయి.

రెండు: గుత్తపెట్టుబడిదారులు ప్రభుత్వ ఉద్యోగులుగా చెలామణి అవుతూ, కార్మిక వర్గానికి లేబరుపార్టీ సభ్యులకూ వ్యతిరేకంగా తమకూ, తమవర్గానికి లేబరుప్రభుత్వంయొక్క అండను తెచ్చుకొంటారు. ఆఫీసర్ల అధికారాలను అండజేసుకొని ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నట్లు నటించుతూ, తాము మామూలుగా కార్మికులను పీడించుకొని తినే విధానాన్ని ఎలాంటి వెరువులేకుండా మరింత తీవ్రంగా కొనసాగిస్తారు. వారి జీవనప్రమాణాన్ని యింకా తగ్గిస్తారు. ఈవిధంగా వొత్తిడి చేసి పీడించుకొని తినడం ప్రయివేటు యజమానులకు సాధ్యంకానిపని. కాని యిప్పుడో లేబరుపార్టీ యంత్రమంతా వారివెనుక వుంది. గుత్తపెట్టుబడిదారులకు కన్సర్వేటివ్ పార్టీ చేసిపెట్టలేనిపనిని యీ లేబరు

పార్టీ యంత్రం చేసిపెట్టడానికి సిద్ధంగా వుంది. ప్రభుత్వబోర్డులలోని ధనిక కుటుంబాల ముఖ్యులకు లొంగిపోయి యీ "లేబరు డెరక్టరు" రకాలు అయిన ట్రేడ్‌యూనియన్ ఆఫీసర్లూ కార్మికులను బానిసత్వంలో అట్టేపెట్టి వుంచే బాధ్యతను తీసుకొన్నారు. జాతీయంచేయబడ్డ పరిశ్రమలలో వచ్చే ఎలాంటి సమ్మెలకూ ట్రేడ్ యూనియన్ నాయకత్వంయొక్క ఆమోదం, నాయకత్వమూ లేకుండా చేయగలిగారు. పరిశ్రమలను జాతీయంచేసే లేబరు పార్టీ విధానం ఆచరణలో గుత్తపెట్టుబడులకు బహు చక్కటి ఇన్స్యూరెన్సు స్కీముగా తయారయింది.

మూడు: ఈ విధంగా పరిశ్రమలను జాతిపరం చేయడంవలన ముఖ్యంగా ఏ పరిశ్రమలలో ఆధునిక ఉత్పత్తి సాధనాలు లేక పెట్టుబడిదారులలాభాలు తగ్గిపోతూవచ్చాయో ఆ పరిశ్రమలు బాగుపడ్డాయి. సంవత్సరాల తరబడిగా యంత్రాలను పునరుద్ధరించకుండా అశ్రద్ధచేసి నటువంటివన్నీ, ప్రపంచ మార్కెట్టుతో పోటీచేయగలశక్తిని కోలుపోయి నటువంటివన్నీ తమ వాటాదారులకు ఏ మాత్రం డివిడెండ్లను చెల్లించ లేక పోతున్నటువంటి పరిశ్రమలు యిప్పుడు సెక్యూరిటీల పేరుతో వందలాది లక్షల పౌన్లను ప్రభుత్వం వద్దనుండి పొందుతున్నాయి. రైల్వేకంపెనీ, పవర్ కంపెనీ బొగ్గుకంపెనీ, గాస్ కంపెనీల వాటాదార్లకే కంపెనీలు జాతీయం చేయబడటం మూలంగా 170 కోట్ల పౌన్లకుపైగా ముట్టచెప్పబడ్డాయి.

ఈ విధంగా బ్రిటీషు ప్రజలు చెల్లిస్తున్న పన్నులలో చాలా భాగం ప్రయివేటు యజమానుల జేబులలోకి పోతున్నాయి.

నాలుగు: అన్నిటికంటే ముఖ్యమైనది ఏమంటే - జాతిపరం చేయబడ్డ పరిశ్రమల గుత్త పెట్టుబడిదారులు పోగొట్టుకొనేది ఏమీ వుండదు. ప్రభుత్వానికి హరిచ్చేది ఏమీవుండదు ఈ వ్యవహారమంతా వారిదృష్టిలో తాత్కాలికమైనదిమాత్రమే. ఈ జాతీయం చేయడాన్ని బ్రిటిషు పెట్టుబడిదారులు తాత్కాలికంగా జరిగే ఘటనలాగానే భావిస్తున్నారు. తగిన సమయమొచ్చినప్పుడు తమ పరిశ్రమలను తిరిగి తామే వశపరచుకోగలమనీ, పాలకవర్గంచేతులో వున్న అన్ని సాధనాలను ఉపయోగించడానికి ఏవిధంగానూ సంకోచించరనీ పెట్టుబడిదారుల ప్రతినిధులు బహిరంగంగానే పలుకుతున్నారు చర్చిల్‌తోసహా కన్సర్వేటివ్ పార్టీ నాయకులు తాము వచ్చే జనరల్ ఎన్నికలలో గెలిచే పక్షంలో జాతిపరంచేసే యీ కార్యక్రమానికి స్వస్తిచెప్పి పాత యజమానుల హక్కులను తిరిగి నెలకొల్పుతామని బహిరంగంగానే ప్రకటించారు.

ఇదివరకు యిలాంటి సంఘటనలు జరిగిన ఉదాహరణ లున్నాయి. ప్రథమప్రపంచయుద్ధ కాలంలో రైల్వేలను ప్రయివేటు మేనేజమెంటునుండి తొలగించి, ప్రభుత్వం తన స్వాధీనంచేసుకొంది. కాని యుద్ధం ముగిసిన వెనువెంటనే రైల్వేకంపెనీల హక్కులు పరిపూర్ణంగా తిరిగి నెలకొల్పబడ్డాయి.

పెట్టుబడిదారీ వర్గాలు కూలద్రోయబడి, రాజకీయాధికారం కార్మికవర్గంచేతుల్లోకిరానిదే ఉత్పత్తి సాధనాలు జాతిపరమైనా - దాని ఫలితం పెద్దగా వుండదనేవిషయాన్ని బ్రిటిషు గుత్తపెట్టుబడిదారులు బాగా

గుర్తించారు. పరిశ్రమలను లేబరు పార్టీ జాతిపరంచేసే పద్ధతిని పెట్టుబడిదారులు ఎత్తుగడగా అంగీకరించడమేగాక దానిని ఆవిధంగా నిర్వహించడానికి కూడా యిష్టపడుతున్నారు. ఎందువల్లనంటే ఇది వారి స్థితిని బలహీనపరచడానికి బదులు బలపరచుతుంది. భవిష్యత్తులో యీ పరిశ్రమలను తమ హక్కుక్రిందకు తెచ్చుకునే అవకాశాలున్నాయి. ఈ మధ్యకాలంలో ప్రజలనుండీ, ప్రభుత్వాన్నుండీ విపరీతమైన లాభాలను గుంజుకోవచ్చు.

ఈలోపున గుత్తపెట్టుబడిదారుల ఏజెంట్లు జరుగుతున్న కార్యక్రమాన్ని తల్లక్రిందులు చేయడానికి పునాదిని తయారుచేస్తున్నారు. ప్రభుత్వం పేరుతో జాతిపరంచేయబడ్డ యీ పరిశ్రమలను నడుపుతూ ఆచరణలో పునర్నిర్మాణం, టెక్నికల్ అభివృద్ధి శక్తివంతంగా జరుగకుండా అడ్డుపెట్టుతూ విధ్వంస కార్యక్రమానికి పూనుకొన్నారు. పరిశ్రమలను పునర్నిర్మించీ, టెక్నికల్‌గా అభివృద్ధిచేయాలనే కార్మికుల, అభ్యుదయ ట్రేడ్‌యూనియన్ నాయకుల ప్రయత్నాలకు నూతన ప్రభుత్వ బోర్డులనుండి ప్రతిఘటన తప్పనిసరిగా వస్తోంది.

జాతిపరం చేయబడ్డ పరిశ్రమలలో కార్మిక ప్రతినిధులతో కూడిన "సలహా సంఘాలను" ఏర్పరచాలన్న కొద్దిపాటి సూచనకుకూడా ఎంతటి వ్యతిరేకత వస్తుందో మార్గేట్‌లో జరిగిన ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు బట్టబయలు చేసింది. కాని మరొకవైపున, బొగ్గు పరిశ్రమ జాతిపరం చేయబడిన తరువాత తన కార్యక్రమాన్ని పూర్తిచేయలేకపోయిందనీ, ఆర్థికంగా దెబ్బతింటున్నదనీ – కన్సర్వేటివ్ పత్రికలూ, పార్లమెంటులో కన్సర్వేటివ్ పార్టీ ప్రతినిధులూ విపరీతంగా గోలచేయడం ప్రారంభించారు. లార్డుహిన్‌డ్లీ నాయకత్వాన నడుస్తున్న నేషనల్ కోల్‌బోర్డు తప్పులనన్నింటినీ ఉదాహరణగాపేర్కొని, పెట్టుబడిదారీ విధానంయొక్క ఆధిక్యతను రుజువుచేయడం మొదలిడుతున్నారు.

కాబట్టి అంతా ప్లానుప్రకారమే కొనసాగిపోతోంది. అటు లేబరుపార్టీతోనూ, యిటు కన్సర్వేటివ్ పార్టీతో పొత్తువుంచుకొంటూ, తన స్వలాభం నిమిత్తం యిద్దరినీ ఉపయోగించుకొంటూ బ్రిటీషు గుత్తపెట్టుబడిదారీవర్గం ఎప్పటిలాగానే పవర్, ట్రాన్స్‌పోర్టు, ట్రేడ్, ఫైనాన్సు మొదలుగాగల జాతీయపరిశ్రమలపై తన దృఢమైన కంట్రోలును కొనసాగించుతోంది. ఈసందర్భంలో ఈ క్రింది విషయాన్ని మనస్సులో వుంచుకోవలసిన ఆవసరం ఉంది. లేబరు పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే – దేశానికంతటికీ ఆర్థిక సంస్థ అయిన బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండు జాతిపరం చేయబడింది. దానిని నిర్వహించే బోర్డులో 18 డైరెక్టర్లలో 17 గురు పెట్టుబడిదారుల ప్రతినిధులే. జార్జిగిబ్సన్ అనే ఒక్కడు మాత్రమే యితరవర్గానికి చెందినవాడు. ఇతడు మాజీ ట్రేడ్‌యూనియన్ నాయకుడూ, నార్త్ – వెస్టరన్ ఏరియా ఎలక్ట్రిసిటీ బోర్డుకు అధ్యక్షుడు. బ్రిటన్ ఆర్థిక విధానంలోని కీలకస్థానాలన్నీ లండన్‌నగరంలోని బడా పెట్టుబడిదారుల చేతులలోనే వున్నాయి.

లేబరునాయకులు పరిశ్రమలను జాతిపరం చేయడంలాంటి పచ్చిమోసం బ్రిటీషు లేబరు ఉద్యమ చరిత్ర మొత్తంలో ఎన్నడూ జరిగివుండలేదు.

8

పరిశ్రమలను యీవిధంగా జాతిపరం చేయడంవల్ల బ్రిటన్ పెట్టుబడిదారీ ఆర్థిక విధానంలోగాని విషయంలోగానీ ఎలాంటిమార్పూ రాలేదు. కాని దీనివల్ల లేబరుపార్టీని అతి ముఖ్యమైన ఫలితాలు ఎదుర్కొంటాయి.

ప్రభుత్వం ఏర్పరచిన నూతన పారిశ్రామిక బోర్డులు అటు గుత్త పెట్టుబడిదారులనూ, యిటు లేబరు నాయకులనూ – ఉభయుల పెట్టుబడిదారీ ప్రయోజనాల సిద్ధికోసం ఐక్యం చేసే జాయింటు కంపెనీ లాంటివి మాత్రమే కాని మరొకటికాదు. ఈ బోర్డులు దేశానికి ముఖ్యంగా కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా పని చేస్తాయి. ఆవిధంగా అగ్రలేబరు నిరంకుశ వర్గాలూ గుత్త పెట్టుబడిదారీ వర్గాలతో కలిసిపోవడం బ్రిటిషు సంస్కరణవాదంలో పరిణామం చెందుతున్న ఒక నూతన దశను తెలియజేస్తుంది. ఈరోజునబ్రిటన్‌లో అమలుజరుగుతున్న "పారిశ్రామిక సంస్కరణ"లో దాగివున్న నిజమైన ఉద్దేశాలివి.

ప్రభుత్వబోర్డులలో వున్న లేబరు ప్రతినిధులు తమ కేపిటలిస్టు వర్గభాగస్తులతో పోల్చి చూసుకుంటే తక్కువస్థాయిలోనే జూనియర్ భాగస్తుల్లాగా లొంగుబాటు తత్వంతో మెలుగుతూ, ఆర్థికవిధానాన్ని తమ కిష్టమొచ్చిన పంథాలో నడిపే స్థితిలో లేరనే చెప్పాలి. కాని యీ గుత్త పెట్టుబడివర్గాలతో సన్నిహితంగా కలిసి పనిచేయడంవలన వారి రాజకీయవర్గ దృక్పథంలో తప్పనిసరిగా మార్పు వచ్చితీరుతుంది. పార్టీయంత్రానికి పైభాగంలో ఒక కొత్త-రకపు లేబరు వ్యాపారస్తుల వర్గం ఉత్పన్నమవుతోంది. ప్రస్తుత ఆర్థికవిధానాన్ని ముఖ్యంగా పారిశ్రామిక గుత్తవ్యాపారాన్ని సంఘటితపరచి అట్టేపెట్టి వుంచవలసిన అవసరం వీరికైవుంది.

కొత్తబోర్డులలో లేబరు దొరలకు మాత్రమే పెత్తనాలు

ప్రభుత్వం ఏర్పరుస్తున్న యీ కొత్త పారిశ్రామిక బోర్డులలో లేబరు ఉద్యమంలో పని చేస్తున్న ఎవరినో ఒకరిని డైరక్టరుగా నియమించడం లేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కరుడుగట్టిన సంస్కరణ తత్వంగలిగిన నిరంకుశ ఉద్యోగులనూ, ఉన్నత స్థానాలలో ఉన్న లేబరు దొరలనూ ఏరి మరీ డైరక్టర్లుగా నియమిస్తున్నారు. ఆచరణలో అందులో చాల భాగం లేబరు పీఠాధిపత్యానికి చెందిన వారూ పార్టీనాయకులలో నుంచి పలుకుబడి గల వారూ ఉన్నారు.

లేబరు పార్టీయంత్రంలోని అన్నిశాఖలలో వున్నట్లే యిక్కడకూడా ట్రేడ్‌యూనియన్ నాయకులకు అత్యధిక ప్రాబల్యం ఉంటుంది. కేంద్ర, ప్రాంతీయ పారిశ్రామిక బోర్డులలో నియమించబడిన లేబరు ఆఫీసర్లలో చాల పలుకుబడి గలిగిన, కరుడుగట్టిన అభివృద్ధి నిరోధక ట్రేడ్‌యూనియన్ కార్యవర్గంలో రిటైర్ కాబడిన ప్రధాన కార్యదర్శులు మనకు స్పష్టంగా కనపడతారు. మచ్చుకు యీ క్రిందివారిని చూడవచ్చు:-ట్రాన్స్‌పోర్టుహౌను (లేబరుపార్టీ ప్రధాన కార్యాలయం)ను నడిపే నిరంకుశోద్యోగి జార్జిగిబ్సన్, ఇతడు ట్రేడ్స్‌యూనియన్

కాంగ్రెసు జనరల్ కౌన్సిల్‌కు మాజీ అధ్యక్షుడు. యిప్పుడు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండుకు డైరెక్టర్‌గానూ, నార్త్ - వెస్టరన్ ఏరియా ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్‌మన్‌గాను పనిచేస్తున్నాడు;- ఎబ్బ ఎడ్వర్డ్సు - యిదివరకు నేషనల్ యూనియన్ ఆఫ్ మైన్ వర్కర్సుకు ప్రధాన కార్యదర్శిగా వుండేవాడు. యిప్పుడు నేషనల్ కోల్ బోర్డులో సభ్యుడుగా ఉంటున్నాడు; సర్ జోసెన్ హాల్స్వర్త్, 'నేషనల్ యూనియన్ ఆఫ్ డిస్ట్రిబ్యూటివ్ అండ్ ఎలైడ్ వర్కర్సు'కు ప్రధాన కార్యదర్శిగా ఉండేవాడు. ఇప్పుడు నేషనల్ కోల్ బోర్డులో ఉంటున్నాడు; జాన్ బెన్‌స్టెడ్, రైల్వేమెన్ నేషనల్ యూనియన్‌కు ప్రధాన కార్యదర్శిగా ఉండేవాడు. యిప్పుడు బ్రిటిష్ ట్రాన్స్‌పోర్టు కమీషన్‌లో ఉంటున్నాడు; డబ్ల్యు. పి. అలెన్, ఇదివరకు అసోసియేటెడ్ సొసైటీ ఆఫ్ లోకోమోటివ్ ఇంజనీర్సు అండ్ ఫైర్‌మెన్‌కు ప్రధాన కార్యదర్శి - ఇప్పుడు రైల్వే ఎగ్జిక్యూటివ్‌లో; సర్ జాన్ స్టీఫెన్సన్, ఇదివరకు ప్లంబర్సు యూనియన్‌కు ప్రధాన కార్యదర్శి - ఇప్పుడు బ్రిటిషు సౌత్ అమెరికన్ ఏయిర్‌వేస్ కార్పరేషనుకు డిప్యూటీ చైర్మన్; లింకన్ ఈవెన్సు, ఇదివరకు బ్రిటిషు ఐరన్ అండ్ స్టీల్ ట్రేడ్సు ఫెడరేషన్‌కు ప్రధాన కార్యదర్శి - ఇప్పుడు ఐరన్ అండ్ స్టీల్ బోర్డులో సభ్యుడు (ఈబోర్డు సెప్టెంబరు 30 తేదీన రద్దుచేయబడింది) ఇక చిట్టచివరకు ట్రేడ్‌యూనియన్ నిరంకుశ వర్గానికి మూలపీఠాధిపతి అయిన లార్డు సిట్రైన్ కూడా 'బ్రిటిషు ఎలక్ట్రికల్ అథారిటీ'కి చైర్మన్ పదవిని అలంకరించాడు.

మంత్రులసన్నిహితులకు ఉద్యోగాలు

బెవిన్ సహచరులకూ, సన్నిహిత స్నేహితులకూ యిచ్చిన ఉద్యోగాలు లెక్కచెప్పితే ఎవరికైనా ఆశ్చర్యం వేయకమానదు. కేంద్ర, ప్రాంతీయ పారిశ్రామిక బోర్డులలో ఏడుగురుకుపైగా ట్రాన్స్‌పోర్టు అండ్ జనరల్ వర్కర్సు యూనియన్ మాజీఆఫీసర్లుంటారు. వారిలో విదేశాంగమంత్రి బెవిన్‌కు ఇదివరకు కుడి, ఎడమ భుజాలుగా వుండిన హెరాల్డుక్లే, జాన్‌క్లిఫ్, సర్ బెన్‌స్మిత్ లాంటి వారున్నారు.

ఇక లేబరుపార్టీ నాయకత్వంలో బెవిన్‌కు ముఖ్యపోటీదారుడూ, ఉపప్రధానమంత్రీ అయిన హెర్బర్టు మారిసన్ స్నేహితులుకూడా లేకుండాపోలేదు. బోర్డులలో యీగ్రూపుకు సంబంధించిన లార్డు లాథమ్, ఐ. జె. హేవార్డు మొదలుగాగల వారున్నారు. ఇందులో లార్డు లాథమ్ లండన్ లేబరుపార్టీలో మారిసన్‌కు కుడిభుజంలాంటివాడు. ఇంకా మరికొన్ని ఉద్యోగాలు లార్డ్ రుషోలమ్ నాయకత్వాన ఉన్న అభివృద్ధినిరోధక కో ఆపరేటివ్ నాయకుల ముఠాకు యివ్వబడినాయి. లార్డ్ రుషోలమ్ ప్రస్తుతం బ్రిటిష్ ట్రాన్స్‌పోర్టు కమీషన్‌లో సభ్యుడుగా ఉన్నాడు. ఇతడు రక్షణశాఖామంత్రి అలెగ్జాండరుకూ, రవాణాశాఖామంత్రి బర్న్సుకూ మిత్రుడు. లేబరు ముఠాకు సంబంధించిన యీ ఉద్యోగాలుగాక బోర్డులలో లేబరు కోటీశ్వరులైన లార్డు రాత్స్‌చిల్డు, లార్డు ట్రఫ్‌గార్నెలాంటివారున్నారు. వీరేగాక "డైలీ హెరాల్డు" స్కాటిష్ ఎడిటర్ సర్ ప్యాట్రిక్ డోలన్‌లాంటి లేబరుపార్టీలోని రియాక్షనరీ గ్రూపుకు చెందినవారుకూడా ఉన్నారు.

వీరంతా లేబరుపార్టీ నాయకత్వంలోని మితవాద ముఠాకుచెందినవారే. పార్టీలోని ప్రతిముఠా, ప్రతిగ్రూపూ యీఉద్యోగాలలో భాగం పంచుకొంది. వీరేగాక లేబరు నిరంకుశ వర్గంలోని మధ్యరకం కూడా ముఖ్యంగా రాష్ట్రీలకు చెందిన ట్రేడ్ యూనియన్ నాయకులు బోర్డులలోనూ, ముఖ్యంగా ప్రాంతీయ బోర్డులలోనూ వున్నారు.

తెగబలసిన జీతాలు

ఈ లేబరువాదుల వ్యక్తిగత ఆస్తులు పెట్టుబడిదారీ విధానంలో పూర్తిగా గ్యారంటీ చేయబడ్డాయి. ప్రభుత్వ పారిశ్రామిక బోర్డులలోని సభ్యులలో చాల మందికి విపరీతమైన జీతాలు యేడాదికి 3500 నుండి 5000 పౌన్లవరకూ ఉంటాయి. "ఎలక్ట్రిసిటీ అథారిటీ" చైర్మన్‌గా లార్డ్ సిట్రిన్ 8500 పౌన్లను తీసుకొంటాడు. బ్రిటిష్ కార్మికుడు సగటున యేడాదికి 300 పౌన్లను తెచ్చుకొంటాడు. అంటే సిట్రిన్ జీతంలో దాదాపుగా 30 వంతు మాత్రం వుంటుందన్నమాట. బోర్డులలోని సభ్యులకు తమ జీతాలకుతోడు సంవత్సరానికి కొన్నివేల పౌన్లను ప్రత్యేక అలవెన్సుల పేరుతో ముడుతుంది. ఉదాహరణకు నేషనల్ కోల్‌బోర్డులోని 9 గురు సభ్యులు వారి జీతాలు కాక 10000 పౌన్లను అలవెన్సుల పేరుతో పుచ్చుకుంటారు.

కేపిటలిస్టు వర్గాలతో లేబరువాదులకు సన్నిహిత సంబంధాలు

అయితే యీ నూతన లేబరుఉద్యోగులు డివిడెండ్లను గడించుకోనిమాట నిజమే. కాని వారికి ప్రభుత్వం చెల్లించే వేతనాలవల్ల వారి జీవనప్రమాణం దాదాపు కేపిటలిస్టువర్గం ప్రమాణానికి అందుకొంటుంది. అంతేకాదు. పరిశ్రమల పరిపాలకులుగా సమాజంలో వారి స్థానం, బోర్డులలో తమ కేపిటలిస్టు భాగస్తులతో సంక్రమించే సన్నిహిత సంబంధాలూ - వారిని బడా బూర్జువావర్గాల సాంఘికస్థితికి తీసుకెడతాయి. ఈవిధంగా బూర్జువావర్గంతో సంక్రమించే సన్నిహితసంబంధాల ఫలితాలను అప్పుడే మనం లార్డ్ సిట్రిన్ విషయంలోనూ యింకా ట్రేడ్ యూనియన్ దొరలైన ఈవెన్సూ, కల్లిఘాన్‌లలో మనం చక్కగా చూడవచ్చు. ఈ ప్రబుద్ధులు సెప్టెంబరులో జరిగిన ట్రేడ్సుయూనియన్ కాంగ్రెసులో వెంటనే జాతిపరంచేయడం "బ్రిటిషు సాంప్రదాయానికే, బ్రిటిషు జీవితవిధానానికే విరుద్ధం" అనే సాకుతో ఉక్కుపరిశ్రమను జాతీయం చేయాలన్న తీర్మానాన్ని ప్రతిఘటించారు.

ఈరకమైన వాదనలతోనే ఒకప్పుడు లేబరుద్రోహి రాంశేమాక్డనాల్డు నాటకం ఆడాడు. ఇందుకు అతన్ని ఆరోజులలో అతనిపార్టీ సహచరులు బ్రిటిషు రాజకుటుంబంయొక్క ప్రత్యేక రైళ్ళంటే చాల మోజుపడతాడని విమర్శించేవారు. ఈరోజున సిట్రిన్ ఈవెన్సు, కల్లిఘాన్ లాంటివారు తిరిగి పాలకవర్గం యొక్క సాంప్రదాయాలనే విపరీత విపత్కర పరిస్థితులలో జీవితాలు గడుపక క్రుగ్గుతున్న బ్రిటిషు కార్మికులపైన రుద్దుతున్నారు.

పరిశ్రమలను జాతిపరంచేస్తూ చేసిన చట్టాలలో ప్రభుత్వబోర్డులలో నియమించబడిన ట్రేడ్‌యూనియన్ అఫీసర్లు ట్రేడ్‌యూనియన్లలోని తమపదవులకు రాజీనామాపెట్టాలని ఒక నిబంధనఉంది. ఇది బోర్డులలో సభ్యులైన మాజీ ట్రేడ్‌యూనియన్ అఫీసర్లపై ట్రేడ్‌యూనియన్‌లో సాధారణ కార్మికసభ్యులు తమ పలుకుబడి ప్రసరింపజేసే అవకాశాన్ని అడ్డగిస్తుంది. కాని అదే సమయంలో పరిశ్రమల నిర్వహణలో ట్రేడ్‌యూనియన్ ఉద్యోగులు ప్రతినిధులకు ప్రధానపాత్ర వుంటుందనే భ్రమలను కల్పించారు.

లేబరుపార్టీ నాయకత్వంలో వస్తున్న మార్పు

ఈవిధంగా అట్లీ - బెవన్ ప్రభుత్వపు "పారిశ్రామిక సంస్కరణ" కారణంగా లేబరుపార్టీనాయకత్వం సహజంగా పెద్దమార్పు చెందుతోంది. ఈవిధంగా జీవితకాలమంతా ప్రభుత్వబోర్డులలో నేవుంటూ, తయారవుతున్న లేబరు పరిశ్రమాధిపతులు గుత్తపెట్టుబడి

దారుల ప్రతినిధులతో "జాయింటు బాధ్యత" అనే పేరుతో ప్రతినిత్యమూ మరింత సన్నిహితులవుతూ, తప్పనిసరిగా కార్మికవర్గానికి ప్రత్యక్ష శత్రువులుగా బయటపడుతున్నారు. ఇక కార్మికులను అణచిపెట్టి పీడించుకొని తినడానికి అలవాటు పడతారు. అందువల్ల ఈరకం యొక్క ఆర్థిక, సాంఘిక, పరిపాలనా, విదేశాంగ విధానాలు తన సభ్యులలోని నూతన సాంఘిక ప్రతిపత్తినిబట్టి పూర్తిగా నిర్ణయించబడతాయి.

ఈ సంస్కరణ యంత్రానికి నాయకత్వం వహించే రెండు ప్రధానగ్రూపులూ - రాజకీయనాయకుల పాతగ్రూపూ, ప్రభుత్వ మంత్రులూ, పరిపాలనా యంత్రంలో ఉండే ఆఫీసర్లూ యింకా వారి అనుచరులూ, వ్యక్తిగత పెట్టుబడిదారీ యజమానులతో కలసిపోయి సహకరించే పారిశ్రామిక నిర్వాహణ కర్తల నూతనగ్రూపూ - యీరెండూ ఒకదానితో మరొకటి వేరుపడి ఉండలేరు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకంవల్ల మొదటి గ్రూపులోని సభ్యులు రెండవగ్రూపులోకి వెళ్ళిపోయి, కార్మికవర్గానికి ద్రోహంచేసినందుకు పరిహారంగా జీవితకాలమంతటికీ ఉద్యోగాలు, పెద్దపెద్ద జీతాలనూ పొందుతారు. ఇదివరకు "బ్యారొనెట్", 'విస్కౌంట్' లాంటి టైటిళ్ళనూ పొందాలనే ఆశతో - అందుకు తగినట్లుగా చాలమంది లేబరు రాజకీయవేత్తలు తమ అభివృద్ధినిరోధక పంథాలను నిర్ణయించుకొనేవారు. అదేవిధంగా యిప్పుడుకూడా పారిశ్రామికంగా, ఆర్థికంగా లాభసాటి ఉద్యోగాలను సంపాదించుకొందామనే ఆశకొద్దీ యిదివరకంటే యింకా ఎక్కువగా అందుకనుగుణంగా మితవాద సోషలిస్టు నాయకులు తమ రాజకీయ పంథాలను నిర్ణయించుకోడం ప్రారంభించుతున్నారు. వారు ఎంతఖచ్చితంగా కార్మికవర్గ ప్రయోజనాలకు విరుద్ధంగా పనిచేస్తే అంత ఎక్కువగా ఉన్నత ఉద్యోగాలనూ, ఆస్తిపాస్తులను సంపాదించుకోడానికి అవకాశం ఉంటుంది.

గుత్తపెట్టుబడిదారీ వర్గాలతో యీవిధంగా లేబరు నిరంకుశవర్గాలు కలసిపోవడంలో పరిణామం చెందుతున్న రాజకీయ ఫలితాలు రోజారోజుకు ప్రతివిషయంలోనూ ప్రత్యక్షంగా అగుపడుతున్నాయి. లేబరు మంత్రివర్గాలపై బడుతున్న లేబరు పరిశ్రమాధిపతుల ప్రభావం ప్రభుత్వాన్ని స్వదేశ, విదేశ రాజకీయాలలో రోజురోజుకు కార్మికవ్యతిరేక, సోషలిస్టువ్యతిరేక పాలసీలను అనుసరించేటట్లు చేస్తున్నది. అంతేకాదు. లేబరు, కన్సర్వేటివ్ పార్టీల మధ్యనున్న భేదాలు క్రమేణా రూపుమాసిపోతున్నాయి. ఉభయులూ - వివిధ డిగ్రీలహెచ్చు తగ్గులలోనైనా - రెండు రకాల "సిద్ధాంత" ముసుగులను తగిలించుకొన్నప్పటికీ యీనాడు దేశంలో నిజంగా పెత్తనాన్ని చెలాయిస్తున్న గుత్తపెట్టుబడిదారీ విధానంపై ఆధారపడుతున్నారు.

అంతర్జాతీయ సంస్కరణవాదం చరిత్రాత్మకంగా తప్పనిసరిగా మొత్తంమీద పొందే పరిణామానికి బ్రిటిషు 'లేబరిజం' చెందుతున్న పరిణామం ఒక ఉదాహరణ మాత్రమే. కార్మికోద్యమంలో పాలకవర్గాల రహస్య ఏజెంటుగా సంస్కరణతత్వం రాజకీయరంగంలో మొట్టమొదట ప్రవేశించినప్పుడే - కొన్ని దశాబ్దాల క్రితమే - యీ పరిణామంయొక్క అంకురాలు ఏర్పడ్డాయి. బ్రిటిషు

"మూడో శక్తి" నాయకులు యీ పరిణామంలో యిప్పుడు పరిపూర్ణత్వాన్ని పొందుతున్నారు. కార్మిక వర్గంలో వున్న పెట్టుబడిదారీ సంస్కరణ రాజకీయ తత్వం అసలు పెట్టుబడిదారీ విధానంతోనే కలిసిపోయి ఏకమైపోయింది. ఇంకా విశాల దృష్టిని ప్రసరించి, అంతర్జాతీయ రాజకీయరంగంలో పరిశీలించి తే యిదే విధమైన పరిణామం పశ్చిమ యూరప్‌లోని మితవాద సోషలిస్టు పార్టీల నాయకత్వాలలో స్పష్టంగా ప్రతిబింబించినట్లు చూడగలం. వారు మార్షల్ ప్లాను అధినేతలకు వొంగి సలాములు కొడుతూ, ప్రపంచమంతటిలోకి దురాక్రమణతత్వంతో కండుగట్టిన గుత్తపెట్టుబడిదారులైన — అమెరికా కోటీశ్వరులకు బానిసల్లాగా పాదసేవ చేస్తున్నారు.

మితవాద సోషలిస్టు నాయకులు కార్మికవర్గ శత్రువు శిబిరాల్లోకి వెళ్ళిపోయి ద్రోహం చేసిన ఉదాహరణలు బ్రిటిషు లేబరు ఉద్యమ చరిత్రలో కొల్లకొల్లలుగా అగుపడతాయి. ఈరోజున కార్మిక ద్రోహి రాంశే మాక్డనాల్డుకు అచ్చంగా వారసులైన యీ లేబరు వ్యాపారులు తమయొక్క పరిపాలనా ఫలితంగా— బ్రిటన్‌లోని వర్గపోరాటం అంతమొందినదని గొంతెత్తి బాకాలూదుకొంటున్నారు

దౌర్భాగ్యపు అభివృద్ధి నిరోధకపు భ్రమలు! వర్గపోరాటం యొక్క సహజ పరిణామం "ట్రాన్స్‌పోర్టు హౌసు" దొరల— వారి తెరవెనుక సూత్రధారుల యొక్క ఆర్డర్లకు లొంగేదికాదు. ఈ ప్రబుద్ధులు కార్మికవర్గానికి సవాలును విసురుతూ, పీడకవర్గాల నుండి సహాయాన్ని తెచ్చుకొంటూ— తాము లేదంటున్న వర్గపోరాట మహాసంగ్రామంలోనే — తప్పనిసరిగా సంభవించే తమ అంతానికి తామే బాటను వేసుకొంటున్నారు.

—క్రాస్‌రోడ్స్‌నుండి
(1948 లోని 47, 48 సంచికలు)

సోషలిస్టుపార్టీల నాయకులు శ్రామికవర్గానికి ద్రోహంచేశారు........కార్మిక వర్గాన్ని మోసగించుటలోనూ, జాతీయత అనే విషంతో కార్మికవర్గానికి మత్తియడం లోనూ, సామ్రాజ్యవాద ప్రభుత్వాలకు వీరు సహాయపడ్డారు.

(సోవియట్ కమ్యూనిస్టుపార్టీ చరిత్ర - 34 వ పేజీ.)

నూతన ప్రజాతంత్రంనుండి సోషలిజంవైపు పురోగమనం

ప్రజాతంత్ర పోలెండులోని అనుభవాలు

— విజయ

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం రెడ్ ఆర్మీ, సోవియట్ యూనియన్ సాయంతో తూర్పు యూరప్ దేశాలు నూతన ప్రజాతంత్ర రాజ్యాలు ఏర్పర్చుకున్నాయి. కార్మికవర్గ నాయకత్వంక్రింద కష్టజీవులకు రాజకీయాధికారం వచ్చింది. తూర్పు యూరప్‌లో అలా ఏర్పడ్డ ప్రజాతంత్ర రాజ్యాలలో పోలెండు ఒకటి. నూతన ప్రజాతంత్ర పోలెండులో గత మూడు సంవత్సరాల అనుభవం పరిశీలిస్తే నూతన ప్రజాతంత్రంనుండి సోషలిజంవైపుకు పురోగమనం ఎలా జరుగుతోందీ బోధపడుతుంది.

నూతన ప్రజాతంత్రం సోషలిజానికి బాట వేస్తుంది

సోషలిజాన్ని నిర్మించేందుకు ముందు ఏ దేశంలోనైనా కొన్ని అనుకూల రాజకీయార్థిక పరిస్థితులు ఏర్పడాలి. సామ్రాజ్య వాదులను, దేశీయ బూర్జువా, ఫ్యూడల్ వర్గాలను ఓడించి కార్మికవర్గ నాయకత్వం క్రింద కష్టజీవులంతా కలిసి రాజ్యాధికారాన్ని స్థాపించాలి; పెద్ద పరిశ్రమ లన్నింటిని బ్యాంకులను జాతీయపరం జేయాలి. జమిందారీ, భూస్వామిక వగైరా ఫ్యూడల్ వర్గాలను అంతంజేసి దున్నేవానికే భూమి హక్కును సంక్రమించేట్లు భూమిని పునర్విభజించాలి. విదేశీ వ్యాపారమంతా ప్రభుత్వమే సాగించాలి; దేశవ్యాపారాన్ని కంట్రోలు చెయ్యాలి. చిన్నపరిశ్రమలలోను, వ్యాపారంలోను దిగబడివున్న పెట్టుబడిదారీ శక్తులు గ్రామాల్లో ధనిక రైతులు సాగించే దోపిడీని హద్దులలో వుంచడానికి ప్రభుత్వం ఒకప్లానుప్రకారం దేశీయ ఆర్థిక విధానాన్ని కంట్రోలు జేస్తూవుండాలి.

ఈ విధమైన రాజకీయ ఆర్థిక పరిస్థితులు నూతన ప్రజాతంత్రంక్రింద యేర్పడేలా వీటి నాధారంగాగాని సోషలిజంవైపుకు పురోగమించడానికి మార్గం ఏర్పడుతుంది. యుద్ధానంతరం పోలెండులో యేర్పడినది యిలాంటి నూతన ప్రజాతంత్రవిధానమే.

1947 ఏప్రియల్ నెలలో జరిగిన పోలిష్ వర్కర్సుపార్టీ (కమ్యూనిస్టుపార్టీ) కేంద్ర కమిటీ సమావేశంలో పోలెండు ఆర్థికవిధానం గూర్చి యిలా నిర్వచించారు. "సోషలిస్టు పెట్టుబడిదారీ చిన్నవుత్పత్తి దారుల, సాంఘిక ఆర్థికశక్తులతో కూడుకొన్న మిశ్రమవిధానమే మన ఆర్థిక విధానం" ఈ ఆర్థికవిధానం తాత్కాలికమైనది మాత్రమే. సోషలిజానికి పురోగమించేందుకు అవసరపరిస్థితుల నేర్పరచడమేనని దీని ప్రధానోద్దేశం. ఈ మిశ్రమ విధానంలోని సోషలిస్టు వుత్పత్తిరంగం పెంపొందేట్లు, క్రమక్రమేణా కేపిటలిస్టు, చిన్న వుత్పత్తిదారీరంగాలు అంతమై వాటి స్థానేగూడ సోషలిస్టు వుత్పత్తి పద్ధతి అమలులోకి వచ్చేట్లు కార్మికవర్గం పోరాడుతుంది. కాని యీ పరిణామము ఒక్కగంతువేయుట ద్వారా ఏర్పడేదిగాదు. నూతన రకమైన వర్గ పోరాటాలతోకూడుకొన్న కఠినమైన మార్గం. నూతన ప్రజాతంత్ర పోలెండులో యీ పరిణామము యెలా సంభవించుతోందీ పరిశీలిద్దాం.

పోలెండు నూతనప్రజాతంత్ర ఆర్థికవిధానం

పోలెండు ఆర్థికవిధానంలో సోషలిస్టు, పెట్టుబడిదారీ చిన్న వుత్పత్తిదారీ శక్తులున్నాయని పైనచూశాం. దేశఆర్థికవిధానంలో వీటి ఒక్కొక్కదానిస్థానం, పాత్రయేమిటో పరిశీలిద్దాం.

1. సోషలిస్టు శక్తులు :—

కేంద్ర స్థానిక ప్రభుత్వాలు, సహకార సంఘాలునడిపే పెద్ద, మధ్యరకపు పరిశ్రమలు జాతీయపరం చేయబడిన బ్యాంకులు, రైల్వేలు బస్సులు, లారీలు, బోటులు, స్టీమర్లు, ఓడలు ద్వారా రహదారీ సౌకర్యాలు, ప్రభుత్వసహకార సంఘాలు నడిపే విదేశీ, దేశీయ టోకు, చిల్లరవ్యాపారాలు, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు - యివన్నీ పోలెండు మిశ్రమ ఆర్థిక విధానంలోని సోషలిస్టు శక్తులు కేంద్ర స్థానిక ప్రభుత్వాలు, సహకార సంఘాలు నడిపే పరిశ్రమల ద్వారా వుత్పత్తి అయ్యే సరకు మొత్తం దేశంలో తయారయ్యే పారిశ్రామికోత్పత్తిలో నూటికి 85 వంతులుండంటే సోషలిస్టు నిర్మాణం కొనసాగించేందుకు ఎంత బలిష్టమైన పునాది యేర్పడిందో వూహించవచ్చును. మొత్తం యంత్ర చేతిపరిశ్రమలలో పనిజేసే కార్మికుల్లో నూటికి 75 వంతులు సోషలిస్టు రంగంలోని పరిశ్రమలలో పనిజేస్తున్నారు. దీన్నిబట్టికూడ నూతన ప్రజాతంత్ర ఆర్థిక విధానంలో సోషలిస్టు రంగం బలాన్నీ, పాత్రని గుర్తించవచ్చును. బ్యాంకులు, టోకువ్యాపారం, రాకపోకల సౌకర్యాలు అన్నీ ప్రభుత్వం చేతిలో వుండడంవలన ఒక ప్లాను ప్రకారం వుత్పత్తిని సాగించడానికి, కేపిటలిస్టు శక్తులు పైకి రాకుండా కంట్రోలు చేయడానికి అవకాశ మేర్పడింది. మొత్తం టోకు వ్యాపారం, అంతొదాదాపు ప్రభుత్వపు సహకార సంఘాలే నడుపుతున్నాయి. నూటికి 4½ వంతులు మాత్రమే ప్రయివేటు వ్యాపారస్థుల చేతుల్లోవుంది. చిల్లర వ్యాపారం మాత్రం యింకా నూటికి 70 వంతుల వరకు ప్రైవేటు వ్యాపారస్థుల చేతుల్లోవుంది. అయినా టోకు వ్యాపారమంతా ప్రభుత్వం (నూటికి 59.1 వంతులు), సహకార సంఘాలు (నూటికి 36.6 వంతులు) నడుపుతూ వుండడంచేత ప్రయివేటు వర్తకుల చేతుల్లోవున్న చిల్లర వ్యాపారాన్ని ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం కంట్రోలు చేయడానికి వీలౌతోంది. ప్రభుత్వ టోకు, సహకార వ్యాపార సంస్థల ద్వారానే ధాన్య సేకరణ, సప్లయి, పంపకం బాధ్యతలు నూటికి 86 వంతుల వరకు నిర్వహింప

బడుతున్నాయి. అందుచేత ఆహారధాన్యాలలో దొంగ వ్యాపారం చాలవరకు రద్దు అయింది.

వ్యవసాయరంగంలో ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలే సోషలిస్టు శక్తులు. ఇంకా భూమి స్వంతఆస్థిగానే వుందిగాబట్టి సహకార వ్యవసాయ సంఘాలు సోషలిస్టుశక్తులుగా మారలేదు. ప్రభుత్వ వ్యవసాయక్షేత్రాలక్రింద మొత్తం సాగుభూమిలో నూటికి పదివంతులు మాత్రమేవుంది. మొత్తం ధాన్యోత్పత్తిలో నూటికి $7\frac{1}{2}$ వంతులు మాత్రమే యీ క్షేత్రాల ద్వారా తయారు అవుతోంది. అందుచేత వ్యవసాయరంగంలో యింకా సోషలిస్టు శక్తుల అధిక్యత రాలేదు.

మొత్తంమీద పోలెండు ఆర్థికవిధానంలో పారిశ్రామిక, ద్రవ్యరంగాలలోను రహదారీ సౌకర్యాలపై, టోకువ్యాపారంమీద సోషలిస్టు శక్తులు అధిక్యతను సంపాదించాయి. కాని దీనిఅర్థం పూర్తిసోషలిస్టు వుత్పత్తి విధానం, పోలెండులో యేర్పడిందనిగాదు. ఎందుచేతనంటే ఇంకా నూటికి 14 వంతులు చిన్న యంత్రపరిశ్రమలు కేపిటలిస్టుల చేతుల్లో వున్నాయి. యివిగాక చేతిపరిశ్రమలు వగైరా చిన్న వుత్పత్తిలో అధికభాగం సోషలిస్టు రంగంలోకి యింకా రాలేదు. వ్యవసాయం దాదాపు అంతా స్వంతఆస్థి సిద్ధాంతంమీదనే నడుపబడుతోంది.

2. కేపిటలిస్టు శక్తులు:—

పెద్ద, మధ్యతరగతి పరిశ్రమలు జాతీయం చేయబడ్డాయింకా 18000 పారిశ్రామిక భవన నిర్మాణ కర్మాగారాలు ప్రైవేటువ్యక్తుల చేతుల్లో వున్నాయి. వీటిల్లో 2 లక్షల కార్మికులు పనిజేస్తున్నారు. ఇవిగాకుండా ప్రయివేటు చేతిపరిశ్రమలదారులు యింకా చాలమంది వున్నారు. వీళ్ళక్రింద పనిజేసే కార్మికులుగూడ యింకా తగిన సంఖ్యలోనే వున్నారు. ప్రైవేటు టోకువ్యాపారం, పెట్టుబడిదారి పద్ధతులలో నడిపే చిల్లరవ్యాపారం, రైతుకుటుంబాలు, ట్రాన్స్‌పోర్టు వగైరా ప్రైవేటుకంపెనీలు, వివిధ రకాల దళారీ వ్యాపారస్తులు మున్నగు వాళ్ళంతా కేపటిలిస్టు శక్తులుగా పోలెండు ఆర్థికవిధానంతో వ్యవహరిస్తున్నారు.

3. చిన్నవుత్పత్తిదారీ శక్తులు:—

పేద, మధ్యతరగతి కుటుంబాలలో నూటికి 90 కుటుంబాలు చిన్న వుత్పత్తిదారీ శక్తులే. 1 లక్ష 40 వేల సంఖ్యలోవున్న వివిధ రకాల చేతివృత్తులు (ఈ వృత్తులపై 3 లక్షల 27 వేలవరకు ప్రజలు ఆధారపడివున్నారు) దాదాపు చిల్లరవ్యాపారస్థుల కుటుంబాలు. ఇవన్నీగూడ చిన్నవుత్పత్తిదారీ శక్తులుగా పరిగణింప బడుతున్నాయి.

పోలెండు మిశ్రమ ఆర్థిక విధానంలో యిమిడివున్న వివిధ సాంఘిక, ఆర్థిక శక్తులు యివి. మొత్తం మీద సోషలిస్టు శక్తులు బలిష్ఠంగా వున్నా, కేపిటలిస్టు, చిన్నవుత్పత్తిదారీ శక్తులను తక్కువ అంచనా వేయుటకు ఏమాత్రం వీలులేదు. ఒక్కొక్క రంగంలో పనిజేస్తున్న వివిధశక్తుల జనాభా దామాషాను తీసుకొంటే ఆలా తక్కువఅంచనా వేయడం సోషలిజం వైపుకు పురోగమించడానికి జరిగే పోరాటానికి యెంత హానికరమో బోధపడుతుంది. మొత్తం జనాభాలో సోషలిస్టు రంగంలో నూటికి 24 రు, కేపిటలిస్టు రంగంలో నూటికి 14గురు, చిన్న వుత్పత్తిదారీ రంగంలో నూటికి 62 మంది పనిజేస్తున్నారు. దీన్నిబట్టి సోషలిస్టు సమాజ నిర్మాణం సాగించేందుకు నూటికి 62 వంతులుగావున్న చిన్నవుత్పత్తిదారీ శక్తులను సోషలిజం వైపుకు మార్చడానికి మిగిలివున్న గ్రామ, పట్టణ పెట్టుబడిదారీ వర్గాలను అంతంజేయడానికి యెంతో పోరాటం సాగించాలి.

పెట్టుబడిదారీ విధానంలో నుంచి సోషలిజం వైపు పురోగమించే మధ్యకాలంలో యేర్పడే పరివర్తన దశకు నూతన ప్రజాతంత్ర మని పేరు

ఈదశలో వర్గపోరాటం నశించదు. లెనిన్ చెప్పినట్లు అది యింకా తీవ్రమౌతుంది. పెద్ద పరిశ్రమలనుండి ఊడబెరకబడిన బూర్జువా వర్గం, మిగిలివున్న కేపిటలిస్టు రంగంలోను, చిన్న వుత్పత్తిదారీ రంగంలోను తిష్టవేసి సోషలిస్టు రంగాన్ని అభివృద్ధి కానీయకుండా నూతన ప్రజాతంత్రంనుండి సోషలిజంవైపుకు పురోగమించనీయకుండా తీవ్రనిరోధం కల్పిస్తుంది అందుచేత సోషలిజంలోకి నూతన ప్రజాతంత్రంనుండి పురోగమనము తీవ్రవర్గ పోరాటాలతో కూడుకొని వుందిగాని శాంతియుతంగా సోషలిజంలోకి ప్రవేశించగల మనేది తప్పుడు సిద్ధాంతం; సోవియట్ యూనియన్ సోషలిస్టు సమాజాన్ని నిర్మించడంలో గడించిన అమూల్య, దివ్యానుభవానికి అది వ్యతిరేకం.

సోషలిజంతప్ప మధ్యేమార్గం లేదు

నూతన ప్రజాతంత్రవిధానం సోషలిజం వైపుకు పురోగమించడానికి అవసరమైన పరివర్తనదశమాత్రమే నని పైన చూశాం. అందుచేత యీ పరివర్తనదశను స్థిరపరచడ మంటే దీనినుండి సోషలిజంవైపుకు పురోగమించ నిరాకరించడం అన్నమాట. అంతే గాకుండా నూతన ప్రజాతంత్ర వ్యవస్థనుండి మరల కేపిటలిస్టు విధానానికి తిరోగమించడ మన్నమాట. (యుగోస్లోవియాలో టిటోముఠా చేస్తున్నదివే) ఎందుచేతనంటే పరివర్తనదశగా యేర్పడిన నూతనప్రజాతంత్రంమీద యెంతో కాలం నిలబడివుండడం సాధ్యంగాదు. ఈ విషయాన్ని పోలెండుకు అన్వయింపచేస్తూ పోలిష్‌వర్కర్సు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడైన హిలారీమింక్ యీ క్రిందివిధంగా చక్కగా వివరించాడు :- "నెమ్మదిగానైనా పోలెండులోగూడ కేపిటలిస్టుశక్తులు అభివృద్ధి అవుతున్నాయి. గ్రామాల్లోని కేపిటలిస్టు శక్తులు (ధనికరైతులు) కూలీల శ్రమశక్తిని కొల్లగొడుతూ, ధాన్యం డబ్బు రూపంలో అప్పులు పెడుతూ గ్రామాల్లో దోపిడీని యింకా కొనసాగిస్తూనే వున్నారు. దీనివలన ఒక విషయము స్పష్టమౌతోంది. నూతన ప్రజాతంత్రం ముందుకు జయప్రదంగా పురోగమించాలంటే కేపిటలిస్టు శక్తులను పూర్తిగా వుత్పత్తిరంగాన్నుండి తొలగించడమే గాకుండా చిన్నవుత్పత్తి విధానాన్నిగూడ సోషలిస్టువిధానంగా మార్చాలి. నూతన ప్రజాతంత్ర ఆర్థికవిధానంతో సంతృప్తిపడి దాన్ని స్థిరపర్చడంగానీ, మిగిలివున్న కేపిటలిస్టు శక్తులతో రాజీగా పోవడంగానీ, చిన్నవస్తూత్పత్తి విధానాన్ని అలాగే అట్టిపెట్టి వుంచడంగాని చేయడమంటే పెట్టుబడిదారీ వ్యవస్థను పునఃస్థాపితం చేయడమేనని ఆచరణలో స్పష్టపడుతోంది.

“అయినా మధ్యమార్గాన్ని అన్వేషించే కొంతమంది మనలోగూడ లేకపోలేదు. వీరు యిలా వాదిస్తున్నారు: “నూతన ప్రజాతంత్ర విధానంక్రింద మనం యెంతో సాధించాం. యింతవరకు దిట్టపర్చుకోకుండా ముందుకు పురోగమించవలసిన అవసరమేముందిప్పుడు? పెట్టుబడిదారీ విధానానికి, సోషలిజానికి మధ్య మూడోమార్గంగావున్న ప్రస్తుతపు విధానాన్ని స్థిరపర్చడం మంచిది” వీరిలోనే మరొకశాఖ యిలా వాదిస్తోంది: “సోషలిజంవైపుకు పురోగమించడానికి పట్టణాలలో పెట్టుబడి

దారీ శక్తులను ఉత్పత్తిరంగంనుండి ఊడబెరికితే సరిపోతుంది. గ్రామాల్లో నేడున్న చిన్న ఉత్పత్తిదారీ విధానాన్ని అలాగే కొనసాగించాలి. అప్పుడు వ్యవసాయం లో తప్ప అన్ని రంగాలలో సోషలిజం ఏర్పడుతుంది. వ్యవసాయంమాత్రం చిన్న ఉత్పత్తిదారీ పద్ధతిలో కొనసాగుతూవుంటుంది. అంటే పెట్టుబడిదారీ గ్రామాలు, సోషలిస్టు పట్టణాలు తయారౌతా యన్నమాట.

వీటి అర్థం ఏమిటి? నూతన ప్రజాతంత్రం నుండి సోషలిజంవైపుకు పురోగమించకుండా దాన్ని స్థిరపర్చాలని, పట్టణాలలో సోషలిజం గ్రామాల్లో చిన్నఉత్పత్తిదారీ విధానం అమలు పర్చాలనీ వాదించే వారంతా సోషలిజానికీ, పెట్టుబడిదారీ విధానానికీ మధ్యేమార్గంగా చూపెడుతూన్న మార్గం ఆచరణలో కేపిటలిస్టు మార్గంతప్ప మరేమీ కాదు. ఎందుచేతనంటే సోషలిస్టు శక్తులచేత ఓడించబడిన కేపిటలిస్టు శక్తులు, "రోజూ, నిత్యం కేపిటలిజాన్ని పుట్టించే చిన్నఉత్పత్తిదారీ రంగం"లో చేరుతాయి. అచ్చటినుండి పెరిగిపెద్దదైఅసలు నూతన ప్రజాతంత్ర విధానాన్నే తలక్రిందులు చేయడానికి తీవ్రకృషిజేస్తాయి. నూతనప్రజాతంత్ర ఆర్థిక విధానానికి మూలమైన సోషలిస్టు శక్తులనే మ్రింగివేసేందుకు తయారౌతాయి; పెట్టుబడిదారీ విధానాన్ని పునః స్థాపితం చేయడానికి పూనుకుంటాయి.

"సోషలిజంవైపుకు పురోగమించే దేశాలకు ప్రజాతంత్రరాజ్యాలకు, నూతన ప్రజాతంత్రాన్ని నెలకొల్పేందుకు పోరాటం గావించే పెట్టుబడిదారీ దేశాలకు, వేయేల ప్రపంచానికంతకూ సోవియట్ యూనియన్ వేసిన బాటే ఆచరణీయమైనది. ఈ బాటన పురోగమించడానికి వివిధ దేశాలు తమ ప్రత్యేక జాతీయ పరిస్థితుల కనుగుణ్యంగా విభిన్నమార్గాలు అవలంబించవచ్చు. అంతే. భూమి, గనులు, పరిశ్రమలు వగైరా సామాజిక ప్రధాన ఉత్పత్తి సాధనాలను, పంపకవిధానాన్ని సమాజపరం జేసి అన్నిరంగాలలో పెట్టుబడిదారీ విధానాన్ని అంతంజేయడమే సోషలిస్టు నిర్మాణానికి మార్గం.

"మనం నూతన ప్రజాతంత్ర విధానంద్వారా సోషలిజంవైపుకు పురోగమించడమనేది మన ప్రత్యేక జాతీయ లక్షణం. అయితే దీని అర్థం 'ప్రస్తుతపు నూతన ప్రజాతంత్ర వ్యవస్థను స్థిరపర్చుకుని కూర్చోవడమే సోషలిజం స్థాపించడ' మని గాదు. అది పూర్తిగా తప్పుడు సిద్ధాంతం. ఆబాట కేపిటలిజం వైపుకు తిరోగమించేది గాని సోషలిజంవైపు పురోగమించేది గాదు. నూతన ప్రజాతంత్ర పోలెండు నుండి సోషలిస్టు పోలెండుకు పురోగమించడమొక్కటే సరియైన మార్గం"

(లాస్టింగ్ పీస్ అండ్ పీపుల్సు డెమాక్రసీ పక్షపత్రిక, ఏప్రియల్ 1-1948)

సోషలిజంవైపు పురోగమించడానికి కార్మికవర్గ పోరాటం

పెట్టుబడిదారీ విధానంనుండి సోషలిజానికి దారితీసే పరివర్తనకాలంలో వర్గపోరాటం తగ్గిపోదు. పైగా అనేకరెట్లు తీవ్రమౌతుంది. నూతన ప్రజాతంత్ర వ్యవస్థలోని సోషలిస్టు శక్తులపై ఆధారపడి కార్మికవర్గం పరిశ్రమల లోను వ్యవసాయంలోను శేషించివున్న పెట్టుబడిదారీ ధనికరైతు శక్తులపై తీవ్రపోరాటాన్ని కొనసాగించడంద్వారానే సోషలిజానికి పురోగమించడం సాధ్యమౌతుంది.

1948 జులై నెలలో పోలిష్‌వర్కర్సు పార్టీ కేంద్రకమిటీ ప్లీనం సమావేశంలో యీ విషయాన్ని గూర్చి కూలంకషంగా చర్చించి, ప్రస్తుతపు దశలో పట్టణాలలోను, గ్రామాల్లోనూ, పెట్టుబడిదారీ శక్తులపైన వర్గపోరాటాన్ని తీవ్రపర్చి సోషలిజంవైపు పురోగమించేందుకు స్పష్టమైన కార్యక్రమం తీసుకోబడింది. పరిశ్రమలలో జాతీయపరం కాకుండా మిగిలివున్న 18000 వివిధరకాల పరిశ్రమాగారాలలో అధికభాగాన్ని ప్రభుత్వ యాజమాన్యం క్రిందకు తెచ్చేందుకు చిన్నవృత్తి పరిశ్రమలను మరింత అధికంగా సహకార పద్ధతులపై కొనసాగించేందుకు, అందుకు కావలసిన ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని వాటికి విరివిగా యిచ్చేందుకు, నిర్ణయించ బడింది. దీనితో పట్టణాలలో శేషించివున్న పెట్టుబడిదారీ శక్తుల నిర్మూలించి పరిశ్రమలన్నింటినీ సోషలిస్టు పద్ధతులపై కొనసాగించేందుకు అవకాశ మేర్పడుతుంది. అయితే యీపని ఒక్కకలం పోటుతో, ఒక్కనాటితో సాధ్యమయ్యేదిగాదు. 18000 పరిశ్రమాగారాలలో తిష్టవేసివున్న కేపిటలిస్టు శక్తులపై తీవ్రవర్గ పోరాటాన్ని సాగిస్తూ తదితర చిన్నవృత్తి పరిశ్రమదారులను సోషలిస్టు పంథాకు సహకార సంఘాలలో సమైక్యపర్చి ఆకర్షించడం ద్వారా క్రమక్రమేణా సాధ్యమౌతుంది.

చిల్లర వ్యాపారంలో అధికభాగాన్ని వినిమయ, పంపకం (కన్‌స్యూమర్ అండ్ డిస్ట్రిబ్యూటివ్) సహకార సంఘాలను విరివిగా నెలకొల్పి వాటి ద్వారా సాగించాలని కార్యక్రమము తీసుకోబడింది. టోకు వ్యాపారంలో మిగిలివున్న ప్రైవేటు వర్తకాన్ని రద్దుచేయడానికి నిర్ణయించబడింది. దీనితో టోకు, చిల్లరవ్యాపారంగూడ ప్రభుత్వ విధానంలోకి వచ్చి వస్తువుల సక్రమ సరఫరా, దొంగ వ్యాపారాన్ని పూర్తిగా తొలిగించడం, ప్రజలకు అందుబాటులో ఉండే స్థిరమైన ధరలు అమలులోకి రావడం జరుగుతుంది.

అయితే పరిశ్రమలలో పైవిధంగా సోషలిజాన్ని స్థాపించినంతమాత్రాన దేశమంతటా సోషలిజం ఆచరణలోనికి రాజాలదు. ఎందుచేతనంటే సోషలిజం పట్టణాల్లోని పరిశ్రమల్లో మాత్రమే నిర్మించబడేది కాదు. గ్రామసీమల్లోనూ, వ్యవసాయంలోను కూడా సోషలిస్టు నిర్మాణం జరిగితే దేశమంతటా సోషలిజం సుస్థిరమైన పునాదితో అమలు జరుగుతుంది.

ఈ పై పనులన్నీ ప్రజాతంత్ర ప్రభుత్వానికి కొంతవరకు సులభంగా సాధ్యమయ్యేవే. ఎందుచేతనంటే ప్రధానపరిశ్రమలన్నీ బ్యాంకులు, రహదారిసౌకర్యాల టోకు, విదేశీవ్యాపారం-

యీ రంగాలలో సోషలిస్టుశక్తుల ఆధిక్యత యింతకుముందే నెలకొల్పబడివుంది. కాని వ్యవసాయంలో సోషలిస్టు శక్తులను అభివృద్ధి చేయడం బహుకష్టమైనపని. ఎందుచేతనంటే వ్యక్తిగత రైతాంగ ఆర్థిక విధానం అమల్లో వున్నంతకాలం గ్రామ ఆర్థికవిధానంలో ధనిక రైతుల ప్రాబల్యం మెండుగానే వుంటుంది. స్వంతఆస్తివిధానంలో తప్పనిసరిగా పెట్టుబడిదారీ విధానం పుట్టుకొస్తూంటుంది.

"చిన్న ఉత్పత్తివిధానం పెట్టుబడిదారీవిధానానికి, బూర్జువావర్గానికి పుట్టిల్లు. పెట్టుబడిదారీ శక్తులు అనుక్షణమూ, అనుదినమూ ఆకస్మికంగాను నిరంతరం పెద్దఎత్తున చిన్న ఉత్పత్తి విధానంనుంచి ఉత్పన్నమౌతుంటాయి" అని లెనిన్ ఒకచోట చెప్పాడు. మరొకచోట "రైతాంగం కడపటి పెట్టుబడిదారీ వర్గం" అని లెనిన్ పేర్కొన్నాడు.

నేటి పోలెండు వ్యవసాయం నూటికి 90 వంతుల వరకూ చిన్నఉత్పత్తి విధానపద్ధతుల్లో కొనసాగింప బడడం వలన గ్రామాల్లో సోషలిజం నిర్మించడం బహుకష్టంతో కూడుకున్న కార్యం. అందుచేత వ్యవసాయాన్ని సోషలిస్టు పద్ధతులపై (సమిష్టి వ్యవసాయ క్షేత్రాల ద్వారా) పునర్నిర్మాణం జేసే ముందు కొంత కార్యక్రమం కొనసాగించవలసి ఉంటుంది. ఈ విషయాన్ని గూర్చి కొమిన్‌ఫారం, యుగోస్లోవియా పార్టీలోవున్న పరిస్థితిని గూర్చి గావించిన చరిత్రాత్మక తీర్మానంలో యీవిధంగా స్పష్టపరచబడింది.

"భూస్వామ్య వర్గాన్ని (ధనిక రైతులతో సహా) పెట్టుబడిదారీ వర్గాన్ని పూర్తిగా నిర్మూలించాలంటే దానికి చేయవలసిన ముందు కార్యక్రమం ఇది. గ్రామాలలో అభివృద్ధి అవుతున్న పెట్టుబడిదారీ విధానం మీద తీవ్రప్రతిబంధాలు అమలుపర్చి, కార్మికవర్గ నాయకత్వం క్రింద కార్మిక కర్షక (కష్టం పనిజేసే గ్రామీణ ప్రజలు) ఐక్యతను దిట్టపరచి, సమిష్టి వ్యవసాయానికి అవసరమైన యంత్రాలను ఉత్పత్తి చేయగల సోషలిస్టు పరిశ్రమలను పెంపొందించవలసి వుంది. ఇదేమీ చేయకుండా ఊరికే త్వరబడినందువల్ల కలిగేహాని అపారమైంది. పై కార్యక్రమాన్ని జాగ్రత్తగా అచరిస్తూ ముందుకు వెళ్ళినప్పుడే గ్రామాలలోని పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మూలించడానికి సాధ్యపడుతుంది"

('జనత' 1వ సంచిక 15వ పేజీ)

పైనవివరించిన పరిస్థితులు ఏర్పడకుండానే సోషలిస్టు సమిష్టి వ్యవసాయక్షేత్రాలను ఉత్తి పరిపాలనాచర్యలద్వారా (అడ్మినిస్ట్రేటివ్) స్థాపించబూనుకోవడం పెటీబూర్జువా దుందుడుకువిధానంతప్ప మార్క్సిజం, లెనినిజం కాదు. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ దివ్యచరిత్రగూడ దీన్నే బోధిస్తూంది గ్రామసీమల్లో పెట్టుబడిదారీ శక్తులను అదుపులో పెట్టి క్రమంగా వాటిని తొలగించే విధానాన్ని సమిష్టి వ్యవసాయక్షేత్రాల స్థాపనకు ముందు లెనిన్ - స్టాలిన్ పార్టీయైన బోల్షివిక్ పార్టీ అవలంబించుటవలననే బీద మధ్యతరగతి రైతాంగాన్ని తనచుట్టూ సమీకరించుకోగల్గింది: కార్మికవర్గ నాయకత్వ-

క్రింద కార్మిక, కర్షక (కష్టించి పని జేసే గ్రామపేదలు) విప్లవఐక్యతను సుస్థిరంజేయ గల్గింది. గ్రామీణ ప్రజాసామాన్యంనుండి ధనికరైతులను వేరు చేయగల్గింది! రైతాంగం మొత్తంగా సమిష్టి వ్యవసాయ పద్ధతులవలంబించడానికి అనువైనపరిస్థితులను ఏర్పర్చగల్గింది.

ఆట్టిపరిస్థితులు ఏర్పడగానే ధనికరైతులను అదుపులోవుంచే కార్యక్రమము వదిలివేసి ఒక వర్గంగా అంతంచేయడానికి పూనుకోవడం సాధ్యమైంది. వ్యవసాయాన్నంతా మొత్తంగా సోషలిస్టుపద్ధతులలో పునర్నిర్మించి గ్రామ సీమలలో శాశ్వతంగా వర్గతారతమ్యాలను అంతం జేయగల్గింది. ఇది సోవియట్ కమ్యూనిస్టుపార్టీ దివ్యానుభవం.

గ్రామాల్లోని పెట్టుబడిదారీ శక్తులను అదుపులో ఉంచుటకు కార్మికవర్గ పోరాటం

సోషలిజంవైపుకు పురోగమించే దేశాలన్నిటికీ సోవియట్ యూనియన్ వేసిన బాటనే నూతన ప్రజాతంత్ర పోలెండు నడుస్తోంది. సమిష్టి వ్యవసాయక్షేత్రాల స్థాపన తలపెట్టి ముందుతీసుకోవలసినకార్యక్రమాన్ని వేసుకుంది. గ్రామాల్లోని పెట్టుబడిదారీ శక్తులు వృద్ధిపొందకుండా అదుపులో వుంచడానికి కొన్ని ముఖ్యమైన చర్యలు తీసుకోబడ్డాయి. ఈ సందర్భంలో ప్రధానమైనచర్య యేమంటే ధనిక రైతుల దోపిడీనుండి వ్యవసాయ కూలీలను రక్షించడం. అందుకుగాను కనీస జీవనభృతి ఏర్పరచబడింది. దీన్ని యివ్వనిరాకరించే ధనికరైతులపై తీవ్రచర్య తీసుకోబడుతుంది. పనిగంటల విషయంలోనూ, తదితర విధాల ధనికరైతులు వ్యవసాయ కూలీలను దోచుకోకుండా గూడా తగు రక్షణలు ఏర్పర్చబడ్డాయి. వ్యవసాయకూలీ ప్రతినిధులతో గూడిన కమిటీలకు యీరక్షణలపట్ల సక్రమముగా అమలుజరిగేటట్లుపరిశీలించడానికి తగు అధికారాలు ఇవ్వబడ్డాయి.

(అ). 1948లో పోలెండుదేశ మంతటా పంటలు పుష్కలంగా పండాయి. రైతులవద్ద ముఖ్యంగా ధనికరైతులవద్ద నున్న అదనపు ధాన్యాన్నంతా ప్రభుత్వం సేకరించింది. మధ్య, పేదరైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ధాన్యంధరలను నిర్ణయించింది. ఈ విధంగా పేద, మధ్యతరగతి రైతులకు గిట్టుబాటుగా వుండే ధరలు అమలుపర్చడం, అదేసమయంలో ధనికరైతుల అధీనంలో వున్న ధాన్యం దొంగమార్కెట్టులోకి పోకుండ పట్టణప్రజలు వగైరా నిమిత్తదార్లకు అందుబాటులో వుండేధరలకు సరఫరా చేయడం జరిగింది. మొత్తం ధాన్యసేకరణ పంపకం అంతా సహకారసంఘాలు, ప్రభుత్వం కొనసాగించాయి. ధాన్యసేకరణా పంపకం పనులపై అజమాయిషీ పనినంతా వ్యవసాయకూలీలు పేద మధ్యతరగతి రైతులచే ఎన్నుకోబడిన ప్రజాకమిటీలకు అప్పగించారు. ఈ కమిటీలలో ధనిక రైతుల ప్రతినిధులకు యిదివరకున్న స్థానాలన్నిటిని ఊడబెరికారు. ఆ విధంగా ధనిక రైతుల ప్రాబల్యం తగ్గించబడింది.

(అ) పన్నులవిధానంగూడ తీవ్రంగా సంస్కరించబడింది. గ్రామాలలో భూమి పన్ను తదితర పన్నుభారం ధనికరైతులు మోసేట్లు సంస్కరణలు ప్రవేశపెట్టబడ్డాయి. పేదరైతులకు భూమిశిస్తు లేకుండా జేయబడింది. ఈ మొత్తాన్నంతా ధనికరైతులనుండి వసూలు చేయబడుతోంది. ఇదిగాక వ్యవసాయాదాయంపై వృద్ధిక్రమానుసారం ధనికరైతుల నుండి ఆదాయపుపన్ను వసూలుచేయబడుతోంది. స్థానిక ఉద్యోగుల కట్టుకుని వ్యవసాయాదాయపుపన్ను ఎగగొట్టడానికీ, ధనికరైతులు గావించే కుట్రలను సాగనివ్వకుండా చేయడానికీ, అలాంటి లంచగొండి వుద్యోగులను కఠినంగా శిక్షించడానికీ, పైనవివరించిన ప్రజాకమిటీలకు పూర్తి అధికారాలు యివ్వబడ్డాయి.

(ఇ) పేద, మధ్యతరగతి రైతులకు చౌక అప్పులు యివ్వడం వగైరా ధన సహాయం యిదివరకంటే అధికం చేయబడింది. గతసంవత్సరం (1947లో) గ్రామ ప్రజలకు ప్రత్యేకించిన అప్పు మొత్తంలో చాలభాగం స్థానికోద్యోగులతో ధనిక రైతులకున్న ప్రాబల్యాన్నిబట్టి పేదరైతులకు జేరనీయకుండా కొట్టేశారు. ఈ సంవత్సరం అలా జరగకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టాలుజేసింది. బ్యాంకులు సహకార పరపతిసంఘాలు పేద, మధ్య తరగతి రైతులకే అధికభాగం ఉపయోగ పడేటట్లు ఆసంస్థలను సంస్కరించింది. గ్రామీణులకు ప్రత్యేకించిన అప్పులనుండి ముందు పేదరైతులకు యివ్వాలి. వాటికి వడ్డీలేకుండా చేయబడింది. కొన్ని సందర్భాలలో ఉచిత అప్పులుగూడ యివ్వబడ్డాయి. స్వల్పవడ్డీరేటుపైన దీర్ఘకాలపు వాయిదాలపై తీసుకొనేందుకు మధ్యతరగతి రైతులకు వసతు లేర్పర్చబడ్డాయి. ధనికరైతులు ఇదివరకువలె యీ సంస్థలను వినియోగించుకోకుండా కట్టుదిట్టాలుచేయబడ్డాయి. వ్యవసాయపరికరాలను,యంత్రాలను సరఫరాజేసే ప్రభుత్వసంస్థలు ముందు పేదరైతుల అవసరాలు చూడాలనీ, వాటికి ప్రత్యేకంగా అనుకూలించే రేట్లకు పరికరాలను సరఫరాజేయాలనీ నిర్ణయించబడింది. ఆతరువాత మధ్యతరగతి రైతులకు సరఫరా జేయాలి. అప్పటికే యింకా పరికరాలు ఏమైన మిగిలివుంటే ధనికరైతులకని ప్రత్యేకంగా నిర్ణయించిన అదనపు రేట్లకు మాత్రమే వాటిని ధనికరైతులకు అమ్మాలని నిర్ణయించబడింది. ఈవిధమైన సునిశితమైన వర్గపంథాను అనులుపర్చడానికి పూర్తి అధికారాలతో వ్యవసాయకూలీ, పేద, మధ్యతరగతి రైతుప్రతినిధులతో గూడిన "వ్యవసాయ కమిషన్లు" అనే ప్రజాసంఘాలు స్థాపించబడ్డాయి.

(ఈ) గ్రామాల్లో పనిజేసే వినిమయ పంపకం సహకార వ్యవస్థలనుగూడ వ్యవసాయకూలీ, పేద, మధ్యతరగతి రైతులకే హెచ్చుగా వినియోగపడేటట్లు సంస్కరించబడినాయి. ఈ సహకారసంస్థలలో యింతవరకూ నూటికి 35 మంది గ్రామ ప్రజలు మాత్రమే పాల్గొంటున్నారు. ఇక ముందు అత్యధిక గ్రామప్రజానీకాన్ని యీసంస్థలలో పాల్గొనేటట్లు చేయడానికి తగిన ఏర్పాట్లు చేయబడ్డాయి. సహకారసంస్థలలో సభ్యత్వం సంపాదించడానికి ధనికరైతులు, పేదరైతులు, వ్యవసాయకూలీలు ఒకేరకమైన రుసుము చెల్లించే తప్పాడుపద్ధతి రద్దుచేయబడింది. కూలీలు, పేదరైతులవిషయంలో

సభ్యత్వరుసుం తగ్గించబడింది ధనికరైతుల విషయంలో అధికం చేయబడింది. అంతే కాకుండా ధనికరైతు సాధారణ సభ్యుడుగా మాత్రమే వుండవచ్చుగాని ఏ కార్యనిర్వాహక పదవికి ఎన్నుకోబడకుండాగూడ చర్య గైకొనబడింది. ఈవిధంగా కూలీలు, పేద రైతులు, ప్రజాబాహుళ్యంగా సహకార సంఘాలలో చేరడానికి అవకాశ మేర్పర్చబడింది. ఇదేవిధంగా ఈసంస్థలలో డబ్బు డిపాజిట్ చేసుకోవడం సందర్భంలోగూడ వర్గపంథా అమలుజరుగుతోంది; ఈ సహకార సంస్థల రోజువారీ నిర్వహణలలో గూడ తీవ్రమైన మార్పులు గావింపబడ్డాయి. కేవలం డైరెక్టర్ల బోర్డులే ప్రజలతో నిమిత్తంలేకుండ వ్యవహరించే పద్ధతిని అంతంజేసి ప్రజాసామాన్యం అధికంగా యీసంస్థల నిర్వహణలో పాల్గొనేందుకు ఏర్పాట్లు గావించబడ్డాయి. ఈవిధంగా నిజమైన ప్రజాతంత్రం ఈ సంస్థలలోగూడ అమలు జరిగేందుకు అవకాశం ఏర్పడింది.

(ఈ) పైవాటితోపాటు యింకా ముఖ్య సంస్కరణ కూడా ప్రవేశపెట్టబడింది. స్థానిక ప్రభుత్వశాఖలలో (ఆర్థికపరిపాలన వగైరా శాఖలు) ధనికరైతుల ప్రతినిధులు తిష్టవేసి కూర్చుని కేంద్రప్రభుత్వం ఉద్దేశించిన వ్యవసాయ సంస్కరణలను సాగనీయకుండా అభివృద్ధిని కుంటుపరుస్తూ గ్రామాల్లోని పెట్టుబడిదారీశక్తుల పెంపుదలకు దోహదమిస్తూ వచ్చారు. అందుకుగాను యీశాఖలన్నింటిని 'పర్జ్' జేసి (సంస్కరించి) ప్రజల యోగక్షేమాలకు హానికరంగా ప్రవర్తించిన నిరంకుశ వుద్యోగులనందరినీ ఊడబెరికి వారిస్థానే పేద ప్రజల నిజమైన ప్రతినిధులను ఎన్నుకోవడానికి ఒక ఉద్యమం ప్రారంభించబడింది. స్థానిక ప్రభుత్వసంస్థ లన్నింటికీ కొత్త ఎన్నికలు జరిపేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయి. జిల్లా, రాష్ట్రసంస్థలలో ప్రజా వ్యతిరేకులుగా పనిజేస్తున్నవాళ్ళను తక్షణమే ఊడబెరికేందుకు [ప్రజలవిశ్వాసాన్ని కోల్పోయిన ప్రతినిధులను వెనక్కిరప్పించడానికి (రీకాల్ చేయడానికి) నూతన ప్రజాతంత్రంలో ప్రజలకుహక్కువుంది] ప్రజలు పూనుకొంటున్నారు.

ఈవిధంగా గ్రామాలలోని పెట్టుబడిదారీ శక్తులు ఆర్థికంగా పెంపొందకుండ అదుపులో వుంచడానికి, వాటిని రాజకీయంగా ప్రజల నుండి దూరంజేయడానికి గ్రామాల్లో వర్గ పోరాటం మరింత సునిశితం జేయబడింది.

సహకార వ్యవసాయ ఉత్పత్తిసంఘాల స్థాపన సమిష్టివ్యవసాయ క్షేత్రాలకు బాట

పోలిష్ గ్రామాల్లోవున్న సహకారసంస్థలు చాలవరకు ధాన్యం, తదితర జీవితావసరవస్తువుల పంపకానికి, సరఫరాకు సంబంధించినవే గాని ఉత్పత్తికి సంబంధించినవిగావు. వ్యవసాయోత్పత్తి దాదాపు అంతా వ్యక్తుల చేతుల్లోనేవుంది. మొత్తం రైతు కుటుంబాలలో నూటికి ఒకవంతుగూడా యింకా సహకార వ్యవసాయోత్పత్తి సంస్థలను నెలకొల్పుకోలేదు. అంటే పెట్టుబడిదారీ విధానానికి 'పుట్టిల్లు' మూలం యింకా యథాతథంగానే

వుందన్నమాట. కేవలం ఆహారాన్ని వస్తువులను పంపకంజేసే సహకారసంస్థలే గ్రామాల్లోని పెట్టుబడిదారీ శక్తులను చావుదెబ్బ కొట్టలేవు. జమీందార్ల పెద్దభూస్వాములను తొలగించి పేదరైతులకు, వ్యవసాయకూలీలకు భూమిని సంక్రమింపచేట్లు ఒకపర్యాయం భూమి పునర్విభజన జరిగినప్పటికీ, ఇంకా భూస్వాములు ధనికరైతుల చేతుల్లో తగినంత భూమి వుంది. దీన్ని ఆధారంగాగొని ధనికరైతుల పేదరైతులతో ఉత్పత్తిరంగంలో పోటీబడి, మెల్లమెల్లగా చిన్నరైతులను ప్రక్కకునెట్టివేస్తారు. ఈపరిస్థితులలో ఎంతోకాలం చిన్నరైతు తనకున్నభూమిని పోగొట్టుకోకుండా, ధనికరైతుచేత దిగమింగివేయబడకుండా తనను కాపాడుకోలేడు. అందుచేత గ్రామాల్లోని పెట్టుబడిదారీశక్తుల ఆదాయం పెరగకుండా దెబ్బతీయడమేగాకుండా ఉత్పత్తిరంగంపై ధనికరైతుకున్న పెత్తనాన్ని క్షీణింపజేయాలి. అందుకే సహకార వ్యవసాయోత్పత్తి సంఘాలు. వీటిని గ్రామాల్లో పెంపొందించడానికి పోలిష్‌వర్కర్సుపార్టీ నూతన ప్రజాతంత్ర ప్రభుత్వం నిర్ణయించాయి.

అయితే సహకార వ్యవసాయోత్పత్తి సంఘాలలో ఉత్తపరిపాలన చర్యలద్వారా పేద, మధ్యతరగతి రైతులను చేర్చేందుకు నిర్బంధించడం ఎంతో హానికరం. ఆ విధంగా ఉత్పన్నమయ్యే రైతుల అసంతృప్తిని ధనికరైతులు బహు చాకచక్యంగా వినియోగించుకొని నూతన ప్రజాతంత్ర ప్రభుత్వపు మనుగడకే మైన కార్మికకర్షక విప్లవఐక్యతను గండికొడతారు. అందుచేత ఈ సంఘాలల్లో రైతులను ఇచ్ఛాపూర్వకంగామాత్రమే జేర్పించాలి.

ఎంగిల్సు చిన్నరైతులమీద అధికారంలోవున్న కార్మికవర్గం, కార్మికవర్గపార్టీ అనుసరించాల్సిన వైఖరిగూర్చి యీక్రింది చారిత్రాత్మకమైన మాటలను చెప్పాడు:

"చిన్నరైతులను మనమెంతగానో బలపర్చాలి. వాళ్ల జీవితాన్ని చక్కబర్చడానికి మన శక్తివంచనలేకుండా కృషి జేయాలి. సహకారపద్ధతులపై వ్యవసాయాన్ని ప్రారంభించేందుకు అతనికి పూర్తిగా తోడ్పడాలి. మనమింతగా తోడ్పడినా సహకార వ్యవసాయాన్ని చేపట్టడానికి చిన్నరైతు నిర్ణయించుకోజాలకపోయినా అతని భూమిని స్వంతంగానేసాగుజేసుకోనివ్వాలి. ఈవిషయాన్నిగూర్చి తాపీగా సాధ్యమైనంత యెక్కువకాలంఆలోచించుకోడానికి అవకాశమివ్వాలి."

ఎంగిల్సు పైజెప్పిన చారిత్రాత్మక వాక్యాల వలనగూడ సహకార వ్యవసాయోత్పత్తి సంఘాలను నిర్బంధంగా నెలకొల్పరాదనేది స్పష్టం అవుతోంది. ఎంగిల్సు చెప్పిన ఈ అమూల్యమైన సలహాలనే పోలిష్‌వర్కర్సుపార్టీ నూతన ప్రజాతంత్ర ప్రభుత్వం అనుసరిస్తున్నాయి. "తొందరపడి ఉత్తపరిపాలనా చర్యలద్వారా నిర్బంధాన్ని ప్రయోగించి యీ సంఘాలను స్థాపించం" అని బహిరంగంగా అవి ప్రకటించాయి.

పోలిష్ నూతన ప్రజాతంత్ర ప్రభుత్వం ప్రోత్సహించదలచిన సహకార వ్యవసాయోత్పత్తి సంఘాల ప్రధాన లక్షణాలేమిటి? అంటే—

1. వీటిల్లో రైతులను ఇచ్ఛాపూర్వకంగానే జేర్పించాలి.

2. పేద, మధ్యతరగతి రైతులకు మాత్రమే యీసంఘాలు నెలకొల్పడానికి అవకాశం యివ్వబడుతుంది. ప్రభుత్వం

తోడ్పడుతుంది. ధనిక రైతులు ఈ సంఘాలను స్థాపించేందుకు వీలుండదు. ఎందుకంటే యీ సంఘాలలో పలుకుబడి సంపాదించి, వీటిఅభివృద్ధి కుంటుపర్చుతూ అసలు సహకార వ్యవసాయోత్పత్తి ఉద్యమాన్నే ముందుకు పోనీయకుండా అడ్డంకులు కల్పించే ప్రమాదం ఏర్పడుతుంది.

3. భూమిపై స్వంతఆస్తి విధానం రద్దుచేయబడనందున, భూమి విస్తీర్ణాన్నిబట్టి ఆస్తిదారులకు సహకార సంఘాలు మక్తా చెల్లించాలి. ఈ మూడు ప్రధాన సూత్రాలపై సహకార వ్యవసాయోత్పత్తి విధానానికి పోలిష్ నూతన ప్రజాతంత్ర ప్రభుత్వం ఉపక్రమించుతోంది.

అయితే ఈ సహకార సంఘాలనే సమిష్టివ్యవసాయక్షేత్రాలుగా పరిగణించడం పూర్తిగా పొరపాటు. పూర్తి సోషలిస్టు పద్ధతులపై నడుపబడే సమిష్టి వ్యవసాయ క్షేత్రాలవైపు పురోగమించేందుకు పరివర్తనకాలంలో వ్యవసాయోత్పత్తిని కొనసాగించే సహకార సంస్థలు మాత్రమే యివి. ఎందుచేతనంటే యీసంఘసభ్యులు తమతమ స్వంతఆస్తులనుబట్టి మక్తారేట్లు సహకారసంఘ ఆదాయంనుండి తీసుకొంటూ వుంటారు. ఈవిధంగా మక్తారేట్లక్రింద రైతులకు చెల్లించేమొత్తం, మొత్తం సంఘఆదాయంలో నూటికి 20 నుండి 40 వంతులవరకూ వుంటుంది. వ్యవసాయకూలీలకు యీసహకార సంఘాలలో పనిజేసినందుకు వారి రెక్కలకష్టం మాత్రమే (ప్రభుత్వం నిర్ణయించిన కనీస జీవనభృతుల ప్రకారం) ముట్టుతుంది. గాని యీ సంఘాల వ్యవసాయాదాయాన్ని పంచుకోడానికి రైతులవలె వారికి అవకాశంలేదు. భూమిపై స్వంతఆస్తి విధానాన్ని రద్దుజేసి, భూమినంతా సంఘపరం గావించి, సమిష్టి వ్యవసాయక్షేత్రాల ద్వారా వ్యవసాయోత్పత్తిని సాగిస్తున్నప్పుడే వ్యవసాయకూలీలు కూడా రైతులతోపాటు సమాన హోదాతో కూలీలు కూడా భాగస్వాములౌతారు. గ్రామంలోని వర్గతారతమ్యాలు అంతమౌతాయి.

అయితే యీ సహకారసంఘాలు సమిష్టి వ్యవసాయ క్షేత్రాలవైపు పురోగమించడానికి గ్రామాల్లో పెట్టుబడిదారీ శక్తుల బలహీనపర్చేందుకు ఏలా ఉపకరిస్తాయి అనే ప్రశ్న రావచ్చు. ఈ సంఘాలు అభివృద్ధిఅయ్యేకొలది వాటిద్వారా వ్యవసాయంలో సోషలిస్టు ఉత్పత్తిశక్తులెలా ఉపయుక్తాయో పరిశీలిస్తే యీ విషయం బోధపడుతుంది. ఆ పరిణామం యీ క్రిందివిధంగా జరుగుతుంది.

1. ప్రతిసంవత్సరం యీ సహకార సంఘాలు తమ ఆదాయంలో నుండి అవిభాజ్యమైన "కామన్ ఫండు" అని ఒక మొత్తాన్ని ప్రత్యేకించుతాయి. ఈ మొత్తం సంఘ సమిష్టి ఆస్తిగానే వుండిపోతుంది. దానితో సంఘభవనాలు ట్రాక్టర్లు వగైరా వ్యవసాయ యంత్రాలు, లారీలువగైరా సంఘ రవాణా యంత్రాలు యేటేటా వృద్ధిచేసుకుంటాయి. ఈ విధంగా సంఘసమిష్టి నానాటికీ పెరుగుతూ వుంటుంది. సమిష్టి వ్యవసాయక్షేత్రాల స్థాపనకు ఈ సమిష్టి ఆస్తియెంతో ఉపకరిస్తుంది.

2. ఈ సహకార సంఘాలద్వారా విశాలమైన భూఖండాలు ఏర్పడుతాయి. పెద్దయెత్తున వ్యవసాయాన్ని యంత్రాలతో సాగుచేసేందుకు అనువైన పరిస్థితులు ఏర్పడుతాయి. విత్తనాలు జల్లడం, పంటలు వివిధరకాలుగా పండించడం, ధాన్యాన్ని, పంటపరుకులను మార్కెట్టులో అమ్మడం వగైరా వ్యవసాయ పనులన్నీ ఒక ప్లానుప్రకారం నిర్వహింపబడడానికి అవకాశం ఏర్పడుతుంది. దీనివలన పరిశ్రమలకు, వ్యవసాయానికి పూర్తిగా లంగరు కుదురుతుంది. దేశమంతటా పా[illegible] ఏక

వ్యవసాయోత్పత్తులను ఒక ప్లానుప్రకారము సోషలిస్టుశక్తులను పెంపొందించే విధంగానూ, పెట్టుబడిదారీ శక్తులను బలహీనపర్చి క్షీణింప జేసేవిధంగానూ, కొనసాగించడానికి అవకాశం ఏర్పడుతుంది.

3. ఈసంఘాలద్వారా అభివృద్ధి అయ్యే ఇంకొక ముఖ్య సోషలిస్టుశక్తి ఏమంటే వీటి ద్వారా ప్రథమపర్యాయంగా వ్యవసాయ ఉత్పత్తిరంగంలో శ్రమశక్తి ననుసరించి ఫలితాన్ని పొందే సోషలిస్టు సూత్రం అమలులోకి వస్తుంది. సంఘ సభ్యులుగా చేరిన రైతులకు వాళ్ళ భూవిస్తీర్ణాలనుబట్టి మక్తారేట్లు చెల్లించిన తరువాత, వ్యవసాయకూలీల జీతాలు వగైరా వ్యవసాయఖర్చులు, సంఘసమిష్టినిధి మినహాయించాక వున్న నికరాదాయాన్ని, సంవత్సరంలో తాము గావించిన పనిమొత్తాన్నిబట్టి, పనిస్వభావాన్నిబట్టి, సంఘ సభ్యులు పంచుకుంటారు. దీనివలన మొత్తం సంఘోత్పత్తిని పెంపొందించేందుకు సంఘ సభ్యులందరిలో ఆశక్తి పెంపొందుతుంది. శక్తివంచనలేకుండా కృషి జేస్తారు. మొత్తం సంఘోత్పత్తిశక్తి, వ్యక్తిగతంగాను సమిష్టిగానుగూడా అధికమౌతూఉంటుంది. చైతన్యపూర్వకమైన లేబరు డిసిప్లిన్ యేర్పడుతుంది. సంఘాభివృద్ధికి కృషి జేయడమంటే తన వ్యక్తిప్రయోజనాలకు భిన్నంగా పరిగణించే నేటి వ్యక్తి దృక్పథం, క్రమక్రమేణా క్షీణిస్తుంది. ఈవిధంగా, సభ్యుల స్వంత కార్యకలాపాలకంటె సంఘ సమిష్టి కార్యకలాపాలు వ్యవసాయరంగంలో ప్రముఖస్థానాన్ని క్రమేణా ఆక్రమించుతాయి. దీనివలన సమిష్టితత్వాన్ని నెమ్మది నెమ్మదిగా రైతులు అలవర్చుకోవడం జరుగుతుంది. రైతాంగంలో ఈసమిష్టి మనస్తత్వం అభివృద్ధిగావడం సమిష్టివ్యవసాయక్షేత్రాల స్థాపనకు ఇతరభౌతికపరిస్థితులతోపాటుఎంతో అవసరం.

4. సహకారసంఘాల అభివృద్ధితో సహకార వ్యవసాయోత్పత్తి, మొత్తం వ్యవసాయోత్పత్తిలోనే అగ్రస్థానం వహిస్తుంది. దినదినాభివృద్ధిపొందే సోషలిస్టు పారిశ్రామికాభివృద్ధికి సరిపడే పారిశ్రామిక ముడిపదార్థాలను, ఆహారధాన్యాదుల నుత్పత్తి జేయుగల వ్యవసాయం పెద్దయెత్తున అభివృద్ధి అవుతుంది. దేశంయొక్క పారిశ్రామికాభివృద్ధి మరింత ఇనుమడించి వ్యవసాయంపై వత్తిడి తగ్గుతుంది. గ్రామీణ ప్రజలందరికీ సంవత్సరం పొడుగునా పని చేతినిండావుంటుంది. మొత్తం గ్రామప్రజల జీవనప్రమాణం నానాటికి వృద్ధి అవుతుంది.

ఈవిధంగా సహకార వ్యవసాయోద్యమము కొనసాగించుటద్వారానూ, గ్రామాల్లోని పెట్టుబడిదారీశక్తులను ఆర్థికంగా అదుపులో వుంచుటకు వర్గపోరాటాన్ని తీవ్రపర్చుట ద్వారానూ సమిష్టి వ్యవసాయక్షేత్రాల వైపు పురోగమించడానికి అవకాశం ఏర్పడుతుంది.

నూతన ప్రజాతంత్ర పోలెండు నేడు పట్టణాలల్లోను, గ్రామాల్లోను సోషలిజం వైపు పోలిష్ కార్మికవర్గ నాయకత్వంక్రింద పురోగమిస్తున్న మార్గం యిది. బల్గేరియా, హంగేరీ, రుమేనియా, జకోస్లొవేకియా, ఆల్బేనియా-తూర్పు యూరప్‌లోని తదితర ప్రజాతంత్ర రాజ్యాలుగూడా పోలెండు వలెనే నూతన ప్రజాతంత్రంనుండి సోషలిజం వైపు శరవేగంతో పురోగమిస్తున్నాయి. అజేయమైన, అనుపమానమైన, అనంతశక్తియుతమైన సోవియట్ సోషలిస్టు ఆర్థికవిధానం ఇచ్చే తోడ్పాటుతో యీ పురోగమనం మరింత త్వరితమౌతోంది. నూతన ప్రజాతంత్రంనుండి తూర్పు యూరపుఅంతా సోషలిజం వైపు పరుగులెత్తుతోంది.

Bel

జనత

మార్క్సిస్టు సిద్ధాంత పక్షపత్రిక

సంవత్సర చందా	...	రూ.	12 0 0
అర్ధసంవత్సర చందా	...	రూ.	6 0 0
మూడు నెలలకు	...	రూ.	3 0 0

విడిప్రతి ఎనిమిదణాలు

మూడు నెలలకంటె తక్కువ చందా అంగీకరించబడదు.

ప్రకటన రేట్లు

పూర్తి పేజీ	...	రూ.	30 0 0
అర పేజీ	...	రూ.	20 0 0
పావు పేజీ	...	రూ.	12 0 0

కవరు పేజీల రేట్లు

రెండవ కవరు	...	రూ.	50 0 0
అర పేజీ	...	రూ.	30 0 0
మూడవ కవరు	...	రూ.	50 0 0
అర పేజీ	...	రూ.	30 0 0
నాల్గవ కవరు	...	రూ.	60 0 0
అర పేజీ	...	రూ.	35 0 0

కంట్రాక్టు రేట్లకు, ఇతర వివరములకు వెంటనే వ్రాయండి.

మేనేజరు :

జనత

బ్రాంచి :—గవర్నరుపేట — విజయవాడ.

IPL A134M107
BG

నేటి ప్రపంచాన్ని మార్క్సిస్టు దృష్టితో అవలోకించాలంటే ....

నేటి ప్రపంచంలో 'మార్క్సిజం' ఒక మహత్తర శక్తిగా పరిగణించబడుతోంది. దీన్ని నిర్లక్ష్యంచేయడం ఈ రోజున ఎవరితరం గాదు. ఇప్పటికే మొత్తం ప్రపంచంలో దాదాపు నాలుగోవంతు ప్రజలు మార్క్సిజాన్నే తమ జీవితాశయంగా, జీవిత పరమావధిగా ఆచరించి దోపిడీ, దారిద్ర్యం లేని నూతనసమాజ వ్యవస్థను నిర్మించారు. నిర్మిస్తున్నారు. అలాంటి సమాజ వ్యవస్థను నిర్మించడానికే యావత్ ప్రపంచ పీడిత ప్రజానీకం పాటుపడుతోంది. పోరాడుతోంది.

కాబట్టి మార్క్సిజాన్ని గురించీ, విప్లవశక్తుల గురించీ, సాంఘికాభివృద్ధికి సంబంధించిన శాస్త్రీయ సూత్రాలను గురించీ, సమగ్రంగా తెలుసుకోవాలని అభిరుచివుంటే మార్క్సిస్టు దృక్పథంతో వాటిని చూడగోరితే - విశ్వవిఖ్యాత మార్క్సిస్టుల వ్యాసాలనూ, రచనలనూ అధ్యయనం చేయాలంటే అందుకుపయోగించే పత్రిక లివిగో:

* న్యూ టైమ్సు
* ఫర్ ఎ లాస్టింగ్ పీస్ ఫర్ ఎ పీపుల్సు డిమాక్రసీ
* లేబరు మంత్లీ
* చైనా డైజెస్టు
* సోవియెట్ వీక్లీ
* పొలిటికల్ ఎఫెయిర్సు
* వరల్డు న్యూస్ అండ్ వ్యూస్

వీటినుండీ - ఇంకా అనేక అభ్యుదయ పత్రికలనుండీ మణిపూసల్లాంటి వ్యాసాలను ఏరి పక్షం పక్షం తెలుగులో ఆంధ్రమహాజనులకు అందజేసే ఒకే ఒకపత్రిక 'జనత'

Edited, Printed and Published by Gangineni Venkateswara Rao, Guntur
Printed at Rasatarangini Press, Vijayawada

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA134M107
పుస్తకం పేరు	జనత
తారీఖు	31/10/24
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	85
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	no
తయారు చేసినది	Triveni
పేజీలు విడదీసినది	Triveni
స్కాన్ చేసినది	ch. Ramya
పరీక్ష చేసినది	RUKSANA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good